

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**400 రోజులు, 4000 కిలోమీటర్లు**

# కడప గడ్డపై లోకేష్ సింహగర్జన





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

రాష్ట్రాన్ని సరిగ్గా నడపడంలో మీ వైఫల్యం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల జాబితాలో ఆంధ్రప్రదేశ్ ర్యాంకును 13వ స్థానానికి దిగజార్చింది. రాష్ట్రం నుంచి పెట్టుబడులు, ఉద్యోగాలు దూరమయ్యాయి. దోచుకో, పంచుకో, తినుకో పాలనా విధానాలతో మీరు దేశంలోనే అత్యంత సంపన్నమైన ముఖ్యమంత్రిగా వున్నారు. కానీ ప్రజలు ప్రాథమిక అవసరాల కోసం కష్టపడుతున్నారు. ఏపీ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు.

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


# బాబాయ్ హత్య జగనాసుర రక్తచరిత్రని తేలిపోయింది

## నారా లోకేష్ వెల్లడి



**చంపింది అబ్బాయిలేనని చెల్లి రహస్య సాక్ష్యం చెప్పింది**
**టిడిపి మ్యానిఫెస్టో దెబ్బకు వైసిపి నేతలకు మైండ్ బ్లాంక్**
**సంక్షేమానికి పుట్టినిల్లు టిడిపి. అమలుచేసి తీరుతాం**
**పేదవాడ్నంటూ కామెడీ చేస్తున్న జీరో జగన్**
**ప్రొద్దుటూరును లూటీచేసిన బెట్టింగ్ ఎమ్మెల్యే ప్రసాదరెడ్డి**
**అవినీతికి అడ్డొచ్చిన బిసిలను హతమార్చిన హంతకుడు**
**ప్రొద్దుటూరు బహిరంగసభలో యువనేత నారా లోకేష్**

ఈరోజు ఉమ్మడి కడప జిల్లా ప్రజల్ని ఒక ప్రశ్న అడగాలి అనుకుంటున్నాను. హూ కిల్డ్ బాబాయ్? సొంత పత్రిక, ఛానల్ ఉందని బాబాయ్ ని లేపేసి గుండెపోటు అన్నారు, నారాసుర రక్తచరిత్ర అని రాసారు. బాబాయ్ ఆత్మ వెంటాడింది. నిజం బయటకి వచ్చింది. అది జగనాసుర రక్త చరిత్ర అని తేలిపోయిందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రొద్దుటూరు శివాలయం సర్కిల్ లో గురువారం రాత్రి జరిగిన భారీ బహిరంగసభలో లోకేష్ మాట్లాడుతూ అబ్బాయిలే కిల్డ్ బాబాయ్ అని ఏకంగా చెల్లే రహస్యంగా సాక్ష్యం చెప్పింది. కేసు నుండి బయటపడటానికి ఢిల్లీ వెళ్లి అందరి కాళ్లు పట్టుకుంటున్నాడు జగన్. వివేకా గారిని అత్యంత క్రూరంగా చంపేసిన అబ్బాయిలు దేవుడు వేసే శిక్ష నుండి తప్పించుకోలేరన్నారు. యువగళం. మనగళం. ప్రజాబలం. యువగళం సమస్యల పరిష్కారానికి వేదిక. యువగళం దెబ్బకి వైసిపి ఎమ్మెల్యేలు

Xలో

# సంపద సృష్టికేంద్రంగా అమరావతి

## మహానాడు తీర్మానంలో టిడిపి హామీ

**రివర్స్ పాలనతో అన్ని రంగాలలో అధోగతే**
**అమరావతిపై ప్రభుత్వ వైఖరి కారణంగా రూ.2 లక్షల కోట్లు ఆస్తి నిరర్థకం**
**సెంటు భూమి జగన్నాటకంపై సంజాయిషీ చెప్పాలి**
**అమరావతిపై ప్రయివేటు మెంబర్ బిల్లు ఆంతర్యం ఏమిటి?**
**అమరావతిపై అధికార పార్టీ మోసాన్ని ప్రజలంతా గమనించాలి**

విధ్వంసం, విద్వేషం, రివర్స్ పాలనతో రాష్ట్రం అన్ని రంగాలలో అధోగతి పాలయ్యింది. ప్రధానంగా రాజధాని అమరావతి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన వైఖరి ఇందుకు ప్రధాన కారణంగా భావించవచ్చు. అమరావతిపై ప్రభుత్వం అవలంబించిన విద్వేషపూరిత వైఖరి కారణంగా రూ. 2 లక్షల కోట్ల ఆస్తి నిరర్థకంగా మిగిలిపోయింది. దీనికి ఎవరు బాధ్యులు? భావితరాలకు ఎవరు సమాధానం చెబుతారు? సెంటు పట్టా పేరుతో ప్రభుత్వం ఆడిన జగన్నాటకం పై భావితరాలకు ప్రభుత్వం సంజాయిషీ చెప్పుకోవలసిన పరిస్థితి ఉత్పన్నం అయింది. ఎలెక్ట్రానిక్ సిటీని విధ్వంసం చేస్తే లక్షలాదిమంది పేదవారికి పిల్లలకు పెద్ద ఉద్యోగాలు ఏవిధంగా వస్తాయో ప్రభుత్వ పెద్దలే చెప్పాల్సిన అవసరముంది.




ఇపుడు మీ కడుపు చల్లగా ఉందా సార్?
జనాలమధ్య చిచ్చు పెట్టాలంటే
మీ తరువాతే ఎవరైనా!



సెంటు పట్టా పేరుతో పేదలను మోసం చేయటం కాదా? అన్న విషయంపై ప్రతి ఒక్కరూ ఆత్మపరిశీలన చేసుకోవాల్సి వుంది. ఇదంతా రాజధాని నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులపై కక్ష తీర్చుకునేందుకే నన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది. మాట తపను. మడమ తిప్పను అని పదేపదే చెప్పుకునే అధికార పార్టీ అధినేత రాజధాని విషయంలో అవలంబించిన వైఖరి దేనికి సంకేతం? ప్రతిపక్షంలో వున్నప్పుడు అమరావతికి సంపూర్ణ మద్ధతు తెలిపి, అధికారంలోకి రాగానే మాటమార్చి మడమ తిప్పటాన్ని వైసీపీ నాయకులు ఏవిధంగా సమర్థించుకుంటారు? ఇన్ సైడర్ ట్రేడింగ్ పేరుతో లక్ష కోట్ల అవినీతికి పాల్పడ్డారంటూ చేసిన ఆరోపణలపై చర్యలు తీసుకునేందుకు

2లో

# ప్రొద్దుటూరులో యువగళానికి పోటెత్తిన జనసంద్రం

**ప్రొద్దుటూరులో యువగళానికి పోటెత్తిన జనసంద్రం**
**యువనేతకు అడుగడుగునా నీరాజనాలు, ఘన స్వాగతం**
**లోకేష్ ను కలిసేందుకు రోడ్లవెంట బారులు తీరిన జనం**
**ఫోటోలు దిగేందుకు పోటీపడిన యువకులు, మహిళలు**
**ప్లకార్డులు తీసేయాలంటూ డిఎస్పీ నాగరాజు వాగ్వాదం**
**వైసిపి ఫ్లెక్సీలు కనపడటం లేదా అంటూ లోకేష్ సూటిప్రశ్న**



ప్రొద్దుటూరులో యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు జనం పోటెత్తారు. పాదయాత్ర దారిలో భారీగా రోడ్లపైకి వచ్చిన యువకులు, మహిళలు యువనేతకు ఘనస్వాగతం పలికారు. 113వరోజు







పాదయాత్ర ప్రొద్దుటూరు శివారు చౌటపల్లినుంచి ప్రారంభమై దొరసానిపల్లి మీదుగా ప్రొద్దుటూరు పట్టణంలోకి ప్రవేశించింది. రోడ్డుపొడవునా యువనేతకు హారతులు పడుతూ మహిళలు నీరాజనాలు పలికారు. లోకేష్ తో ఫోటోలు దిగేందుకు యువతీయువకులు పోటీపడ్డారు. మహిళలు, వృద్ధులు, వివిధ సామాజికవర్గాల ప్రజలు లోకేష్ ను కలిసి సమస్యలు



చెప్పుకున్నారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న భవనాల పైకి ఎక్కి ప్రజలు అభివాదం చేశారు. ప్రొద్దటూరు టౌన్ లో పట్టిపీడిస్తున్న సమస్యలను స్థానికులు లోకేష్ దృష్టికి తెచ్చారు. కాలనీల్లో డ్రైనేజ్, తాగునీరు, అధికార పార్టీ నాయకుల వేధింపుల గురించి యువనేత దృష్టికి తెచ్చారు. మరో ఏడాదిలో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలు పరిష్కరిస్తుందని చెప్పి, యువనేత ముందుకు సాగారు. లోకేష్ పాదయాత్ర సందర్భంగా





ప్రొద్దుటూరు పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా వైసిపి కార్యకర్తలు పట్టణంలో పోస్టర్లు వేయడంతో, టిడిపి కార్యకర్తలు హు కిల్డ్ బాబాయ్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ప్లకార్డులను తీసేయాలంటూ డిఎస్పీ నాగరాజు యువనేత లోకేష్ వద్దకు వచ్చి వాగ్వాదానికి దిగారు. అన్ని అనుమతులు తీసుకొని మేము పాదయాత్ర చేస్తున్నాం. మమ్మల్ని రెచ్చగొట్టేలా వైసిపి వాళ్లు ఫ్లెక్సీలు పెట్టినప్పుడు మీరు ఎక్కడ ఉన్నారని లోకేష్ డిఎస్పీని నిలదీశారు. వైసిపి ఫ్లెక్సీల గురించి లోకేష్ ప్రశ్నించగానే నీళ్లు నములుతూ మీ ఇష్టం అంటూ అక్కడనుండి వెళ్లిపోయారు. హూ కిల్డ్ బాబాయ్ ఫ్లకార్డులు ప్రజలకి చూపించి బాబాయ్ ని లేపేసింది ఎవరంటూ లోకేష్ ప్రశ్నించగా, వివేకా ని మర్డర్ చేసింది అవినాష్, జగన్ అంటూ ప్రజలనుంచి సమాధానం వచ్చింది. బుడగ జంగాలు, యువకులు, స్వర్ణకారులు, ముస్లింలు, పట్టణ ప్రముఖులు లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలు విన్నవించారు. ప్రొద్దుటూరు శివాలయం సర్కిల్ లో నిర్వహించిన బహిరంగసభకు ప్రజలనుంచి అనూహ్యస్పందన







లభించింది. నియోజకవర్గం నలుమూలల నుంచి సభకు భారీఎత్తున జనం హాజరయ్యారు. 113వరోజు యువనేత లోకేష్ 10.5 కి.మీ. దూరం నడిచారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1456.6 కి.మీ. పూర్తయింది.

# సంపద సృష్టికేంద్రంగా అమరావతి

## మహానాడు తీర్మానంలో టిడిపి హామీ

## 2. అభివృద్ధి విధ్వంసం- జీరో డెవలప్ మెంట్- 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'




**ప్రజా రాజధాని అమరావతి విధ్వంసం :**

ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంస పాలన ప్రారంభమైంది. దీనితో రాష్ట్ర ఇమేజ్ డ్యామేజ్ అయ్యింది. అమరావతి నుండి 139 సంస్థలు తరలిపోవడం వల్ల రూ.50 వేల కోట్ల పెట్టుబడులు పోయాయి. అమరావతి ఎలక్ట్రానిక్ సిటీలో 26 జిల్లాల యువతకు వచ్చే 3.80 లక్షల ఉద్యోగాలు పోయాయి. సీఆర్‌డీఏ చట్టానికి విరుద్ధంగా సెంటు పట్టా పేరుతో అమరావతిలోని ఎలక్ట్రానిక్ సిటీని ధ్వంసం చేస్తే లక్షలాది పేద పిల్లలకు మంచి ఉద్యోగాలు ఎలా వస్తాయి? మంచి ఉద్యోగాలు లేకుండా పేదలు నిరుపేదలుగా ఉండిపోవడమే జగన్‌రెడ్డి కోరుకుంటున్నారా? రూ.2 లక్షల కోట్ల ప్రభుత్వ ఆస్తి అమరావతిలో నిరర్థకమైంది.

**పోలవరం :**

రివర్స్ టెండరింగ్‌తో పోలవరం విధ్వంసమైంది. నదుల అనుసంధానానికి గండిపడింది. అదనంగా సాగులోకి రావాల్సిన కోటి ఎకరాల్లో వేలాది కోట్ల పంట ఉత్పత్తి పోయింది. అలాగే పోలవరంలో 960 మెగావాట్ల జలవిద్యుత్ జీరో అయ్యింది.



ప్రత్యేకం

చైతన్యరథం

# సంపద సృష్టికేంద్రంగా అమరావతి

## మహానాడు తీర్మానంలో టిడిపి హామీ

**విద్యుత్ :**

మైలవరం సోలార్ ప్లాంట్ ధ్వంసం చేశారు. పీపీఏలు రద్దు చేశారు. దీంతో దేశ విదేశాల్లో రాష్ట్ర ఇమేజ్ డ్యామేజ్ అయ్యింది. దీనితో విద్యుత్ వ్యవస్థ దెబ్బతిన్నది. కరెంటు కోతలు, విద్యుత్ ఛార్జీల మోతతో పారిశ్రామికరంగం జీరో డెవలప్‌మెంట్ అయ్యింది.

**4. మౌలిక సదుపాయాలు :**

అనంతపురం-అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవేకు భూసేకరణ చేయలేదు. నడికుడి-వెంకటగిరి రైల్వే లైన్, విశాఖ రైల్వేజోన్‌తోపాటు ఇతర రైల్వే లైన్ల నిర్మాణాలకు రాష్ట్ర వాటా నిధులు, భూములు ఇవ్వకపోవడం వల్ల అభివృద్ధి కుంటుపడిరది. విశాఖ-చెన్నై, బెంగుళూరు-చెన్నై పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి లేదు. రామాయపట్నం మేజర్ పోర్టును మైనర్ పోర్టు చేశారు. విశాఖ భోగాపురం ఎయిర్‌పోర్టులో 500 ఎకరాలు కత్తిరించారు. రోడ్ల నిర్మాణానికి నిధులివ్వలేదు. ఇలా ఇన్‌ఫ్రాలో అభివృద్ధి జీరో అయ్యింది.

**5. గృహ నిర్మాణం :**

చంద్రబాబు ఐదేళ్లలో 12 లక్షల మంచి గృహాలు నిర్మిస్తే, జగన్‌రెడ్డి 3.68 లక్షలు అగ్గిపెట్టె గృహాలు నిర్మించారు. అవి శోభనానికి కూడా పనికిరావని వైకాపా ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి బహిరంగంగానే ప్రకటించారు. పైగా ఇసుక, సిమెంటు మాఫియా చేసి భవన నిర్మాణ రంగం, రియల్ ఎస్టేట్‌ను దెబ్బతీయడం వల్ల రాష్ట్రంలో 215 వృత్తులు, వ్యాపారాలు కుదేలయ్యాయి.

**6. కేంద్ర ప్రాయోజిత పథకాలు :**

చంద్రన్న ఐదేళ్ల పాలనలో 72 కేంద్ర ప్రాయోజిత పథకాలు అమలుచేసి రూ.1,09,268 కోట్లు కేంద్ర నిధులు రాష్ట్రానికి తెచ్చి అభివృద్ధికి ఖర్చు చేయడమైంది. జగన్‌రెడ్డి పాలనలో 35 కేంద్ర పథకాలే పూర్తిగా అమలు చేసి రూ.58,193 కోట్లే రాష్ట్రానికి తేగలిగారు. మరో 26 కేంద్ర పథకాలకు జగన్‌రెడ్డి రాష్ట్ర వాటా నిధులు ఇవ్వనందున ఆ నిధులు మురిగిపోయాయి.

**7. విభజన చట్టం హక్కులు- ఉమ్మడి ఆస్తులు :**

ప్రత్యేకహోదాతో పాటు విభజన చట్టం ద్వారా వచ్చే ప్రాజెక్టులు సాధించలేదు. అలాగే లక్ష కోట్ల విలువైన ఉమ్మడి ఆస్తుల్ని దారాదత్తం చేశారు. కృష్ణా, గోదావరి, తుంగభద్ర నదులపై ఏపీకి ఉన్న ప్రత్యేక హక్కుల్ని కూడా కేంద్రానికి, కర్నాటకకి దారాదత్తం చేశారు.

ఇసుక మాఫియాకు అన్నమయ్య డ్యామ్ విధ్వంసమైంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 118 చోట్ల ఆస్తులు విధ్వంసం చేశారు. కియా పరిశ్రమపై దాడి. మైలవరం సోలార్ ప్లాంట్ విధ్వంసం. అమర్‌రాజా, జువారీ సిమెంటు పరిశ్రమపై వేధింపులు. పీపీఏల రద్దు... ఇలాంటి విధ్వంసాల వల్ల రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయి.

ఇలా అభివృద్ధిని విధ్వంసం చేశారు. బడ్జెట్‌లో పెట్టుబడి వ్యయం కేవలం 9 శాతానికి కుదించారు. ఇందులో కూడా రియల్ క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ నామమాత్రం. పెట్టుబడి వ్యయంలో ఏపీ దేశంలో అట్టడుగులో వున్నది. విధ్వంసాలు, టెర్రరిస్టు విధానాలు, కేసుల కోసం లొంగుబాట్లతో జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని జీరో డెవలప్‌మెంట్ పాలు చేశారు.

చంద్రబాబు అభివృద్ధి ప్రాజెక్టుల ద్వారా ఉద్యోగాలు, ఉపాధి పెంచి పెరిగిన ప్రజల కొనుగోలు శక్తి వల్ల, ఆర్థిక కార్యకలాపాల ద్వారా జీయస్‌టీ లాంటి ద్వారా ప్రభుత్వ ఆదాయం పెంచారు. అలాగే మూడు పారిశ్రామిక సదస్సుల





# సంపద సృష్టికేంద్రంగా అమరావతి

## మహానాడు తీర్మానంలో టిడిపి హామీ

ద్వారా దేశ, విదేశాల నుండి రూ.5 లక్షల కోట్లు పెట్టుబడులు ఆకర్షించారు. కేంద్ర ప్రాయోజిత పథకాలకు రాష్ట్ర వాటా ఇచ్చి ఆ పథకాల్ని సద్వినియోగం చేసి అభివృద్ధి చేశారు. అలాగే పట్టిసీమతోపాటు 32 లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యం పెంచి దిగుబడులు పెంచారు. ఇలా చంద్రబాబు ప్రజల ఆదాయం, ప్రభుత్వ ఆదాయం పెంచారు. అభివృద్ధిని పరవళ్లు తొక్కించారు. భూముల విలువ పెంచారు.

జగన్‌రెడ్డి రాజకీయ కక్షల కోసం, దోపిడీ కోసం విధ్వంసకర విధానాలు, అప్పుల మార్గం తొక్కుడు – విధ్వంసం వల్ల పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు పోయాయి. కేసుల భయం వల్ల ఉమ్మడి ఆస్తులు, కేంద్ర నిధులు సాధించలేకపోయారు. లూటీ కోసం మితిమీరిన అప్పులు చేశారు. బడ్జెట్‌లో వడ్డీల చెల్లింపులు రెట్టింపు చేశారు. స్కామ్‌ల కోసం, వడ్డీల చెల్లింపుల కోసం ధరలు, పన్నులు, ఛార్జీలతో బాదుడే బాదుడు చేస్తున్నాడు. రాష్ట్రాన్ని జీరో డెవలప్‌మెంటు పాలు చేశారు. దీనితో 26 జిల్లాలలో ఆస్తుల విలువ పడిపోయింది. ఒకప్పుడు ఇక్కడ ఎకరం అమ్మి తెలంగాణాలో మూడెకరాలు కొనే స్థితి వుండేది. జగన్‌రెడ్డి పాలనలో తెలంగాణాలో ఒక ఎకరం అమ్మి మన రాష్ట్రంలో వారు మూడెకరాలు కొనే స్థితికి దిగజారింది.

## ఎ) ప్రజావేదిక విధ్వంసంతో పాలన ప్రారంభం- అమరావతిలో రూ.2 లక్షల కోట్ల ప్రభుత్వ సంపద నిరర్థకం

జగన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అసెంబ్లీలో అమరావతికి మద్దతు తెలిపి.. అధికారంలోకి రాగానే మాట తప్పి మడమ తిప్పారు. రాజధానిలో టీడీపీ నాయకులు ఇన్ సైడ్ ట్రేడింగ్ పేరుతో లక్ష కోట్ల అవినీతికి పాల్పడ్డారంటూ తప్పుడు ప్రచారం చేశారు. 4 ఏళ్లల్లో ఒక్క ఆరోపణను నిరూపించలేకపోయారు. అమరావతిలో ఇన్ సైడింగ్ ట్రేడింగ్ జరగలేదని జనవరి 19, 2021న హైకోర్టు తెలిపినా జగన్ రెడ్డి కావాలనే అబద్దపు ప్రచారాలు చేస్తున్నారు. లేని, వేయని ఇన్నర్ రింగ్ రోడ్డులో క్విడ్ ప్రో కో జరిగిందంటూ జగన్ రెడ్డి తన దోపిడీ విధానాన్ని చంద్రబాబుకు అంటగట్టేందుకు వారి అద్దె నివాసాన్ని అటాచ్ మెంట్ చేస్తూ జీవో 89 విడుదల చేశారు. చంద్రబాబు, నారాయణ, లింగమనేని రమేష్ లపై తప్పుడు కేసులు పెట్టారు. ఇన్నర్ రింగ రోడ్డు లింగమనేని వారి భూముల అంచున పోతుందని అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు ఒకవేళ నిర్మిస్తే అది లింగమనేని భూములకు 4 కి.మీ అవతల వెళ్లేవిధంగా మాస్టర్ ప్లాన్ రికార్డుల్లో రూపొందించి ఉన్నది. లింగమనేని కుటుంబం 1986–2014 మధ్య ఆ ప్రాంతంలో భూములు కొనుగోలు చేశారు. రాష్ట్ర విభజన తర్వాత కొనుగోలు చేయలేదు. మూడు ముక్కల రాజధాని ఏర్పాటు అధికారం శాసనసభకు లేదని జగన్‌కి తెలిసినా ప్రజలను మభ్యపెట్టేందుకు విశాఖకు వెళ్తానని డ్రామాలాడుతున్నాడు. రాజ్యసభలో రాజ్యాంగ సవరణ కోరుతూ విజయసాయిరెడ్డిచే ప్రైవేటు మెంబర్ బిల్లును ఎందుకు పెట్టించారు? "A New Capital" అని పేర్కొనడం ద్వారా మన రాష్ట్రానికి విభజన చట్టం ద్వారా ఒకే రాజధాని ఏర్పాటుకు అవకాశం ఉందన్న విషయాన్ని03.03.2022న హైకోర్టు చారిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. సిఆర్‌డిఏ చట్టం ప్రకారం ఏపీ ప్రభుత్వం అమరావతి రైతులతో ఒప్పందం చేసుకొన్నది. రాజధానిలో ఏ మార్పు చేయాలన్నా రైతులకు రెండు లక్షల కోట్లు నష్టపరిహారం చెల్లించాలి. ఇది సాధ్యమా? 33 వేల ఎకరాలు భూములిచ్చిన రైతులు 1200 రోజుల నుంచి దీక్షలు చేస్తుంటే వారిపై జగన్ రెడ్డి దాడులు చేయిస్తున్నారు. రైతులకు అభివృద్ధి చేసిన ప్లాటు ఇవ్వాలని – హైకోర్టు ఆదేశించినా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు.



# సంపద సృష్టికేంద్రంగా అమరావతి

## మహానాడు తీర్మానంలో టిడిపి హామీ

### రాజధాని మాస్టర్ ప్లాన్

మాస్టర్ ప్లాన్ కొనసాగించి ఉంటే 139 సంస్థలు, సింగపూర్ సంస్థలు పెట్టుబడి పెట్టుంటే 10 లక్షల ఉద్యోగాలు వచ్చేవి. 175 నియోజకవర్గాల యువతకు ఉపాధి వచ్చి ఉండేది. ప్రపంచంలోనే అత్యద్భుతమైన 6 భవిష్య నగరాల జాబితాలో అమరావతికి చోటు కల్పించింది "ఆర్కిటెక్చర్ డైజస్ట్" ప్రతిష్టాత్మక మ్యాగజైన్. జగన్ రెడ్డి తీసుకున్న మూడు రాజధానుల విధానంతో రూ.2 లక్షల కోట్ల ఆస్తి నిరర్థకంగా మిగిలిపోయింది. టీడీపీ హయాంలో అమరావతి చుట్టూ 189 కి.మీ ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి డిజైన్ చేశారు.

### రాజధాని రైతుల ద్రోహి జగన్

పేదవారికి ఇళ్ల పట్టాలు ఇచ్చే కార్యక్రమాన్ని రాజకీయంగా వాడుకునేందుకు ఎలక్ట్రానిక్ సిటీలో చట్టానికి వ్యతిరేకంగా సెంటుపట్టా పేరుతో జగన్నాటకానికి తెరలేపారు. ఎలక్ట్రానిక్ సిటీని విధ్వంసం చేస్తే లక్షలాదిమంది పేదవారి పిల్లలకు పెద్ద ఉద్యోగాలు ఎలా వస్తాయి? వివాదాస్పద భూమిలో సెంటుపట్టా అంటే పేదలకు ఆశచూపి మోసం చేయడమే? పేదలను నిరుపేదలు చేయడమే అవుతుంది.

రాజధాని నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులు, పేదల్ని దెబ్బతీసేందుకు జగన్ రెడ్డి విద్వేష రాజకీయాలు చేస్తున్నాడు. దీనికోసం జీఓ-45 ను 2023 మార్చి 31న జారీ చేశారు. ఎలక్ట్రానిక్ సిటీ కోసం రిజర్వు చేసిన భూమిలో జగన్మోహన్ రెడ్డి కక్షపూరితంగా ఇళ్ల స్థలాలు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడు. పేదలపై జగన్ రెడ్డికి అంత ప్రేమ ఉంటే ముందు చంద్రబాబుగారు నిర్మించిన 5,024 టిడ్కో ఇళ్లను నాలుగేళ్లుగా పేదలకు అందించకుండా పాడుపెడుతున్నారు. ఆర్-5 జోన్ లోని స్థలాలు సాఫ్ట్ వేర్, హార్డ్ వేర్ కంపెనీలు నెలకొల్పేందుకు కేటాయించారు. అవి వస్తే పేద, మధ్యతరగతి యువతకు సుమారు 3.80 లక్షల ఉద్యోగాలు వస్తాయి. కానీ యువత నోట్లో మట్టికొట్టే విధంగా, పరిశ్రమలు రాకుండా చేసేందుకు పరిశ్రమలకు అనుకూలమైన స్థలాలను ఇంటి పట్టా పేరుతో అక్కడ కేటాయిస్తున్నారు. రాజధానిలో పేదలు ఉండటానికి చంద్రబాబుకు ఇష్టం లేదని తప్పుడు మాటలు మాట్లాడుతున్నారు. తాడేపల్లి ప్యాలెస్ పక్కన ఉన్న 450 పేదల ఇళ్లు కూల్చి, ఎక్కడో 40 కి.మీ దూరంలో ఇళ్ల స్థలాలు ఎందుకు ఇచ్చారు? జగన్ ఇంటి పక్కన పేదలు ఉండకూడదా?

### రాజధాని దళితులకు ద్రోహం చేస్తున్నది జగన్ ప్రభుత్వమే

| తెలుగుదేశం ప్రభుత్వం | వైసీపీ ప్రభుత్వం |
|---|---|
| 1. ఐదు ఎస్సీ నియోజకవర్గాల మధ్యలో ప్రజా రాజధాని ఏర్పాటు - వేమూరు, ప్రత్తిపాడు, తాడకొండ, నందిగామ, తిరువూరు.. ఈ ఐదూ ఎస్సీ నియోజకవర్గాలే - అమరావతి రాజధాని నిర్మాణంతో దళితుల అభివృద్ధి అనూహ్య స్థాయికి చేరుతుంది. అమరావతికి సుమారు 150 కి.మీ పరిధిలో దాదాపు 15 ఎస్సీ నియోజకవర్గాలు ఉన్నాయి. | 1. అమరావతిని బలహీనపరచడం ద్వారా దళితుల అభివృద్ధిని దెబ్బకొడుతున్నది. రూ.2,500 పెన్షన్ రూ.5వేలకు పెంచుతామన్న జగన్ హామీ అమలు చేయలేదు. |
| 2. దళితులు, బలహీనవర్గాల కోసం 5,024 ఫ్లాట్లు నిర్మించడమైంది. | 2. నిర్మించిన ఫ్లాట్లను లబ్దిదారులకు ఇవ్వలేదు |



# సంపద సృష్టికేంద్రంగా అమరావతి

## మహానాడు తీర్మానంలో టిడిపి హామీ

| తెలుగుదేశం ప్రభుత్వం | వైసీపీ ప్రభుత్వం |
|---|---|
| 3. అసైన్‌మెంట్ భూములకు కూడ రిజిస్ట్రేషన్ హక్కు కల్పించిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమే. | 3. జగన్ ప్రభుత్వం ఇళ్ల స్థలాల పేరుతో పేదల అసైన్డ్ భూములను లాక్కొని పరిహారం ఇవ్వలేదు. వైఎస్ ప్రభుత్వం సెజ్‌ల కోసం అసైన్‌మెంట్ భూములు కారు చౌకగా లాక్కొన్నారు. తిరుపతి ఎయిర్‌పోర్టు ముందు దళితుల అసైన్ మెంట్ భూములకు నష్ట పరిహారం ఏమీ ఇవ్వకుండా లాగేసుకున్నది. ఇడుపులపాయ భూముల భాగోతం అందరికి తెలిసిందే. |
| **పారిశ్రామికవేత్తలకు తగ్గిన ఆసక్తి - పెట్టుబడులు వెనక్కి** | |
| 4. 20 ఎకరాలలో అంబేద్కర్ స్మృతివనం ఏర్పాటు | 4. అంబేద్కర్ స్మృతివనాన్ని పట్టించుకున్న పాపాన పోలేదు. |
| 5. కుల సామరస్యం కాపాడబడింది. | 5. కులచిచ్చు పెడుతున్నారు. |
| 6. రాజధాని నిర్మాణ పనులతో 50 వేల మందికి ఉపాధి | 6. రాజధాని నిర్మాణం నిలిపివేయడంతో ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డ పేదలు |
| 7. రాజధాని అమరావతి నిర్మాణం జరిగితే మొత్తం 21,46,690 ఉద్యోగ, ఉపాధి అవకాశాలు | 7. రాజధాని లేక తరలిపోయిన పరిశ్రమలు - పెరిగిపోయిన నిరుద్యోగం |

అమరావతి నిర్మాణాల నిలుపుదల, ప్రజావేదిక కూల్చివేతతో రాజధాని ఇమేజ్ డ్యామేజ్ అయింది. తక్కువ వడ్డీతో రూ. 5వేల కోట్లు దీర్ఘ కాలిక రుణాలిచ్చేందుకు వచ్చిన ప్రపంచ బ్యాంక్, ఏషియన్ బ్యాంకులు వెనక్కి వెళ్లాయి. కాంట్రాక్టర్లకు ప్రభుత్వంపై నమ్మకం సడలింది

**తీర్మానం :**

మన ప్రభుత్వం వస్తే రాష్ట్ర రాజధానిపై నెలకొన్న సందిగ్ధతను తొలగించి దేశంలోని మహానగరాల జాబితాల్లోకి రాజధానిని తీసుకెళతాం. నిలిచిపోయిన రాజధాని పనులను శరవేగంగా ముందుకు తీసుకెళతాం. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి సంపద సృష్టిస్తాం. రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం. మూడు రాజధానుల అంశాన్ని అడ్డుపెట్టి అమాయక ప్రజలపై వైసీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేస్తాం. రాజధాని ప్రాంతంలో కట్టిన టిడ్కోఇళ్లు పేదలకు అందిస్తాం. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసి సమగ్ర అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని మహానాడు వేదికపై తీర్మానం చేస్తున్నాం.



చైతన్యరథం

# ఈఫిల్ టవర్ వద్ద తెలుగుదేశం పతాకం రెపరెప

## ప్యారిస్ లో పార్టీ శ్రేణుల ఉత్సాహం




ప్రపంచ ప్రఖ్యాత ఈఫిల్ టవర్ ముందు తెలుగు పతాక రెపరెపలాడింది. ప్యారిస్ లో తెలుగుదేశం పతాకం ఎగురవేయటం పార్టీ శ్రేణులకు మంచి ఉత్సాహాన్నిచ్చింది. జన్మభూమికి దూరంగా క్షణం తీరిక లేకుండా గడిపే అక్కడి తెలుగువారు, గతంలో ఎన్నడూ లేని విధంగా రాజకీయాలపై ఆసక్తి చూపుతుండటం విశేషం. ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ ని అధికారంలోకి తీసుకువచ్చేందుకు తమ వంతు బాధ్యత వారు నిర్వర్తిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఫ్రాన్స్ (ప్యారిస్) కన్వీనర్ గా వున్న మహేష్ గనుపూరి, అక్కడి తెలుగువారిని సమన్వయ పరుస్తూ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎన్టీఆర్ శతజయంతిని పురస్కరించుకొని ప్యారిస్ లోని ఈఫిల్ టవర్ వద్ద తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో సంతోష్ పిల్లా, పవన్ మాచా, దేవి రాజశేఖర్ ఉండవల్లి, ప్రియాంక బొడ్డేడ, నాగ పూజిత దోనేపూడి, సుధామణి గనుపూరి తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు తమ వంతు బాధ్యత నిర్వర్తిస్తామని వారంతా ప్రతిన బూనారు.



# శభాష్ మల్లి!

**టిడిపిలో క్రమశిక్షణకు మారుపేరుగా మల్లి**

**పార్టీ నిర్ణయమే నాకు శిరోధార్యం**

**చంద్రబాబు, లోకేష్ ల ఆశీస్సులతో**

**కార్యకర్తలకు అండగా వుంటా**

**రాక్షసులతోనే మన పోరాటం**

**మరింత ఉత్సాహంగా పని చేస్తా**

తెలుగుదేశం పార్టీ నిబద్ధతగల నాయకులకే కాదు, క్రమశిక్షణకు మారుపేరు అని మరోమారు రుజువైంది. పల్నాడు జిల్లా సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో చోటుచేసుకున్న ఒక పరిణామమే అందు కు నిదర్శనం. తెలుగుదేశంపార్టీని అధికారంలోకి తీసుకు రావాలన్న పట్టుదల, కసి, నేటి యువతరంలో ఏవిధంగా వుందో సత్తెనపల్లి నియోజకవర్గంలో శివనాగ మల్లేశ్వరరావు (మల్లి) ని చూస్తే అవగతం అవుతుంది. డాక్టర్ కోడెల శివప్రసాదరావు మరణానంతరం సత్తెనపల్లి అసెంబ్లి టిక్కెట్ ఆశించిన వారిలో మల్లి ఒకరు. పార్టీ పిలుపు మేరకు నియోజకవర్గంలో జరిగే అన్నీ కార్యక్రమాలను నిర్వహిస్తూ అన్నివర్గాల ప్రజల మన్ననలను చూరగొన్నారు. తన పనితీరును గుర్తించి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లు తనకు సత్తెనపల్లి నుంచి పోటీ చేసే అవకాశం ఇవ్వగలరని మల్లి భావించారు. అయితే అక్కడి స్థానిక పరిస్థితులు, ఇతర సమీకరణాలను దృష్టిలో వుంచుకొని సత్తెనపల్లి నియోజకవర్గ ఇంచార్జ్‌గా సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణను చంద్రబాబు నియమించారు. దీంతో సహజంగానే అక్కడ పార్టీ టిక్కెట్ ఆశించిన వారు కొంత నిరాశకు లోనయ్యారు. అయితే మల్లి మరో మాటకు తావులేకుండా పార్టీ నిర్ణయానికి తామంతా బద్ధులమే అంటూ ప్రకటించారు. యువకుడైనప్పటికీ ఎంతో పరిణితి చెందిన విధంగా ప్రకటన విడు దల చేసి సామాజిక మాధ్యమాల ద్వారా అందరికీ పంపించారు. మల్లి తీసుకున్న నిర్ణయం తెలుగుదేశం పార్టీ శ్రేణులకు మంచి సందేశాన్ని ఇచ్చినట్ట యింది. అందరూ శభాష్ మల్లీ అని ప్రశంసిం చారు. కన్నా నియామకానికి సంబం ధించి ప్రకటన వెలువడిన అనంతరం మల్లి విడుదల చేసిన ప్రకటన ఈ విధంగా వుంది. "సత్తెనపల్లి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ విషయం లో అధిష్టానం నిర్ణ యమే అందరికీ శిరోధార్యం. గత నాలుగేళ్లుగా సత్తెనపల్లి నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం, రాక్షస పాల్నకు వ్యతిరేకంగా ఎన్నో ప్రజా పోరాటాల్ని నిర్వహించాం. పార్టీ దృష్టిలో మన గుర్తింపు పనితీరు ద్వారానే వుంటుందని గట్టిగా నమ్ముతున్నాను. ఇంచార్జీ నియా మకానికి ముందు పార్టీ పెద్దలు నాతో మాట్లాడారు. వారి మాటలను మనమం దరము గౌరవించాలి. మనం పోరాడు తుంది రాక్షసులతో అని అందరం అర్థం చేసుకోవాలి. ఇప్పటివరకు గట్టిగా, నిజా యితీగా పార్టీ కోసం మనం పోరాడేమో అంతకంటే మరింత బలంగా, ఉత్సాహం గా రాబోయే రోజుల్లో పని చేద్దాం. పార్టీ ఇంచార్జీ నియామక విషయంలో పార్టీకి వ్యతిరేకంగా గాని సామాజిక మాధ్యమాల లో పార్టీ వ్యతిరేక కామెంట్లు, బహిరంగ వ్యాఖ్యలు ఎవరూ చేయవద్దని కోరుకుం టున్నాను. లోకేశ్ గారి ఆశీస్సులతో నన్ను నమ్ముకున్న వారికి ఏ కష్టం వచ్చినా అండగా నిలబడతాను. మీ కష్టసుఖాల్లో నేనెప్పుడూ తోడుగా వుంటాను." పార్టీ టిక్కెట్ ఆశించి నిరాశకు గురయిన నాయకులకు మల్లి ఆదర్శంగా నిలిచారు.

# రాయలసీమ రైతు ద్రోహి జగన్: కాలవ ధ్వజం



ఎన్నికల సమయంలో రాయలసీమ ప్రజల మనోభావాలను రెచ్చగొట్టి, అధికారంలోకొచ్చిన జగన్ రెడ్డి నాలుగేళ్లుగా సీమ భవిష్యత్తును నాశనం చేస్తున్నాడని మాజీ మంత్రి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తీవ్రంగా మండిపడ్డారు. గురువారం సాయంత్రం ఆయన రాయదుర్గంలో తన నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. సీమ కరవును శాశ్వతంగా పారదోలుతానని ప్రగల్భాలు పలికిన సీఎం. సాగునీటి ప్రాజెక్టుల పనులను పూర్తిగా నిలిపివేసి ఈప్రాంతానికి తీరని ద్రోహం చేస్తున్నాడన్నారు. కర్నూలు జిల్లా పత్తికొండలో రైతు భరోసా డబ్బులను రైతు ఖాతాల్లో జమచేసే బటన్ నొక్కుడు కార్యక్రమాన్ని పచ్చిదగాగా ఆయన అభివర్ణించారు. రూ.32వేల కోట్లతో ప్రారంభిస్తానన్న రాయలసీమ దుర్భిక్ష నివారణ పథకం గురించి ఎందుకు మాట్లాడలేదని కాలవ ప్రశ్నించారు. రాయలసీమలో సభ పెట్టిన జగన్ రెడ్డి హంద్రీ-నీవా, గాలేరు- నగరి ప్రాజెక్టులను ప్రస్తావించకపోవడం బాధాకరమన్నారు. రెండేళ్ల కిందట రాయదుర్గానికి వచ్చి ఆరు వారాల్లో 900ఎకరాల భూమిని సేకరించి భైరవాని తిప్ప ప్రాజెక్టుకు కృష్ణా జలాల తరలింపు పనులను పరిగెత్తిస్తానని నమ్మబలికాడన్నారు. ఉంతకల్ రిజర్వాయరును పుర్తి చేస్తానని మాయమాటలతో ప్రజల్ని మోసం చేశాడన్నారు. సీమ ప్రజలను వంచిస్తున్న జగన్మోహన్ రెడ్డికి నేడు మరోసారి మాయమాటలు చెప్పడానికి మనసేలా వచ్చిందని ప్రశ్నించారు. ప్రజల డబ్బుతో ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యక్రమంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తో పాటు ఈనాడు, ఈటీవీ ఏబిఎన్, టివి5 యజమానులను తిట్టిపోయడమేమిటని నిలదీశారు. టిడిపి పాలనలో రైతులకు రూ. 21 వేల కోట్లు ఆర్థిక సహాయం చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. అప్పట్లో రైతు రుణమాఫీ కింద రూ.15,278 కోట్లు ఇచ్చామని గుర్తుచేశారు. జగన్మోహన్ రెడ్డి గొప్పగా చెప్తున్న రైతు భరోసా కన్నా ముందే చంద్రబాబు అన్నదాత సుఖీభవ పేరుతో ఒక్కో రైతుకు రూ.15 వేలు ఇచ్చారన్నారు. దాదాపు 55 లక్షల మంది రైతులకు అన్నదాత సుఖీభవ కింద సాయమందించామన్నారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి 66 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఇస్తానని కేవలం 52 లక్షల మందికే సహాయం చేస్తున్నాడన్నారు. 12 లక్షల మంది రైతులను దారుణంగా మోసం చేశాడన్నారు. కేంద్రం ఏడాదికి రైతులకు అందిస్తున్న రూ.6వేలు తానే ఇస్తున్నానని రైతుల్ని మోసం చేస్తున్నాడన్నారు. ఒక్కో రైతుకు రూ.7500 సాయం ఇస్తూ రూ. 13500గా ప్రచారం చేసుకోవడం జగన్ రెడ్డికే చెల్లిందన్నారు. నాలుగేళ్లలో ఎంత మంది రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్లు రాయితీ కింద అందించారో, రాయలసీమలో ఎన్ని ఎకరాలకు అదనంగా సాగునీటి సౌకర్యం కల్పించారో చెప్పే దమ్ము ధైర్యం వైసీపీకి ఉందా అని కాలవ ప్రశ్నించారు. రాయలసీమకు అడుగడుగునా మోసం చేస్తున్న జగన్ పాలనకు చరమ గీతం పాడటానికి సీమ ప్రజలు, ముఖ్యంగా రైతులు సిద్ధంగా ఉన్నారని కాలవ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్ హనుమంత రెడ్డి, మాజీ చేనేత డైరెక్టర్ టంకశాల హనుమంతు పాల్గొన్నారు.

# శర్మ కమిషన్ నివేదిక ప్రకారం కులధృవీకరణ పత్రాలు

## బేడ, బుడగ జంగాలకు నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే శర్మ కమిషన్ నివేదిక మేరకు బేడ, బుడగ జంగాలకు శాశ్వత కులధృవీకరణ పత్రాలు మంజూరు చేస్తామని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురువారం ప్రొద్దుటూరు నియోజకవర్గంలో బేడ, బుడగ జంగాలు లోకేష్ ను కలిసి సమస్యలపై విన్నవించారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన బుడగ జంగాలకు 2008లో జిఓ. నెం.144 ద్వారా ఎస్సీ సర్టిఫికెట్లు నిలుపుదల చేశారు. 2019లో నియమించిన జెసి శర్మ కమిషన్ 2020లో ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినప్పటికీ ఆ నివేదికను ఇంతవరకు ఆమోదించలేదు. ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం మేం చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వండి. మీరు అధికారంలోకి వచ్చిన వెంటనే మాకు ఎస్సీ సర్టిఫికెట్లు ఇప్పించి ఆదుకోండి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. కులాల మధ్య చిచ్చుపెట్టి చలికాచుకోవడం జగన్ ప్రభుత్వానికి అలవాటుగా మారింది. న్యాయమైన డిమాండ్లతో పోరాటం చేస్తున్న బేడ, బుడగ జంగాలకు అండగా నిలుస్తాం. బేడ, బుడగ జంగాలకు దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

# నిరుద్యోగ భృతి అమలు చేసి తీరుతాం

## నిరుద్యోగులకు నారా లోకేష్ హామీ



నిరుద్యోగ యువతను ఆదుకునేందుకు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు రూ.3వేల నిరుద్యోగ భృతి ప్రకటించారు. దీనిని అమలుచేసి తీరుతామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురువారం ప్రొద్దుటూరు ఆంజనేయ స్వామి గుడివద్ద పట్టణానికి చెందిన నిరుద్యోగ యువకులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జాబ్ నోటిఫికేషన్లు లేక యువత తీవ్ర నిరాశ,నిస్పృహల్లో ఉన్నారు. వివిధ ఉద్యోగాలకోసం వేలాది రూపాయలు వెచ్చించి శిక్షణ తీసుకున్నా ఉపయోగం లేకుండా పోయింది. మీ ప్రభుత్వం వచ్చాక నిరుద్యోగ యువతకు రూ.3వేల భృతి కల్పించి ఆదుకోండి. రాష్ట్రంలో సాఫ్ట్ వేర్ కంపెనీలు ఏర్పాటుచేసి వలసలను నివారించండి. మీరు అధికారంలోకి వచ్చాక జాబ్ క్యాలెండర్ విడుదలచేసి, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీచేయాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగ యువతను దారుణంగా మోసగించారు. అధికారంలోకి వచ్చాక 2.30లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తానని చెప్పి, జాబ్ లెస్ క్యాలండర్ విడుదల చేశారు. జగన్మోహన్ రెడ్డి చర్యల కారణంగా తీవ్ర నిరాశ,నిస్పృహలకు గురైన 470మంది యువతీయువకులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాలతో ప్రతిఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం. రాష్ట్రంలో పరిశ్రమలు, ఐటి కంపెనీలను రప్పించి 20లక్షల ఉద్యోగాలు కల్పన ద్వారా వలసలను నివారిస్తాం. యువత భవిష్యత్తు కోసం వచ్చే ఎన్నికల్లో చంద్రన్నను ముఖ్యమంత్రిని చేసేందుకు సహకరించండి అని లోకేష్ వారికి విజ్ఞప్తి చేశారు.



# చేనేతలకు అధునాతన శిక్షణా కేంద్రాలు

## నారా లోకేష్ హామీ

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేనేతలు అధునాతన సాంకేతిక పరిజ్ఞానానికి శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా గురువారం ప్రొద్దుటూరు లో చేనేత సామాజిక వర్గీయులు లోకేష్ ను కలిసి సమస్యలపై విన్నవించారు. సాంప్రదాయ చేనేత కార్మికులు ఇప్పటికీ పాతపద్ధతులతోనే వస్త్రాలను తయారుచేస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాలు ఏర్పాటుచేసి, అధునాతన పరికరాల కొనుగోలుకు రాయితీ ఇవ్వాలి. చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించేలా చర్యలు తీసుకొని, చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి. గతంలో ఆదరణ పథకం కింద చేనేతలకు పనిముట్లు అందజేయగా, ప్రస్తుత ప్రభుత్వం నిలిపివేసింది. మీరు అధికారంలోకి వచ్చాక ఆ పథకాన్ని పునరుద్ధరించాలి. ప్రొద్దుటూరులో టెక్స్ టైల్ పార్కు ఏర్పాటుచేసి చేనేత కార్మికులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సహకరించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేనేతరంగం సంక్షోభంలో కూరుకుపోయింది. గతంలో చేనేతలను అప్పులఊబినుంచి బయటకు తెచ్చేందుకు రూ.110 కోట్లతో రుణమాఫీ చేశాం. నూలు, రంగులు, సిల్క్ సబ్సిడీలను అందించి చేనేత కార్మికులకు అండగా నిలచాం. ఆదరణ పథకాన్ని పునఃప్రారంభించి చేనేతలకు అవసరమైన పరికరాలను సబ్సిడీపై అందిస్తాం. చేనేతల ఉత్పత్తులకు బ్రాండింగ్ చేసి, జాతీయస్థాయి మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తాం అని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

# సత్రాలను ఆర్యవైశ్య సభకు అప్పగిస్తాం

## ప్రొద్దుటూరు ఆర్యవైశ్యులకు నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చాక ప్రొద్దుటూరులో ఉన్న సత్రాలను ఆర్యవైశ్యసభకు అప్పగిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా ప్రొద్దుటూరు అమ్మవారిశాల వద్ద ఆర్యవైశ్యులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆర్యవైశ్య సభల ఆధ్వర్యంలో నడిచే దేవస్థానాలకు స్వతంత్ర అజమాయిషీ కల్పిస్తూ జీఓ ఇవ్వాలి. ప్రొద్దుటూరు ఎరుకలయ్య ఆశ్రమం, మిట్టా పాపయ్య సత్రం, రంగయ్య సత్రాలను ఆర్యవైశ్య సభకు అప్పగించాలి. టీటీడీ పాలకమండలి సభ్యుల్లో ఆర్యవైశ్యులకు స్థానం కల్పించాలి. ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో ఆర్యవైశ్యులకు దామాషా ప్రకారం కౌన్సిలర్ స్థానాలు కేటాయించాలి అని విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. స్వచ్ఛందంగా పనిచేసే ఆర్యవైశ్య సభలను సైతం జగన్ ప్రభుత్వం జోక్యం



చేసుకొని ఇబ్బందులకు గురిచేయడం దారుణం. జగన్ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఏ సామాజికవర్గం ప్రశాంతంగా జీవించే పరిస్థితులు లేవు. ఆర్యవైశ్య సభలు రాజకీయాలకు అతీతంగా స్వతంత్రంగా తమ కార్యకలాపాలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకుంటాం అని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

చైతన్యరథం

# అడ్డగోలు పన్నుల విధానాన్ని సమీక్షిస్తాం

## నారా లోకేష్ వెల్లడి

టిడిపి అధికారంలోకి రాగానే పట్టణాల్లో అన్నిరకాల మౌలిక సదుపాయాలను కల్పించి, చెత్తపన్నులాంటి అడ్డగోలు పన్నుల విధానాన్ని సమీక్షిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురువారం ప్రొద్దుటూరు ఆర్ట్స్ కాలేజి వద్ద పట్టణ ప్రముఖులు యువనేత లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ప్రొద్దుటూరు పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. మురుగునీరు, దోమల సమస్య అత్యధికంగా ఉంది. వర్షం వస్తే రోడ్లపై నడిచే పరిస్థితి లేదు. ట్రాఫిక్ సమస్య, మంచినీటి కుళాయి సమస్య అధికంగా ఉంది. సమస్యలపై స్పందనలో ఫిర్యాదు చేస్తే అధికారుల్లో ఎలాంటి స్పందన లేదు. డ్వాక్రా సంఘాల్లో అభయహస్తం పథకం ద్వారా గతంలో ఇచ్చే ఆర్థిక సాయాన్ని నిలిపివేశారు. రామేశ్వరం పుణ్యక్షేత్రంలో దారి పొడవునా మద్యం దుకాణాలు పెట్టారు. భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. రేషన్ బళ్ల కోసం పనులు మానుకొని క్యూలో నిలబడాల్సి వస్తోంది. పాత రేషన్ విధానాన్నే ప్రవేశపెట్టాలి. పేదల ఆకలితీర్చే అన్నాక్యాంటీన్లను పునరుద్ధరించాలి. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలను పరిష్కరించాలి అని వారు విజ్ఞప్తి చేశారు.



వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక స్థానిక సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేశారు. స్థానిక సంస్థల నిధులను పక్కదారి పట్టించడంతో మున్సిపాలిటీల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లేందుకు కూడా నిధుల్లేని పరిస్థితులు నెలకొన్నాయి. గత ప్రభుత్వంలో వేసిన రోడ్లు తప్ప వైసిపి వచ్చాక ఎక్కడా రోడ్లపై తట్టమట్టిపోసే నాథుడు లేడు. వివిధ రకాల పన్నులతో ప్రజల నడ్డివిరుస్తున్న ప్రభుత్వం మౌలిక సదుపాయాలను పూర్తిగా నిర్లక్ష్యంచేసింది. అభయహస్తం పథకంలోని డ్వాక్రా మహిళల సొమ్ము రూ.2,200 కోట్లను వైసిపి ప్రభుత్వం దొంగిలించింది. ఈ పథకాన్ని పునరుద్ధరించి మహిళల స్వావలంబనకు చేయూతనిస్తాం. పేదల ఆకలితీర్చే అన్నా క్యాంటీన్లను పునరుద్ధరిస్తాం, డీలర్లద్వారా రేషన్ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

# స్వర్ణకారులకు అధునాతన పనిముట్లు అందజేస్తాం

## నారా లోకేష్ వెల్లడి



టిడిపి ప్రభుత్వం అధికారలోకి వచ్చిన వెంటనే ఆదరణ పథకాన్ని పునరుద్ధరించి స్వర్ణకారులకు అధునాతన పనిముట్లు అందజేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురువారం ప్రొద్దుటూరు బంగారు అంగళ్లు సెంటర్ లో ఎపి ముస్లిం స్వర్ణకార సంఘం ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గత టిడిపి ప్రభుత్వంలో ఆదరణ పథకం ద్వారా స్వర్ణకార వృత్తిని ప్రోత్సహించి పనిముట్లు ఇచ్చారు. స్వర్ణకార వృత్తిలో ఉన్న ముస్లిములను గుర్తించి రూ.10కోట్లు కేటాయించారు. వైసీపీ ప్రభుత్వం ఆ నిధులు విడుదల చేయలేదు. స్వర్ణకారులకు 50ఏళ్లకే పెన్షన్లు మంజూరు చేయాలి. స్వర్ణకారులకు సంఘం కార్యకలాపాలు, శుభకార్యాలు చేసుకోవడానికి సంక్షేమ భవనాన్ని నిర్మించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వివిధ చేతివృత్తుల వారి ఉపాధిని దెబ్బతీశారు. గత టిడిపి ప్రభుత్వం ఆదరణ పథకం కింద చేతివృత్తుల వారికి 90శాతం సబ్సిడీపై రూ.964 కోట్ల రూపాయలతో వివిధ పరికరాలు అందజేసింది. స్వర్ణకార ముస్లింలకు గత ప్రభుత్వం కేటాయించిన నిధులు విడుదలచేసి, వారి సంక్షేమానికి చర్యలు తీసుకుంటాం. ప్రొద్దుటూరులో స్వర్ణకార సంక్షేమ భవనాన్ని నిర్మిస్తామని చెప్పారు.



# గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తాం

## నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి వచ్చాక గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా గురువారం ప్రొద్దుటూరు నియోజకవర్గం నంగునూరు పల్లె ప్రజలు లోకేష్ ను కలసి సంస్యల గురించి విన్నవించారు. మా గ్రామ ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. కానీ మాకు ఎలాంటి సదుపాయాలు, రోడ్లు, విద్య, వైద్య సౌకర్యాలు లేవు. వైసీపీ పాలనలో కనీసం మంచినీరు సమస్యలు పరిష్కరించే పరిస్థితుల్లేవు. అధికారులు, పాలకులకు మేం ఇచ్చిన వినతులు చెత్తబుట్ట దాఖలయ్యాయి. ఎమ్మెల్యే రాచమల్లు, ఆయన అనుచరులు భూకబ్జాలకు పాల్పడుతూ, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నాడు. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యల్ని పరిష్కరించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక గ్రామపంచాయితీలను పూర్తిగా నిర్వీర్యం చేశారు. పంచాయతీలకు చెందిన రూ.8,600కోట్లను జగన్ దారిమళ్లించి అభివృద్ధిని దెబ్బతీశారు. సొంత డబ్బులతో పనులు చేసిన సర్పంచ్ లు ప్రభుత్వం నుంచి బిల్లులు రాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రాచమల్లు లాంటి వారిని ఊరికొక సామంతరాజును ఏర్పాటుచేసుకొని దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. వాటర్ గ్రిడ్ ఏర్పాటుద్వారా ఇంటింటికీ తాగునీటి కుళాయి అందిస్తాం. వైసిపి నేతల అక్రమాలపై ఉక్కుపాదం మోపి, ప్రజలపై పెట్టిన తప్పుడు కేసులను ఉపసంహరిస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.



# బాబాయ్ హత్య జగనాసుర రక్తచరిత్రని తేలిపోయింది

(మొదటి పేజీ తరువాయి)

వణికిపోతున్నారు. ప్రొద్దుటూరులోకి నేను ఎంటర్ అయ్యే వారం రోజుల ముందే ఇక్కడ ఎమ్మెల్యే కి జ్వరం వచ్చింది. ఎంత భయపడ్డాడో తెలుసా? ముందే ప్రెస్ మీట్లు. ఊరంతా ఫ్లెక్సీలై కట్టాడు. అదీ యువగళం సత్తా. మావాళ్లు మీ ఉడత ఊపులకు భయపడే బ్యాచ్ కాదు. అడ్డొస్తే ఉతికి ఆరేసే బ్యాచ్ మాది. కర్రసాము చేస్తూ కామెడీ పీస్ కింద ఎలా పడ్డాడో చూసారు కదా. పాదయాత్రలో ప్రజల కష్టాలు చూసాను. కనీళ్లు తుడుస్తాను. యువగళంలో నేను చూసిన ప్రజల కష్టాలను చంద్రన్నదృష్టికి తీసుకెళ్లాను. మహానాడులో భవిష్యత్ కు గ్యారెంటీ పేరుతో సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించారు మన చంద్రన్న అని చెప్పారు. మీ సమస్యలు తెలుసుకున్న తరువాత మీ అన్న చంద్రన్న భవిష్యత్ కు గ్యారెంటీ పేరుతో సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించారు. టిడిపి మ్యానిఫెస్టో దెబ్బకి వైసిపి నాయకుల మైండ్ బ్లాంక్ అయ్యింది. వైసిపి కుక్కలు అన్ని రోడ్ల మీదకి వచ్చి మొరుగుతున్నాయి. హామీలు అన్ని ఎలా అమలు చేస్తారని వైసిపి నాయకులు ప్రశ్నిస్తున్నారు. చరిత్ర తెలుసుకోండి పిల్ల సైకోస... సంక్షేమానికి పుట్టినిల్లు టిడిపి. సంక్షేమం లో టిడిపి రికార్డులు బ్రేక్ చెయ్యడం మీ తరం కాదు. జగన్ అప్పుల అప్పారావు...చంద్రన్న సంపద సృష్టికర్త. వైసిపి చెత్త పార్టీ...టిడిపి దమ్మున్న పార్టీ. జగన్ ఒక జీరో. మన చంద్రన్న హీరో. 1) మహాశక్తి పథకం కింద ఆడబిడ్డ నిధి. 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500 అంటే ఏడాదికి రూ.18 వేలు. 5 ఏళ్లకు రూ.90 వేలు. 2) తల్లికి వందనం. ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు 3) దీపం పథకం. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం 4) ఉచిత ప్రయాణం. మహిళలకు ఉచిత ప్రయాణం అని లోకేష్ వివరించారు.

## ప్రొద్దుటూరు పవర్ అదుర్స్

ప్రొద్దుటూరు పేరు చెప్పగానే పౌరుషం గుర్తొస్తుందన్నారు. సీతారాములు నివసించిన పుణ్యభూమి ప్రొద్దుటూరు. కన్యకా పరమేశ్వరి ఆలయం, శోషన్ వల్లి దర్గా, ఆర్సీఎం చర్చి ఉన్న ఆధ్యాత్మిక నేల ప్రొద్దుటూరు. బంగారం, పత్తి వ్యాపారంలో మిమ్మల్ని కొట్టిన వారు లేరు. అందుకే ప్రొద్దుటూరు ని సెకండ్ ముంబై అని కూడా అంటారు. దసరా ఉత్సవాలు ఇక్కడ అద్భుతంగా నిర్వహించి సెకండ్ మైసూర్ గా పేరు తెచ్చుకున్నారు. ఎంతో చరిత్ర ఉన్న ప్రొద్దుటూరు లో పాదయాత్ర చెయ్యడం నా అదృష్టమని చెప్పారు. ఒక్క ఛాన్స్ ఇస్తే ఇరగదీస్తా అన్నాడు. పీకింది ఏమి లేదు. మాయ మాటలు చెబుతూ రాష్ట్రాన్ని జీరో చేసాడు. ప్రజలకు గుండు సున్నా చుట్టాడు. అందుకే జీరో జగన్ అని పేరు పెట్టాను అని లోకేష్ ఎద్దేవా చేశారు. జీరో జగన్ మహిళల్ని మాయ చేసి మోసం చేసాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం అన్నాడు. ఇప్పుడు జే బ్రాండ్స్ బూమ్. ప్రెసిడెంట్ మెడల్. గోల్డ్ మెడల్ లాంటి బ్రాండ్లు తెచ్చి మహిళల తాళిబొట్లు తెంచుతున్నాడు. 45 ఏళ్లకే బీసీ. ఎస్సి. ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తా అని మోసం చేసాడు. జీరో జగన్ మూడు సార్లు ఆర్టీసీ ఛార్జీలు పెంచితే, మీ అన్న చంద్రన్న టికెట్ లేకుండా చెయ్యబోతున్నారు. జీరో జగన్ యువత భవిష్యత్తును దెబ్బతీసాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు. 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు. ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు. గ్రూప్2 లేదు. డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. యువగళాన్ని విన్నాం. ప్రభుత్వ, ప్రైవేట్, స్వయం ఉపాధి ద్వారా 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3000 ఇస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## రైతుల్లేని రాజ్యం తెస్తున్నాడు

జీరో జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు అని లోకేష్ విమర్శించారు. విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అన్ని నకిలీవే. పుండు మీద కారం జల్లినట్టు ఇప్పుడు ఏకంగా మోటార్లకు మీటర్లు పెడుతున్నాడు. మీటర్లు రాయలసీమ రైతులకు ఉరితాళ్లు. రైతుల బాధలు చూసాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తాం. జీరో జగన్ ఉద్యోగస్తులను వేధించాడు. టీచర్లను లిక్కర్ షాపుల ముందు నిలబెట్టి అవమానించాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. జీతం ఒకటో తారీఖున వచ్చే దిక్కు లేదు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. నేను ప్రతి రోజూ మాట్లాడుతుంటే భయపడి కొంత బకాయి తీర్చాడు. ఇంకా రావాల్సింది చాలా ఉంది.ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని చెత్త ప్రభుత్వం ఇది అని దుయ్యబట్టారు. జీరో జగన్ పేదవాడ్ని అంటూ కామెడీ చేస్తున్నాడు. లక్ష కోట్లు ఆస్తి ఉన్నవాడు పేదవాడా? లక్ష రూపాయల చెప్పులు వేసుకునే వాడు పేదవాడా? వెయ్యి రూపాయల వాటర్ బాటిల్ తాగేవాడు పేదవాడా? బెంగుళూరులో ప్యాలస్. హైదరాబాద్ లో ప్యాలస్. తాడేపల్లి లో ప్యాలస్. ఇడుపులపాయలో ప్యాలస్. ఇప్పుడు వైజాగ్ లో మరో ప్యాలస్ కడుతున్నాడు. ఇన్ని ప్యాలస్ లు ఉన్నవాడు పేదవాడా? సిమెంట్ కంపెనీలు. పవర్ ప్లాంట్లు. సొంత టివి. ఛానల్ ఉన్నవాడు పేదవాడా? పేదలు పడుతున్న బాధలు యువగళం లో చూసాను. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆదాయాన్ని రెట్టింపు చేసి పేదరికం లేని రాష్ట్రం చేస్తామని లోకేష్ వెల్లడించారు.

## కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్!

జీరో జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్ అని లోకేష్ విమర్శించారు. ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతా. జీరో జగన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 8 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు. ఇంటి పన్ను బాదుడే బాదుడు. చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్. డీజిల్ ధరలు బాదుడే బాదుడు. నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు. జీరో జగన్ కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ కాదు కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలి. జీరో జగన్ కట్టింగ్ మాస్టర్. అది ఎలాగో చెబుతాను. అన్న క్యాంటీన్ కట్. పండుగ కానుక కట్. పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ జీరో జగన్ అని చెప్పారు.

## బిసిలు, దళితులను మోసగించిన జగన్

బీసీలకు బ్యాక్ బోన్ విరిచాడు జీరో జగన్ అని లోకేష్ ఆరోపించారు. పేరుకే బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసారు. నిధులు కేటాయించలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్ కట్ చేసి 16,500 మందిని పదవులకు దూరం చేసాడు. బీసీలను అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల అక్రమ కేసులు బీసీల పై పెట్టాడు. అందుకే బీసీల భద్రత కోసం ప్రత్యేక బీసీ రక్షణ చట్టం తీసుకొస్తాం. బీసీలకు శాశ్వత కుల ధృవ పత్రాలు అందిస్తాం. బీసీలమని ఆరు నెలలకోసారి కుల ధృవపత్రాలు తీసుకోవాల్సిన దుస్థితి లేకుండా చేస్తాం. జీరో జగన్ దళిత ద్రోహి. డాక్టర్ సుధాకర్ దగ్గర మొదలైంది. ఇప్పుడు డాక్టర్ అచ్చెన్న వరకూ వచ్చింది. ఇసుక అక్రమాలను ప్రశ్నించినందుకు వరప్రసాద్ కి గుండు కొట్టించారు. మాస్క్ పెట్టుకోలేదని కిరణ్ ని కొట్టి చంపారు. జగన్ లిక్కర్ స్కామ్ పై పోరాడినందుకు ఓం ప్రతాప్ కి చంపేసారు. పెద్దిరెడ్డి అవినీతి పై పోరాడినందుకు జడ్జ్ రామకృష్ణ ని హింసించారు. ఒక్క కేసులో అయినా దళితుల పై దాడి చేసిన వారికి శిక్ష పడిందా? సుబ్రహ్మణ్యం అనే దళిత యువకుడిని చంపేసిన ఎమ్మెల్సీ అనంతబాబు కి సన్మానం చేసి ఊరేగించారు. వైసిపి పాలనలో దళితులను చంపడానికి జగన్ స్పెషల్ లైసెన్స్ ఇచ్చారు. దళితులకు ఇవ్వాల్సిన 27 సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేసాడు జగన్. టిడిపి గెలిచిన వెంటనే దళితుల 27 సంక్షేమ కార్యక్రమాలు తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు.

## మైనారిటీలను ముంచేసిన జగన్

మైనారిటీలను ముంచేసాడు జీరో జగన్. దుల్హన్, రంజాన్ తోఫా వంటి పథకాలు రద్దు చేశాడు. మసీదు, ఈద్గా, ఖబర్ స్తాన్ ల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కేటాయించలేదు అని లోకేష్ ధ్వజమెత్తారు. ఆత్మహత్య చేసుకోవడం మైనార్టీలు మహా పాపంగా భావిస్తారు. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. కేవలం వైసీపీ నాయకుల వేధింపుల వల్లే వాళ్లు ఆత్మహత్య చేసుకున్నారు. ఇప్పటి వరకూ దోషులకు శిక్షపడలేదు. నంద్యాలలో ఆర్టీఓ వేధింపులు తట్టుకోలేక కరిముల్లా ఆత్మహత్య చేసుకొని చనిపోయాడు. ముగ్గురు పిల్లలతో కరిముల్లా భార్య పడుతున్న బాధలు జగన్ కి కనపడవు. ఇప్పటి వరకూ దోషులకు శిక్ష పడలేదు. ఇబ్రహీం అనే ముస్లిం నేతను నరసరావుపేటలో దారుణంగా నరికి చంపేశారు. పలమనేరులో మిస్బా అనే పదో తరగతి చెల్లిని వైసీపీ నాయకుడు సునీల్ టీసీ ఇప్పించి, బలవంతంగా వేధించడంతో, చదువుకు దూరం చేయడంతో ఆత్మహత్య చేసుకుంది. కర్నూలు లో హాజీరాని అత్యాచారం చేసి చంపేశారు. ఆమె తల్లి బేగంబి కి కనీసం పోస్టుమార్టం రిపోర్ట్ ఇవ్వకుండా ప్రభుత్వం వేధించింది. ఇప్పటికీ ఆ తల్లికి న్యాయం జరగలేదు. ఈ కుటుంబాలకు న్యాయం చెయ్యాలి అని పోరాటం చేసింది టీడీపీ. టీడీపీ హయాంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసాం. హజ్ యాత్రకు సహాయం చేసాం. ఆనాడు బీజేపీ తో పొత్తు ఉన్నా మైనార్టీల పై ఒక్క దాడి జరగలేదు. ఒక్క సంక్షేమ కార్యక్రమం ఆపలేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో అమలు చేసిని అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మైనార్టీల సంక్షేమం కోసం ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తాం. రెడ్డి సోదరులు కూడా ఆలోచించండి. మీరు కోట్లు ఖర్చు చేసి జగన్ ని గెలిపించుకున్నారు. మీకు జగన్ కనీస గౌరవం ఇచ్చాడా? టిడిపి లోనే మీకు గౌరవం దక్కుతుందని చెప్పారు.



# బాబాయ్ హత్య జగనాసుర రక్తచరిత్రని తేలిపోయింది

( X వ పేజి తరువాయి)



### బెట్టింగ్ కింగ్ రాచమల్లు అవినీతి లీలలు

2019 ఎన్నికల్లో ప్రొద్దుటూరు ని అభివృద్ధి లో పరుగులు పెట్టిస్తాడని రాచమల్లు. శివప్రసాద్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించారు. కానీ ఆయన ప్రొద్దుటూరుని గ్యాంబ్లింగ్, క్రికెట్ బెట్టింగ్, మట్కా గుట్కా దొంగనోట్లు, ఇసుక అక్రమ రవాణాకి అడ్డాగా మార్చాడు అని లోకేష్ ఆరోపించారు. ఏకంగా సొంత ఇంటినే అసాంఘిక కార్యక్రమాలకు కేర్ ఆఫ్ అడ్రెస్ గా మార్చుకున్నాడు. చేసేవి లుచ్చా పనులు పైకి దానకర్ణుడిలా కలరింగ్ ఇస్తున్నాడు రాచమల్లు. శివప్రసాద్ రెడ్డి. అందుకే ఎమ్మెల్యే పేరు మార్చాను ఆయన శివప్రసాద్ కాదు బెట్టింగ్ ప్రసాద్ . నేను పాదయాత్ర కు రాకముందే భయంతో ప్యాంటు తడుపుకున్నాడు ఈ బెట్టింగ్ ప్రసాద్. జేబులో డబ్బులు లేక బ్రేక్ ఇన్స్పెక్టర్ వేషం వేసుకొని రోడ్ల పై వాహనాలు ఆపి డబ్బులు వసూలు చేసిన రోజులు మర్చిపోయావా బెట్టింగ్ ప్రసాద్? బెట్టింగ్ ప్రసాద్ ఎంత తింగరోడో తెలుసా అయిపోయిన మ్యాచ్ రీ టెలికాస్ట్ అవుతుంటే బెట్టింగ్ వేసాడట. ఇంట్లో ఆ సీన్ చూసిన కార్యకర్తలు బయటకు వచ్చి తెగ నవ్వుకున్నారు అంట. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సొంత కారు ఈఎంఐ. అద్దె ఇంట్లో ఉన్న స్థితి నుండి ఇప్పుడు వేల కోట్ల అధిపతి అయ్యాడు బెట్టింగ్ ప్రసాద్. ప్రొద్దుటూరుకు ప్రజలు గెలిపించిన ఎమ్మెల్యే ఒకరైతే నామినేటెడ్ ఎమ్మెల్యేలు మరో ఇద్దరు. ఆర్సికే.. రాచమల్లు, బంగారు రెడ్డి, కిరణ్ రెడ్డి. ఈ ముగ్గురు ప్రొద్దుటూరు ని కేకులా కోసుకొని తినేస్తున్నారని ధ్వజమెత్తారు. ఏడాదికి రూ.500 కోట్లు ఐదేళ్లలో రూ.2500 కోట్లతో ప్రొద్దుటూరు రూపురేఖలు మార్చేస్తా అన్నాడు. ఆయన రూపురేఖలు మారాయి అవినీతి సొమ్ముతో లావు అయ్యాడే తప్ప ప్రొద్దుటూరు రూపురేఖలు మారలేదు. పట్టుమని రూ.100 కోట్ల పనులు కూడా పూర్తి చేయలేని అసమర్థ ఎమ్మెల్యే. టిడిపి హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లు తీసుకోవద్దు వైసిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే 2 సెంట్లలో ఒక్క రూపాయి తీసుకోకుండా ఇళ్లు నిర్మించి ఇస్తాం అన్నాడు. ఒకవేళ వెయ్యకపోతే 2024లో పోటీచెయ్యను అన్నాడు. ఇళ్లు కట్టకుండా మీ దగ్గరకు వస్తే తూ నా కొడకా అనండి అన్నాడు బెట్టింగ్ ప్రసాద్ . రూపాయి లేకుండా ఇళ్లు కట్టాడా? మరి ఆయన మాట ప్రకారం తూ నా కొడకా అని ప్రజలు అంటే ఊరుకుంటారా? ప్రొద్దుటూరు మండలం చౌటపల్లి పంచాయతీలో ఉన్న కోట్లు విలువచేసే చర్చి భూములను బినామీ పేర్లతో కొట్టేసాడు బెట్టింగ్ ప్రసాద్ . బీసీలు అంటే బెట్టింగ్ ప్రసాద్ కి పడదు. అందుకే టిడిపి జిల్లా అధికార ప్రతినిధి నందం సుబ్బయ్యను నడి రోడ్డు మీద తన బావమరిది బంగారు మునిరెడ్డి చేత అత్యంత దారుణంగా హత్య చేయించాడు. టిడిపి ఇంఛార్జ్ డాక్టర్. జి వి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఇంటిపై గుండాలతో దాడి చేయించి బీసీ నాయకుడు మెరువమూర్తి పై దాడి చేయించాడు. బొందిలి కార్పొరేషన్ డైరెక్టర్ రజిని గారు దొంగ నోట్లు చలామణి చేస్తూ కర్ణాటక లో పట్టుబడ్డారు. దీని వెనుక ఉన్న దొంగనోట్ల డాన్ బెట్టింగ్ ప్రసాద్. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దొంగనోట్ల దొంగల్ని పట్టుకుంటాం అని లోకేష్ హెచ్చరించారు.

### సెంటుపట్టాలో భారీగా ప్రజాధనం లూటీ

ప్రొద్దుటూరు నియోజకవర్గం రాజుపాలెం మండలంలో ఓ గొడౌన్ నిర్వహిస్తున్న వ్యాపారి సెనగ రైతులకు డబ్బులు ఎగ్గొట్టాడు. ఆ గోడౌన్ ను బినామీల పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకుని. రైతులకు ఒక్క రూపాయి ఇవ్వలేదు బెట్టింగ్ ప్రసాద్ అని లోకేష్ ఆరోపించారు. ఆఖరికి మీడియా ప్రతినిధులపై కూడా దాడులు. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టడం బెట్టింగ్ ప్రసాద్ కి ఫ్యాషన్ గా మారిపోయింది. సెంటు స్థలాల భూముల సేకరణలో భారీగా ప్రజాధనం లూటీ చేసాడు బెట్టింగ్ ప్రసాద్ . ప్రొద్దుటూరు టౌన్ కి 12 కిలోమీటర్ల దూరంలో ఉండటానికి వీలు కానీ చౌడు భూమిని ఎకరా 40 లక్షలకు ప్రభుత్వానికి అమ్మి భారీగా కమిషన్ కొట్టేసాడు బెట్టింగ్ ప్రసాద్. బొల్లవరం, రామేశ్వరం, మీనాపురం లేఔట్ల సేకరించిన 450 ఎకరాల్లో పెద్ద ఎత్తున స్కామ్ చేసాడు బెట్టింగ్ ప్రసాద్. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే భూ అక్రమాల పై సిట్ వేసి దోచుకున్న డబ్బు కక్కిస్తాం. వాజ్ పేయి నగర్ లో 45 ఏళ్లుగా నివాసం ఉంటున్న 300 కుటుంబాలను రోడ్డుపాలు చేసాడు బెట్టింగ్ ప్రసాద్ . ఇళ్ల నిర్మాణానికి 4 లక్షలు సాయం చేస్తానని చెప్పి అక్కడి స్థలాలు అన్ని బినామీ పేర్లతో కొట్టేసాడు బెట్టింగ్ ప్రసాద్. ఉన్న కూరగాయల మార్కెట్ కూల్చేసి తాత్కాలిక మార్కెట్ ఏర్పాటు చేసి ఒక్కో అడుగుకు లక్ష రూపాయిలు వసూలు చేసి కోట్లు దండుకున్నాడు బెట్టింగ్ ప్రసాద్ అని ధ్వజమెత్తారు.

ఏ వ్యాపారం చేయాలన్నా కప్పం కట్టాల్సిందే ప్రొద్దుటూరు లో ఏ వ్యాపారం చేసినా ఈ బెట్టింగ్ ప్రసాద్ కి కప్పం కట్టాల్సిందే అని లోకేష్ ఆరోపించారు. ఈయన దెబ్బకి వ్యాపారస్తులు అందరూ వణికిపోతున్నారు. ప్రొద్దుటూరు రెండో ఎమ్మెల్యే బెట్టింగ్ ప్రసాద్ బావమరిది బంగారు రెడ్డి అరాచక శక్తిగా మారాడు. అధికారులను బెదిరిస్తున్నాడు. మున్సిపాలిటీలో జరిగే అన్ని పనులకు సింగిల్ టెండర్ వేయించి ప్రజా ధనాన్ని లూటీ చేస్తున్నాడు. ఎవరైనా భవనం కట్టాలి అన్నా బంగారు రెడ్డికి కప్పం కట్టాల్సిందే. జమ్మలమడుగు హైవే మీద ఉన్న దళితులకు చెందిన ఎకరా 10 కోట్లు విలువ చేసే భూమి కొట్టేసి వెంచర్ వేసాడు బెట్టింగ్ ప్రసాద్. రేషన్ బియ్యం అక్రమ రవాణా, కర్ణాటక నుండి అక్రమంగా డీజిల్ తెచ్చి అమ్మడం అన్ని బెట్టింగ్ ప్రసాద్ అనుచరులు చేస్తున్నారు. టిడిపి హయాంలో మున్సిపాలిటీ లో 100 కోట్లు జనరల్ ఫండ్ ఉండేది. ఇప్పుడు ఖజానా మొత్తం ఖాళీ చేసాడు బెట్టింగ్ ప్రసాద్. సొంత కమర్షియల్ కాంప్లెక్ కోసం రోడ్డు విస్తరణ చేసుకున్నారు. ప్రొద్దుటూరు మూడో ఎమ్మెల్యే కిరణ్ రెడ్డి భూదందాలు, బెదిరింపులకు పాల్పడుతున్నాడు. రైతులు, ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్నాడు. సబ్ రిజిష్టర్ కార్యాలయంలో ఈయన ఆదేశాలు లేనిదే రిజిస్ట్రేషన్లు జరగవు. ప్రొద్దుటూరు మండల పరిధిలోని కొత్తపల్లె పంచాయతీలో పేద ఎస్సీ, ఎస్టీలకు గత ప్రభుత్వం సుందరయ్య కాలనీని ఏర్పాటు చేసింది. అక్కడ భూమిని కబ్జా చేసి వెంచర్ వెయ్యబోతే దళితులు, గిరిజనులు అడ్డుకున్నారు. వారిని కేసులు పెడతాం అని బెదిరించాడు కిరణ్ రెడ్డి. కల్లూరు లింకు కెనాల్ కు సంబంధించి 2.5 ఎకరాలు కోట్ల విలువైన ఇరిగేషన్ భూములను కిరణ్ రెడ్డి అక్రమ వెంచర్లలో కలుపుకున్నారు అని వెల్లడించారు.

### ప్రొద్దుటూరును అభివృద్ధి చేసింది టిడిపి

ప్రొద్దుటూరుని అభివృద్ధి చేసింది టిడిపి అని లోకేష్ తెలిపారు. గ్రామాల్లో సిసి రోడ్లు, పేదలకు టిడ్కో ఇళ్లు, తాగు, సాగు నీటి ప్రాజెక్టులు నిర్మించింది టిడిపి. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు మున్సిపాలిటీ లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. ప్రొద్దుటూరు టౌన్ లో తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కరించాలి అని 150 కోట్లతో మైలవరం జలాశయం నుండి 10 కిలోమీటర్ల పైప్ లైన్ ఏర్పాటు చేసి పనులు ప్రారంభిస్తే బెట్టింగ్ రెడ్డి అడ్డుకొని ఆలస్యం అయ్యేలా చేసాడు. ఇప్పుడు ఆ పనులు నేనే చేయించా అని బిల్డప్ ఇస్తున్నాడు. మున్సిపాలిటీ కార్యాలయం కట్టించింది టిడిపి. పేదలకు 2500 టిడ్కో ఇళ్లు కట్టించింది టిడిపి అని చెప్పారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ప్రొద్దుటూరు మున్సిపాలిటీకి ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఒక మోడల్ టౌన్ గా తీర్చిదిద్దుతాం. చేనేతను నేను దత్తత తీసుకుంటాను. క్లస్టర్లు, టెక్స్టైల్ కంపెనీలు తీసుకొస్తాం. గతంలో ఉన్న యార్న్, కలర్ సబ్సిడీ తో సహా అన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభిస్తాం. మగ్గం ఉన్న చేనేతలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తాం. శనగ, పత్తి, మినుము రైతులు పడుతున్న ఇబ్బందులు నాకు తెలుసు. మీ పెట్టుబడి తగ్గించి గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత నాది. మీరు పాలిచ్చే ఆవుని వద్దనుకుని తన్నే దున్నపోతుని తెచ్చుకున్నారు. ప్రొద్దుటూరు లో జగన్ పాదయాత్ర చేసినప్పుడు పుట్టపర్తి సర్కిల్ లో శివాలయం సాక్షిగా అనేక హామీలు ఇచ్చాడు. ప్రొద్దుటూరు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పూర్తిచేస్తాం అని చెప్పి ఒక్క రూపాయి కేటయించలేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు పూర్తి చేస్తాం. కుందు-పెన్నా వరద కాలువను పూర్తి చేస్తాం అని హామీ ఇచ్చి మర్చిపోయాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కుందు-పెన్నా వరద కాలువను పూర్తి చేస్తాం. చేనేతల కోసం అపెరల్ పార్కు కి పరిశ్రమలు తీసుకొస్తాం అని చెప్పాడు. ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చి యువత కు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

### అక్రమ కేసులు పెట్టినవారిని వదలను

ప్రొద్దుటూరులో ప్రజల పక్షాన నిలబడింది ప్రవీణ్ రెడ్డి అని లోకేష్ ప్రశంసించారు. బెట్టింగ్ రెడ్డి అరాచకాలను ప్రశ్నించినందుకు 29 రోజులు జైల్లో పెట్టి వేధించారు. గతంలోనే ఉక్కు ఫ్యాక్టరీ కోసం పోరాటాలు చేసాడు. టిడిపి నాయకులు, కార్యకర్తలను హత్యలు చేసిన వారిని. కేసులు పెట్టి వేధిస్తున్న వారిని వదిలి పెట్టను. ప్రొద్దుటూరు లో ఉన్నా పాకిస్థాన్ పారిపోయినా పట్టుకొచ్చి లోపలేస్తా. జీరో జగన్ అమ్మ, చెల్లి ని బయటకు గెంటేసాడు.. అమ్మ లాంటి కడపకు అన్యాయం చేసాడు. సాగునీటి ప్రాజక్టులు, పరిశ్రమలు తీసుకొచ్చి ఉమ్మడి కడప జిల్లాని అభివృద్ధి చేసింది టిడిపి. పులివెందులకు నీళ్లు ఇచ్చిన దమ్మున్న నాయకుడు మన చంద్రన్న. కనీసం పులివెందుల లో బస్ స్టాండ్ కట్టలేని అసమర్థుడు జగన్. 2019 ఎన్నికల్లో అన్ని సీట్లు వైసిపి కి ఇచ్చారు. జగన్ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ ఏంటో తెలుసా? ఉన్న ప్రాజెక్టులు నాశనం చేసాడు. జగన్ నిర్లక్ష్యం వలనే అన్నమయ్య ప్రాజక్టు కొట్టుకుపోయింది అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 61 మంది చనిపోయారు. ఇప్పటి వరకూ అన్నమయ్య ప్రాజెక్టు బాధితులను ఆదుకోలేని చెత్త సీఎం జగన్. ఉమ్మడి కడప జిల్లా ప్రజలు ఆలోచించాలి అని కోరుతున్నా. టిడిపి కి అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని లోకేష్ వెల్లడించారు.

చైతన్యరథం

# మలేషియాలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు














ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు టీడీపీ ఎన్నారై మలేషియా ఆద్వర్యంలో పామ్‌కోర్టు ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. "చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి","నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి","జై బాలయ్య","జోహార్ ఎన్టీఆర్" అనే నినాదాలు నడుమ రాబోయే సార్వత్రిక ఎన్నికలకు అందరూ కూడా టీడీపీ పార్టీ కి మద్దతు తెలపాలి అని తెలియ చెప్పారు. ముఖ్యం గా ఎన్నారై టీడీపీ మలేషియా కమిటీ సభ్యులు బాల నాయుడు , రాజేష్ దుగ్గినేని, శ్రీకాంత్ నెమలిపురి, మంగయ్య, మోహన్ కృష్ణ మల్లిపెద్ది,శ్రీనివాస్ తన్నీరు, కిరణ్ కుమార్ కనపర్తి . సాయి కృష్ణ ఆలపాటి. సుధీర్. చెన్నకేశవ బేతిని. మనోజ్ . హరికృష్ణ నాదెండ్ల .డి.వెంకట్ సుబ్బారావు. పి.శ్రీనివాస్. రావి. ప్రదీప్ ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు కి వచ్చి విజయవంతము చేసినటువంటి పార్టిసిపెంట్స్ కు ధన్యవాదములు తెలియజేసారు.

# మస్కట్‌లో మహనీయుని శతజయంతి ఉత్సవాలు







తెలుగుజాతి ఆత్మగౌరవానికి వన్నె తెచ్చిన నటనా రాజకీయ దురంధురుడు. శకపురుషుడు. అన్న నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలు మరియు పల్నాటి పౌరుషానికి ప్రతీక కోడెల శివప్రసాద్ 75వ జయంతి ఉత్సవాలు మస్కట్ లోని తెలుగు ప్రజలు ఇంటిల్లిపాది గా వచ్చి ఎంతో కోలాహలంగా జరుపుకున్నారు. ఎన్ఆర్ఐ ఒమాన్ తెలుగుదేశం అధ్యక్షుడు మొహమ్మద్ ఇమామ్ మరియు ఇతర ముఖ్య కార్యవర్గ సభ్యులు సత్య శ్రీధర్. రాఘవేంద్ర. సీతారామయ్య, వాసుబాబు, కొడాలి కిరణ్ గార్లు జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రము ప్రారంభించగా, వక్తలు అన్నగారు తెలుగు వారి మేలు కోసం అహర్నిశలు శ్రమించిన వైనాన్ని వ్యక్తపరచగా, మిగతా సభ్యులు, చిన్నారులు, ఆడపడుచులు అలనాటి అన్నగారి ఆణిముత్యాలాంటి పాటలకి నృత్యాలతో స్మరించుకున్నారు.




# పరిశీలనలో పంచేంద్రియాలు పనిచేయాలి!

పేరున్న ఒక చెప్పుల కంపెనీ వెనకబడిన ఒక ప్రాంతంలో తమ వ్యాపార కేంద్రం పెట్టాలని భావించింది. అక్కడి పరిస్థితులను అంచనా వేసి, అవకాశాన్ని పరిశీలించి నివేదిక ఇచ్చే బాధ్యతను ఇద్దరికి అప్పగించింది. ఇద్దరూ ఆ ప్రాంతానికి చెందిన వేర్వేరు ప్రదేశాలకు వెళ్ళారు. పది రోజుల తరువాత ఇద్దరూ విడివిడిగా రెండు నివేదికలు పంపారు. మొదటి వ్యక్తి తన నివేదికలో ఆ ప్రాంతంలో చెప్పులు వేసుకునే అలవాటు, కొనే ఆర్థిక స్తోమత ఎవరికీ లేదని రాశారు. ఇక్కడ వ్యాపారం చేయాలన్న ఆలోచన మానుకుంటే మంచిదని సూచించారు. రెండవ వ్యక్తి ఇక్కడి ప్రజలకు చెప్పుల ప్రయోజనం తెలియక పోవడం వల్ల అలవాటు చేసుకోలేదని భావించారు. చెప్పుల ప్రయోజనం గూర్చి అవగాహన కలిగిస్తే మార్పు వస్తుందని వివరించారు. కొంత చౌక ధరలకు అందించ గలిగితే లక్షల జతల చెప్పులు, బూట్లు అమ్మవచ్చని తన నివేదికలో పేర్కొన్నారు. కంపెనీ రెండవ వ్యక్తి సూచన మేరకు వ్యాపార కేంద్రం ప్రారంభించి కోట్ల వ్యాపారం చేసింది. అందుకే పరిశీలనా నైపుణ్యం లక్ష్య సాధనకు మూలం అంటారు నిర్వహణారంగ నిపుణులు.

పరిశీలనలో పంచేంద్రియాలు అయిన కన్ను, ముక్కు చెవి, నాలుక, చర్మం చురుగ్గా పనిచేయాలి. అంటే అన్ని కోణాలలో విషయ పరిశీలన చేసి మార్గాన్ని సుగమం చేయాలని భావించాలి. తెల్లని వన్నీ పాలు, కనిపించిన వన్నీ నిజాలు అనుకోకూండా సూక్ష్మ బుద్ధితో ఆలోచించాలి. మంచి చెడులను బేరీజు వేయాలి.శాస్త్రీయంగా తర్కించి నిజాలను నిగ్గు తేల్చాలి . డాక్టర్లు రోగిని, రోగ లక్షణాలు లోతుగా పరిశీలించినపుడే సరైన చికిత్స అందించగలరు. వ్యాపార వేత్తలు, రాజకీయ నాయకులు, ఇతరులు పరిశీలనా నైపుణ్యం. జ్ఞానం ఉన్నప్పుడే ప్రగతి సాధించగలరు. పరిశీలన అంటే కేవలం చూడటం కాదు. చూసి విషయాన్ని గ్రహించి అంచనా వేయడం.

పాముకు చెవులు ఉండవు. అయితే అది తన పొట్ట క్రింది చర్మం ద్వారా తరంగాలను గ్రహించ గలదు.గద్ద ఆకాశంలో చాలా ఎత్తు నుంచి తన ఆహారం గుర్తించి అతి వేగంగా కదిలి పట్టుకుని పొట్ట నింపుకుంటుంది. చిరుత అతి వేగంగా పరిగెత్తి జంతువులను వేటాడుతుంది. హంస పాలు నీళ్లను వేరు చేయగలదు అంటారు. శునకము వాసన పట్టి నేరస్తులు, దొంగలను పట్టిస్తుంది. అంటే పరిశీలకులు కూడా అంతటి సూక్ష్మమైన గ్రహణ శక్తిని నైపుణ్యాలను అలవర్చుకోవాలి. అయితే వ్యక్తి గత స్వార్థం, ప్రయోజనం చూడకుండా పరిశీలన సాగిస్తేనే సరైన ఫలితం ఉంటుంది . పరిశీలనలో పంచ సూత్రాలు పాటించాలి అంటారు పరిశోధకులు.

1. పరిశీలన : పరిశీలనల పరిశోధనకు మొదటి మెట్టు. ఇందులో అవకాశం లేదా సమస్యను గుర్తించడం కీలకం. విషయం లేదా సమాచారం గ్రహించాలి. తరువాత తార్కికంగా సమీక్షించి తగిన అంశాలు గుర్తించాలి. ఒక విధంగా చెప్పాలంటే పరిశీలనలో పంచేంద్రియాలు ఒకే లక్ష్యంతో పనిచేయాలి.

2.విషయ సేకరణ : పరిశీలించిన తరువాత మనకు ప్రాథమిక అవగాహన కలుగుతుంది. దానికి అవసరమైన గణాంకాలు ( డేటా) సేకరించాలి. ఇంతకు ముందు సంభవించిన పరిణామాలు, అంశాలు, ఇతరుల అనుభవాలు తెలుసుకోవాలి. వాటికి అనుగుణంగా మరింత ప్రాథమిక సమాచారం సేకరించాలి.

3. విశ్లేషణ: మనం సేకరించిన సమాచారం,గణాంకాలు ఇతర అంశాలను విశ్లేషించాలి. విశ్లేషణ సందర్భంలో చిన్న చిన్న అంశాలను వర్గీకరించడం చాలా అవసరం. స్థూల, సూక్ష్మ అంశాలను పరిశీలించి తర్కం జోడించి వడబోయాలి.

4.ప్రామాణికం: మనం పరిశీలించి, సేకరించి, విశ్లేషించిన అంశాలు ఎంతవరకు ప్రామాణికం అన్నది



- డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి
టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి

తెలుసుకోవాలి. బంగారం ఎన్ని క్యారెట్లో తెలుసుకుని విలువ కట్టినట్టు కొన్ని ప్రామాణికాల ఆధారంగా మన సమీక్ష ఎంతవరకు అపాదనకు (అప్లికేషన్) యోగ్యము అన్నది నిగ్గు తేల్చాలి.

5.నిర్ణయం: సహజంగా సరైన నిర్ణయంతో సగం పని పూర్తి అయినట్టే అంటారు అనుభవజ్ఞులు. మనం తీసుకునే నిర్ణయం ఎంతవరకు ఫలితం ఇస్తుందో అంచనా వేయాలి. మధ్యలో తలెత్తే అవరోధాలు, అడ్డంకులను అంచనా వేయాలి.సమస్యలకు పరిష్కార మార్గాలు, ప్రత్యామ్నాయాలు ఆలోచించి సిద్ధం చేసుకోవాలి.అఖరుకు వీలైనంత మెరుగైన నిర్ణయం తీసుకోవాలి. అప్పుడే అనుకున్న లక్ష్యాలు సాధించగలం, ప్రగతి పథంలో నడవగలం.

# ప్రజల్ని మరోసారి మోసగించే ప్రయత్నం చేసిన జగన్

## మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్



"రైతుభరోసా బటన్ నొక్కుడు కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఏదేదో మాట్లాడుతూ, ప్రజల్ని మరోసారి మోసగించే ప్రయత్నం చేశాడని, విజనరీ చంద్రబాబు మహానాడులో విడుదల చేసిన మేనిఫెస్టోపై జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలు ప్రిజనరీ మాటల్లానే ఉన్నాయని టీడీపీ సీనియర్ నేత, మాజీమంత్రి ఆలపాటిరాజేంద్రప్రసాద్ ఎద్దేవా చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాల యంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్మో హన్ రెడ్డి పాలనలో అన్నివిధాలనష్టపోయిన అన్నివర్గాలను భరోసా కల్పిస్తూ చంద్రబాబు మేనిఫెస్టో ప్రకటించారు."చంద్రబాబు తొలిసారి 1999లో ముఖ్యమంత్రి అయినప్పుడే తన దార్శనికత, దూరదృష్టితో విజన్- 2020 ఆవిఆలోచన చేశారు. ఆనాటి ఆయన ఆలోచనల్ని గ్రహిస్తే, జగన్మోహన్ రెడ్డి కాపీమాస్టరో, ఆయనప్రభుత్వం కాపీప్రభు త్వమో తెలుస్తుంది. రాష్ట్రాభివృద్ధికోసం 29గ్రామాలప్రజలు ప్రాణసమానమైన భూముల్ని రాజధానికోసంఇస్తే, మూడురాజధానుల నాటకంతో రాష్ట్రాన్నిసర్వ నాశనంచేసింది ఈ జగన్మోహన్ రెడ్డి పైశాచికఆలోచనలు కాదా? తన రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని నామరూపాలులేకుండా చేసినఇలాంటి అసమర్థ ముఖ్యమంత్రి మరెవరూ ఉండరు. జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపుపాలనలో అన్నివి ధాలా మోసపోయిన మహిళలు, బీసీలు, రైతులు, యువత జీవితాలకు భరోసా కల్పిస్తూ, వారిభవిష్యత్ కు నాది హామీ అంటూ చంద్రబాబు మేనిఫెస్టో ప్రక టించారు. మేనిఫెస్టో తనకు బైబిల్, ఖురాన్, భగవద్గీతతో సమానమని చెప్పిన జగన్ ఈ 4ఏళ్లలో ప్రజలకు ఏంన్యాయంచేశాడో చెబుతూ తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మహిళల్ని రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ముందునిలిపిన ఏకైకవ్యక్తి చంద్రబాబే. ఈ మాట రాష్ట్రంలో ఏమహిళను అడిగినా చెబుతుంది. 4ఏళ్లలో జగన్ అమలుచేసిన సంక్షేమపథకాలు రాష్ట్రంలో పేదరికం పోగొట్టాయా? ప్రజల జీవనప్రమాణాలు పెంచాయా? జగన్ ఏలుబడిలో రైతుల ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మహిళలు ఎందుకు బోరుమంటున్నారు.. ఉద్యోగులు ఎందుకు నిరసనతెలుపుతున్నారు? వచ్చేఎన్నికల్లో జరిగేది క్లాస్ వార్ అని ముఖ్యమంత్రి చెప్పడం ముమ్మాటికీ ఆయన అబద్ధాలకు పరాకాష్ఠే. 4ఏళ్లపాలనలో రాష్ట్రంలో ఎవరికి న్యాయంచేశాడో, ముఖ్యమంత్రి సమాధానంచెప్పాలి. జగన్ చెబుతున్న సంక్షేమపథకాలు పేదల పేదరికం పోగొట్టడానికి, ప్రజల జీవనప్రమాణాలుపెంచడానికి ఎంతవరకు దోహద పడ్డాయో ప్రభుత్వం చెప్పాలి. పేదల్ని మరింత దిగజార్చేలా జగన్ పాలన కొనసా గింది. ఆయన చెబుతున్న డీ.బీ.టీ స్కీమ్ ప్రజలజీవితాల్లో ఎలాంటి మార్పులు తీసుకురాలేదని ఘంటాపథంగా చెప్పగలం. పేదలు, మధ్యతరగతిప్రజలు, వారి పిల్లలచదువులకు, వారికి అవసరమైన ఉద్యోగాలకల్పనకు, వారి వైద్యానికి, కనీసమౌలికసదుపాయాల కల్పనకు జగన్మోహన్ రెడ్డి 4ఏళ్లలో ఏంచేశాడు? ఆఖరికి కరోనాసమయంలోకూడా ప్రజల ప్రాణాలుకాపాడలేని అసమర్థ ముఖ్య మంత్రిగా జగన్ చరిత్రకెక్కాడు. జగన్ పాలన బ్రహ్మాండంగా ఉంటే, ప్రజలు ఎందుకు ఆయన సభలు, సమావేశాల నుంచి పారిపోతున్నారు. ఉద్యోగులు ఎందుకు నిరసనవ్యక్తంచేస్తున్నారు? కాంట్రాక్టర్లు, రైతులు ఎందుకు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు? మహిళలు కన్నీళ్లు, కష్టాలతో రోజులు ఎందుకు వెళ్లదీస్తు న్నారు? దీపం ఉండగానే ఇల్లుచక్కబెట్టుకోవాలి అన్నట్టుగా ఇసుక, మద్యం, మైనింగ్ దందాలు, భూకబ్జాలతో వేలకోట్లు దోచుకుంటున్నారు. ఎన్టీఆర్ గురించి మాట్లాడేనైతిక అర్హత జగన్ కు లేదు.. తనబాబాయ్ చావు గురించి ముఖ్యమంత్రి నోరుతెరిస్తే వినాలని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ గురించి మాట్లాడే నైతికత జగన్ కు లేదు. తనబాబాయ్ హత్య గురించి ముఖ్యమంత్రి ఎందుకు నోరెత్తడు? ఆయన నోరువిప్పి ఏంచెబుతాడా అని ప్రజలు ఆసక్తిగాఎదురుచూస్తున్నారు. తనతల్లి, చెల్లి తనను వదిలేసి ఎందుకు వెళ్లిపోయారో జగన్ ప్రజలకు చెప్పాలి. సొంతబాబాయ్ కూతురే జగన్ ను నమ్మలేక ఢిల్లీచుట్టూ, కోర్టులచుట్టూ ఎందుకు తిరుగుతోందో వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు సమాధానంచెప్పాలి. కుటుంబానికి న్యాయంచేయలేని మనిషి, రాష్ట్రాన్ని, ప్రజల్ని ఉద్ధరిస్తాడా? రాష్ట్రంలో వ్యక్తిగతస్వేచ్ఛ, ప్రజలహక్కులు హరించబడుతున్నాయన్న అమెరికా విదేశాంగశాఖ, నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదికలపై ముఖ్యమంత్రి ఏం సమాధానంచెబుతాడన్నారు. రాష్ట్రంలో తనహయాంలోనే రైతులఆత్మహత్యలు ఎందుకు ఎక్కువగా నమోదయ్యాయో ముఖ్యమంత్రి చెప్పాలి? మహిళలపై అఘాయిత్యాలు, దారుణాల్లో ఏపీ దేశంలో అగ్రస్థానంలో ఎందుకుందో జగన్ నోరువిప్పాలి. ఇవేవీ తాము చెబుతున్నవికావు... నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాలేచెబుతున్నాయి. దేశంలో నే కాదు, ప్రపంచవ్యాప్తంగా రాష్ట్రపరువు, ప్రతిష్టలు మంటగలిశాయని అమెరికా విదేశాంఖశాఖే తేల్చింది. రాష్ట్రంలో మానవహక్కులు, స్వేచ్ఛ ఏ రకంగా దిగజారిపోతున్నాయో ఏకరవుపెట్టింది ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడేవారు, పాలకుల్ని ప్రశ్నించేవారిని ఏ రకంగా అణచివేస్తున్నారో కనిపిస్తోంది. ఇవేవీ ప్రజలకు తెలి యవన్నట్టు జగన్ కర్నూలుసభలో సుద్దులు చెప్పడం సిగ్గుచేటు. నాలుగ్గోడలమధ్యకాదు.. నలుగురి మధ్యన చేసేదే నిజమైన రాజకీయమన్న ఎన్టీఆర్ మాటల్ని చంద్రబాబు, లోకేశ్ లు చేతల్లో చూపిస్తుంటే, ప్రజల మనిషిని అని చెప్పుకుంటున్న జగన్ పరదాలు, పోలీసులమధ్య దాక్కుంటున్నాడు. చంద్రబాబు, టీడీపీయువనేత లోకేశ్ దర్జాగా, రాజుల్లా ప్రజల్లో తిరుగుతుంటే, ముఖ్యమంత్రిస్థానంలోఉన్న వ్యక్తి దొంగలాగాదాక్కొని పరదాలు, పోలీసుల సాయంతో ప్రజల్లోకి వెళ్తున్నాడు. నాలుగ్గోడలమధ్య చేసేదికాదు రాజకీయం.. నలుగురిలో చేసేదే రాజకీయమన్న మా నాయకుడు స్వర్గీయఎన్టీఆర్ మాటల్ని నిజంచేసేలా చంద్రబాబు, లోకేశ్ లు ప్రజల్లో తిరుగుతున్నారు. సంక్షేమం అనే మాటకు కొత్తనిర్వచనం చెప్పిందే తెలుగుదేశంపార్టీ. పేదలకడుపు నింపే కార్యక్ర మాలతో పాటు, వారికి ఉండటానికి ఇల్లు, కట్టడానికి బట్ట ఇచ్చింది టీడీపీనే. చంద్రబాబు పేదలకోసం ప్రవేశపెట్టిన అన్నాక్యాంటీన్లు, చంద్రన్నబీమా, సబ్ ప్లాన్ అమలు, విదేశీవిద్య, రంజాన్ తోఫా, దుల్హన్ వంటి ఎన్నోపథకాల్ని రద్దుచేసిన జగన్ పేదలకోసంపనిచేస్తున్నానని చెప్పడం సిగ్గుచేటు. చంద్రబాబుహయాంలో విదేశీవిద్య పథకంకింద 4,500మంది యువత విదేశాలకు వెళ్తే జగన్ 4ఏళ్లపాల నలో కేవలం 216మంది మాత్రమే వెళ్లారు. ఆ 216మందిలో ఎందరు బీసీలు, ఎస్సీలు ఉన్నారో సమాధానంచెప్పమంటే ప్రభుత్వంలో స్పందనలేదు. జగన్ 4ఏళ్లలో తీసుకొచ్చింది జాబ్ లెస్ క్యాలెండరే. ఉన్నతచదువులు చదివిన యువతను మాంసంకొట్లు, చికెన్ షాపుల, మద్యందుకాణాల్లో పెట్టిన ఘనుడు ఈముఖ్యమంత్రి. రైతుల్ని, ఉద్యోగుల్ని మోసగిస్తూ, వ్యాపారాలపై దాడిచేస్తూ, ప్రజల్ని వేధిస్తూ సాగిస్తున్న పాలన కూడా ఒకపరిపాలనేనా? కర్ణాటక, తెలంగా ణ, తమిళనాడు రాష్ట్రాలు బ్యాన్ చేసిన అమూల్ సంస్థ జగన్మోహన్ రెడ్డికే ఎందు కు నచ్చింది? స్థానికంగా ఆయా రాష్ట్రాల్లోని పాడిపరిశ్రమల మనుగడ దెబ్బతినేలా అమూల్ సంస్థనిర్ణయాలు, వ్యాపారఆలోచనలు ఉన్నాయనే ఆయారాష్ట్రాలు ఆ సంస్థను తిరస్కరిం చాయి. కానీ జగన్ తన కమీషన్లకోసం, పాలసమాఖ్యలు, కొన్ని సహకార డెయిరీలపై ఉన్న అక్కసుతో అమూల్ కు స్వాగతంపలికాడు. దానితో పాడిరైతుల జీవితాలు బాగుపడుతున్నట్లు ముఖ్యమంత్రి చెప్పడం పచ్చి అబద్ధమే. రాష్ట్రంలోని పాలఉత్పత్తిదారుల్ని నాశనంచేసేలా జగన్ అమూల్ సంస్థ కు ప్రజలసొమ్ము దోచిపెడుతున్నాడు. ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలోఉన్నా చంద్రబాబు ప్రజలకోసమే పనిచేశారు.. తనస్వార్థ ప్రయోజనాలకోసం రాష్ట్రాన్ని, ప్రజల్ని తాకట్టుపెట్టిన ఘనుడిగా జగన్ చరిత్రలో నిలిచిపోతాడు. రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందించకుండా గిట్టుబాటు ధరకల్పించ కుండా వారిని ఉద్ధరిస్తున్నట్టు ముఖ్యమంత్రి మాట్లాడుతున్నాడు. అకాలవర్షాలకు నష్టపోయిన రైతుల్ని ఆదుకోవడానికి వారివద్దకు వెళ్ల లేని చేతగానిముఖ్యమంత్రి నేడు మైకులుముందు తానురైతులపక్షం అని చెప్ప డం కపటనాటకమే. లౌకికవాదాన్ని కాపాడేవిషయంలో అయినా, రాష్ట్రాన్ని అభి వృద్ధిచేయడంలోగానీ, సంక్షేమంలో గానీ చంద్రబాబు కాలిగోటికి కూడా జగన్ సరిపోడు. ప్రజలసంపదను, రాష్ట్రవనరుల్ని దోచుకోవడానికే జగన్ ముఖ్యమంత్రి అయ్యాడు. వేలకోట్లు కొట్టేసి, అనేకనగరాల్లో భారీప్యాలెస్ లు కట్టుకున్న జగన్మో హన్ రెడ్డి పేదవాడా? చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నా, ముఖ్యమంత్రిగా ఉన్నా బాధ్యతతో, ప్రజలకోసమే పనిచేశారు. గతంలో ఆల్మట్టి డ్యామ్ ఎత్తుపెంపును నిరసిస్తూ ధర్నాచేశారు. ఆనాడు జగన్ పార్లమెంట్లో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై పెదవి విప్పలేదు. ముఖ్యమం త్రి అయ్యాక తన స్వార్థప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాల్ని తాకట్టుపెట్ట డంలో జగన్ విజయవంతమయ్యాడు. ప్రజల్ని మోసగి స్తూ వారికి పప్పుబెల్లాలు పంచి, తానుమాత్రం లక్షలకోట్లు కొట్టే శాడు. 4ఏళ్లరాష్ట్ర బడ్జెట్ మొత్తం రూ.13లక్షల కోట్లు అయితే, జగన్ ప్రజలకు పంచింది కేవలం రూ.2.23 లక్షలకోట్లే. మిగిలినసొమ్ము అంతా జగన్ తన ప్యాలెస్ లలో భద్రపరిచాడు. సెంటుపట్టాపేరుతో ప్రజల్ని వంచిస్తూ, ఇళ్లస్థలాల నాటకానికి తెరలేపాడు. చంద్రబాబు పేదలకోసం అన్నిహంగులతో కట్టించిన లక్షలాది టిడ్కోఇళ్లను జగన్ 4ఏళ్లుగా ఎందుకు పాడుపెట్టాడు? జగన్ ఇచ్చే సెంటుస్థలంలో పేదలుసొంత డబ్బుతో ఇళ్లుకట్టుకునే పరిస్థితి కల్పించడం వారికి న్యాయంచేసినట్టా? ఉమ్మడి రాష్ట్రంలో 294నియోజకవర్గాల్లో చక్రంతిప్పిన తెలుగుదేశంపార్టీతో నిన్నగాక మొన్న పుట్టిన వైసీపీ పోటీపడు తుందా? నన్ను నమ్మండి అని ప్రజలఇంటి తలుపు లపై స్టిక్కర్లు వేయిస్తున్న జగన్ కు నిజంగా దమ్ము,ధైర్యముంటే, వైనాట్ 175 అనే పచ్చబొట్లు తనపార్టీ ఎమ్మె ల్యేలు, మంత్రులకు వేయించాలి. ఆ పచ్చ బొట్లతో ప్రజల్లోకి వెళ్లి నిర్భయంగా తిరిగే ధైర్యం వైసీపీనేతలకుఉందా? ప్రజల్లోకి వెళ్లి చేసిందిచెప్పుకొని, ధైర్యంగా పోటీ చేసేసత్తా జగన్ కు లేదు కనకే.. టీడీపీ మేనిఫెస్టో చూడగానే పిచ్చి కూతలు కూస్తున్నాడు. జగన్ కు టీడీపీ మినీ మేనిఫెస్టో అంటే ఎందుకంతభయం? తనమాటలు, భయంద్వారా టీడీపీ మేనిఫెస్టోనుప్రజలు ఆదరిస్తున్నారని జగన్ చెప్పకనే చెబుతున్నాడు." అని ఆలపాటి స్పష్టంచేశారు.

చైతన్యరథం

# రైతుభరోసా పేరుతో రైతుల్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్న జగన్

## తెలుగు రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి

"అబద్ధానికి బట్టలేసి ముక్కు ముఖం పెడితే అది జగన్మోహన్ రెడ్డిలా ఉంటుందని. కర్నూలుజిల్లా పత్తికొండలో నేడు ముఖ్యమంత్రి 5వ సంవత్సరం 13వవిడత రైతుభరోసా పేరుతో రైతుల్ని నమ్మించే 420ప్రయత్నంచేశాడని. నిజం తనసోటి నుంచివస్తే. తనశిరస్సు వెయ్యి ముక్కలవుతుందన్న భయంతో ఆయన మాట్లాడినట్టుగా ఉందని టీడీపీనేత. తెలుగు రైతువిభాగం రాష్ట్రఅధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంగళగిరిలోని పార్టీజాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ " తానుమాట్లాడే అబద్ధాలు. అసత్యాలు చూస్తే జగన్మోహన్ రెడ్డి నిజంగా శాపగ్రస్తు డేమోనన్న అనుమానం కలుగు తోంది. తాను ప్రకటించినట్టు 52,30,939 మంది రైతులకు రూ.7,500ల చొప్పున రూ.3,923.21 కోట్లను నిజంగా ముఖ్యమంత్రి రిలీజ్ చేశాడా? ఆయన బటన్ నొక్కినవెంటనే ఆ సొమ్మంతా రైతుల ఖాతాల్లోకి వెళ్లి పోయిందా? జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కానంటున్న రైతుభరోసా సొమ్ము రూ.7,500ల్లో రూ.2వేలు పీఎం.కిసాన్ పథకం కేంద్రప్రభుత్వ సొమ్ము. జగన్ ఇచ్చే పత్రికా ప్రకటనల్లోకూడా పీఎం కిసాన్ యోజన అని ఇంగ్లీషులో ఉంటుంది. జగన్ చెప్పినట్టుగా 52లక్షల 30వేల మంది రైతులకు పీఎంకిసాన్ సొమ్ము రావడంలేదు. రాష్ట్రంలో పీఎంకిసాన్ యోజన పథకం కేవలం 36లక్షలమందికే అని కేంద్రప్రభుత్వం ప్రకటించాక. అప్రయోజకుడు. అయోగ్యుడు. దద్దమ్మ ముఖ్యమంత్రికి సిగ్గులేదేమోగానీ. రైతులుమాత్రం సిగ్గుతో చచ్చిపోతున్నారు. జగన్ రైతుభరోసా సొమ్ము ఇస్తున్నాను అంటున్న 52లక్షల 30వేలమంది రైతు ల్లో 36లక్షల మందిపోతే. మిగిలిన 16లక్షలపైచిలుకు రైతులు ఎక్కడున్నారు? ఎంతమంది రైతులకు జగన్ అరకొర డబ్బులిస్తూ, సిగ్గులేకుండా 52లక్షల మందికి ఇస్తున్నానని అబద్ధాలు చెబుతు న్నాడు. దానికితోడు గతప్రభుత్వాన్ని. చంద్రబాబుని విమర్శించడం. విమర్శ చేయడానికి జగన్ కు ఒకపద్ధతి. అర్హత ఉన్నాయా? రైతుభరోసా కింది నాలుగేళ్లలో ఒక్కోరైతుకి రూ.7,500 చొప్పున రూ.30 వేలిచ్చిన జగన్. రూ.61,500లు ఇచ్చేశానని చెప్పడం అబద్ధంకాదా? రైతుభరోసా కేంద్రాలతో రైతులకు మేలుచేస్తున్నావా? రైతుభరోసా కింద నాలుగేళ్ల లో రూ.50వేలు ఇద్దామనుకుంటే. ఇప్పటికే నువ్వు రూ.54వేలు ఇచ్చేశావా? అంటే 5వసంవత్సరంలో రైతుభరోసాసొమ్ము ఎవరిస్తారు జగన్ రెడ్డి? 4ఏళ్లకు నువ్వు రూ.50వేలు ఇద్దామనుకున్నావుసరే.. దానిలో కేంద్రప్రభుత్వ వాటా ఎంత? కేంద్ర ప్రభుత్వ మిచ్చే రూ.6వేలుపోతే, నువ్వుఇచ్చే రూ.6,500లు చొప్పున నాలుగేళ్లకు రైతులకు ఎంతిచ్చావు? ఒక్కోరైతుకి రూ.30వేలుఇచ్చి, రూ.61,500 ఇచ్చానని రైతుల్నేమోసగిస్తున్నావా? ఇదా నీ రైతుభరోసా? సిగ్గుందా జగన్ రెడ్డి.. రైతులసాయంలో కూడా క్విడ్ ప్రోకోలెక్కలు చెప్పడానికి. అన్నదాత సుఖభవ కింద చంద్రబాబు రాష్ట్రంలోని ప్రతిరైతుకి రూ.15వేలు ఒకేసారి అందించారు. 14లక్షలమంది కౌలురైతులకు కూడా ఆర్థికసాయం అందించారు. నీకులాగా కేంద్రప్రభుత్వసొమ్ముకలిపి ఇవ్వలేదు. రాష్ట్రంలో ఒక్కరైతుకైనా సున్నా వడ్డీరుణం ఇస్తున్నారా జగన్ రెడ్డి. నువ్వు బ్యాంకుకి వెళ్తే నీకు వాస్తవం తెలుస్తుంది. ధాన్యంకొనుగోళ్లపై జగన్ రెడ్డి చెప్పినవన్నీ అబద్ధాలే. ప్రభుత్వం కొన్నది 45లక్షల మెట్రిక్ టన్నులైతే, జగన్ రెడ్డి 75లక్షల మెట్రిక్ టన్నులంటున్నాడు. వైసీపీఎంపీ లెక్కప్రకారమే ధాన్యంకొనుగోళ్లలో రూ.6వేలకోట్ల దోపిడీ జరిగింది. వాస్తవానికి జరిగిన దోపిడి రూ.12వేల కోట్లు. సాలీనా రాష్ట్రవ్యాప్తంగా నువ్వు. నీ ప్రభుత్వం 75లక్షలమెట్రిక్ టన్నులధాన్యం కొనుగోలుచేసిందా? ఎప్పుడు ఎక్కడ కొన్నారు జగన్ రెడ్డి? ఈ సంవత్సరం ఖరీఫ్ లో నీ దిక్కుమాలిన ప్రభుత్వం కొన్నధాన్యం 32లక్షలమెట్రిక్ టన్నులు... రబీలో కొంటానన్నది 13లక్షలమెట్రిక్ టన్నులు. మొత్తం కలిపితే 45లక్షలమెట్రిక్ టన్నులు.. 75లక్షలమెట్రిక్ టన్నులు కొన్నావా? ప్రజలకు లెక్కలుతెలియవని ఇలా నోటికొచ్చినట్టు లెక్కలుచెబుతావా జగన్ రెడ్డి? ధాన్యం తాలూకా డబ్బు రైతులకుఇస్తే అదినువ్వు సాయం చేసినట్టా? ఎఫ్.సీ.ఐ రైతులకుఇచ్చేడబ్బుని మధ్యలో నీఅవసరాలకు వాడుకునే బ్రోకర్ పాత్రపోషిస్తూ, రైతుల్నిఉద్ధరించినట్టు మాట్లాడతావా? రాష్ట్రంలో ఏరైతుకైనా మద్ధతుధర ఇచ్చావా? నీ ప్రభుత్వంలోని కాకాణిగోవర్ధన్ రెడ్డి. ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి. కారుమూరి నాగేశ్వరరావు , కొడాలినానీ నీ రాజప్రాసాదానికి కట్టినకప్పం ఎంత? రైతులకు ఇచ్చింది ఎంత? సాక్షాత్తూ నీ పార్టీఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ ధాన్యంకొనుగోళ్ల లో నీ ప్రభుత్వం చేస్తున్నదోపిడీ గురించి చెప్పారు. క్వింటాధాన్యం కొనుగోలులో రూ.200ల మోసం జరుగుతోందన్నారు. వాస్తవంగా క్వింటాధాన్యం కొనుగోలులో కాదు.. 75కిలోల బస్తా కొనుగోలులోనే రూ.200దోపిడీ జరిగింది. మీ లెక్క ప్రకారం క్వింటాకు రూ.200 చొప్పున. ధాన్యంకొనుగోళ్లకు సంబంధించి నువ్వు రైతులకు ఇచ్చానంటున్న రూ.60వేల కోట్లలో రూ.6వేలకోట్లు కాజేశారు. మేంచెప్పే లెక్కప్రకారం ధాన్యంకొనుగోళ్ల లో రూ.6వేలకోట్లుకాదు. రూ.12వేలకోట్ల దోపిడీ జరిగిందని నేను నిరూపిస్తాను. రైతులముందుకు వచ్చి మాట్లాడేధైర్యం నీకు. నీ మంత్రులకు ఉం దా? మీ మంత్రి కారుమూరి నాగేశ్వరరా వుని ధాన్యం కొనుగోళ్లపై ఒకరైతు ప్రశ్నిస్తే. అతన్ని వెర్రిపప్పా అన్నాడు. అదీ నీప్రభుత్వ పనితనం. జగన్ రెడ్డి రైతుల్ని ఎర్రిపప్పలన్న నీమంత్రి. నువ్వు రైతులపక్షమా? నీప్రభుత్వం రైతు ప్రభుత్వ మా? అలాంటి మంత్రుల్ని పక్కనపెట్టుకున్న జగన్ రెడ్డికి రైతులగురించి మాట్లాడే అర్హత లేదు. ప్రకృతి విపత్తుల్నికూడా సవాల్ చేసేలా రైతులకుఅండగా నిలబడి పంట నష్టపోయిన రైతులకు కేవలం 48గంటల్లో చంద్రబాబు ఇన్ పుట్ సబ్సిడీ అందించారు. టీడీపీప్రభుత్వం 4ఏళ్లలో రూ.4వేలకోట్ల ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చింది. మరి నీసంగతేంటీ జగన్ రెడ్డి.. 4ఏళ్లలో నువ్వు రైతులకు ఇచ్చిన ఇన్ పుట్ సబ్సిడీ కేవలం రూ.1900 కోట్లు. రైతులతరుపున పంటల బీమా సొమ్మే సకాలంలో కట్టనినువ్వు ఇన్ పుట్ సబ్సిడీ ఇస్తావా? చంద్రబాబు నేలపై కూర్చొని ధర్నాలుచేస్తే అర్ధరాత్రి జీవోలు ఇచ్చేనువ్వుకూడా మాట్లా డితే ఎలా జగన్ రెడ్డి? టీడీపీ కట్టించిన. పనులు ప్రారంభించిన ప్రాజెక్టులు తప్ప. 4ఏళ్లలో రాయలసీమలో ఒక్కప్రాజెక్ట్ అయినా పూర్తిచేశావా జగన్ రెడ్డి. ఒక్కఎకరాకు అయినా నీళ్లిచ్చావా? తండ్రిని ఆదరించి. అభిమానించి. ముఖ్యమంత్రిని చేసిన పార్టీని బురదలోతొక్కిన జగన్ కు టీడీపీ గురించి మాట్లాడే అర్హతలేదు. రాయలసీమలో టీడీపీప్రభుత్వం కట్టించిన. పనులుప్రారంభించిన ప్రాజెక్టులుతప్ప నాలుగేళ్లలో ఒక్కటైనా కట్టావా జగన్ రెడ్డి? ఒక్కఎకరాకైనా కొత్తగా నీరిచ్చావా? తుంగభద్రహైలెవల్ కెనాల్.. లోలెవల్ కెనాల్.. హంద్రీనీవాపనుల గురించి చెప్ప కుండా వెన్నుపోట్లు. ప్రజాపోట్లు అని చెబుతావేం జగన్ రెడ్డి? ఎన్టీఆర్ ని చంద్రబాబు గారు వెన్నుపోటు పొడిచాడా? మరి రాజశేఖర్ రెడ్డిని నువ్వేపోటు పొడిచావు.. శవాన్నిపక్కనపెట్టుకొని ఎమ్మెల్యేలతో సంతకాలు పెట్టించుకొని వెన్నుపో టు పొడిచావా? ఎన్టీఆర్. రాజశేఖర్ రెడ్డిల ఫొటోలు పక్కపక్కన పెట్టుకొని నువ్వు చూస్తే ఎవరికి ప్రజలు ఎంతస్థానమిచ్చారో నీకుతెలుస్తుంది? 28సంవత్సరాల క్రితం మరణించిన ఎన్టీఆర్‌ను ప్రజలహృదయాల్లో నిలిపిన ఆయన రాజకీయవా రసుడు చంద్రబాబుగారు. రాజశేఖర్ రెడ్డిని ఏపార్టీ అయితే ఆదరించి. అభిమానించి ఆయనకు ముఖ్యమంత్రిపదవి కట్టబెట్టిందో. ఆపార్టీని. ఆవ్యక్తి పేరుప్రఖ్యాతు ల్ని బురదలోతొక్కిన చరిత్ర నీది జగన్. ఒకమాట అనేముందు దానిపర్యవసానాలు ఎలాఉంటాయో ఆలోచించు జగన్ రెడ్డి. పేటీఎమ్ బ్యాచ్ రాసిచ్చింది చదివితే ప్రజలు ఛీ కొడతారు. ప్రభుత్వసలహాదారుగా ఉన్న సజ్జల వివేకాహత్యలో రాజకీయకోణం లేదని చెప్పడం నిజంగా సిగ్గుపడాల్సిన విషయం. ఏప్రమేయం ఉందో.. ఎవరిపాత్ర ఉందో అన్నీతెలిసిన సజ్జలే సీబీఐకి వాస్తవాలు చెప్పొచ్చుగా. బిందెడునీళ్లకే జగన్ రెడ్డి బెంబేలెత్తితే బావినీళ్లకు ఏమైపోతాడో? టీడీపీ ప్రకటించిన మేనిఫెస్టో కేవలం ట్రయల్ మాత్రమే. అసలు సినిమా ముందుంది. టీడీపీ విడుదలచేసిన మేనిఫెస్టో మొదటిప్రణాళికే జగన్ రెడ్డి. బిందెడు నీళ్లకే నువు ఇలా అయిపోతే బావినీళు బయటకు వస్తే ఏమవుతావు? 4ఏళ్ల నీపాలన రాష్ట్రానికి 13లక్షలకోట్ల అప్పులు మిగిల్చింది. ఇంకా సంవత్సరంలో ఇంకెంత అప్పుచేస్తుందో తెలియదు. జగన్ నువ్వు పేదలకు రూపాయి ఇవ్వాలంటే అప్పులుతేవాలి.. కానీ చంద్రబాబు సంపదసృష్టించి దాన్నిపేదలకు పంచుతారు. వ్యవసాయాన్ని పండుగ లాగా చేసిన వ్యక్తి చంద్రబాబు. రైతునిరాజుగా చూసేలా వారికోసం ప్రత్యేకపథకాలు అమలుచేశారు. గతప్రభుత్వంలో ఏమైనా చేశారా. రాజకీయంచేస్తున్నారు.



మేనిఫెస్టోల కిచిడీచేస్తున్నారు అని జగన్ మాట్లాడాడు . మేనిఫెస్టోపై కొత్తకొత్త మాటలు చెప్పిన జగన్మోహన్ రెడ్డికి. తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజలకు ఏం చెప్పాడో. ముఖ్యమంత్రి అయ్యాక ఏంచేస్తున్నాడో చూస్తూనే ఉన్నాం. వారంలో రద్దుచేస్తానన్న సీపీఎస్ మద్యపాననిషేధం. 2.30లక్షల ప్రభుత్వఉద్యోగాల భర్తీ. ప్రత్యేకహోదా. ఏటా జాబ్ క్యాలెండర్ ఏమయ్యాయి జగన్ రెడ్డి? వారంలో సీపీఎస్ రద్దు చేస్తానని ఉద్యోగులకుచెప్పావు కదా జగన్ రెడ్డి... ఇంకా వారంకాలేదా? మాయదారి మద్యం వల్ల మా అక్కచెల్లెళ్ల జీవితాలు ఛిన్నాభిన్నం అవుతున్నాయి.. నేను ముఖ్యమంత్రి అయినవెంటనే 5స్టార్ హోటళ్లలో తప్ప. ఎక్కడా మద్యంలేకుండా చేస్తానన్నావుకదా? నీహామీ ఏమైంది జగన్ రెడ్డి? నువ్వే మద్యంవ్యాపారం చేస్తూ. వేలకోట్లుకొట్టేస్తూ ప్రజలప్రాణాలతో ఆడుకుంటు న్న నువ్వు టీడీపీమేనిఫెస్టో గురించి మాట్లాడుతున్నావు. సిగ్గులేకుండా నీ చీప్ లిక్కర్. నీసారాయి అమ్ముకోవడానికి అప్పులకోసం రాష్ట్రాన్నే తాకట్టుపెట్టావు. పాదయాత్రచేస్తూ యువతనెత్తిన చేతులుపెట్టి. కాలేజీల్లో నువ్వుచెప్పిన మాటలు గుర్తులేవా జగన్ రెడ్డి? పొన్నూరు వస్తాదులాగా కేంద్రంమెడలు వంచి ప్రత్యేకహోదా తెచ్చి, ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటించి. 2.30లక్షల ప్రభుత్వఉద్యోగాలు భర్తీ చేసి యువతను ఉద్ధరిస్తానన్నావు కదా జగన్ రెడ్డి? ఏమైంది నీ ఉద్ధరణ? ఎక్క డుంది ప్రత్యేక హోదా? నీవా మేనిఫెస్టో అమలు గురించి మాట్లాడేది? చంద్రబాబు వెన్ను పోటు పొడిచాడా.. మరి నీ గొడ్డలి పోటు. కోడికత్తి పోట్ల గురించి ప్రజలకు చెప్పవా జగన్ రెడ్డి. చంద్రబాబు ప్రజల్ని వెన్నుపోటు పొడుస్తాడా? నారాసుర రక్తచరిత్ర పేరుతో నువ్వు. నీ బ్లూమీడియా అల్లిన దిక్కుమాలిన కట్టుకథలు మర్చిపో యావా జగన్ రెడ్డి? చంద్రబాబే వివేకానంద రెడ్డిని చంపాడు.. కోడికత్తితో పొడిపించుకున్నాడు. జగన్ మీటనొక్కిన ప్రతిసారి రైతులకు డబ్బు లు వచ్చాయా? ఆయన చెప్పిన 52లక్షల30వేలమందికి డబ్బులు వెళ్లాయా.. ప్రభుత్వఖజానాలోని సొమ్ము రైతులకు అందకుండా ఎక్కడికి పోతోంది? ఎవరు తింటున్నారు. ఈ దోపిడీలో ఎవరిపాత్ర ఉంది. జగన్ బటన్ నొక్కాను అంటున్న రూ.3923కోట్లు రైతులకు చేరలేదు. గతంలోనూ ఇలానే జరిగింది. రైతుభరోసాపేరుతో జగన్ అతనిప్రభుత్వం ఇప్పటివరకు ఇచ్చానం టున్న రూ.30 వేలకోట్లసొమ్ములో. రూ.15వేలకోట్లదోపిడీ జరిగింది. అదిఎక్కడ జరిగింది. దాని వెనక ఎవరున్నారనే దొంగలెక్కలన్నీ తేలుస్తాం." అని మర్రెడ్డి స్పష్టం చేశారు.

# రాష్ట్ర మానవహక్కుల కమీషన్‌కు ఎందుకీ దుస్థితి

**ముఖ్యమంత్రి జగన్ కు వర్ల రామయ్య లేఖ**



జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కొన్ని ప్రభుత్వ సంస్థల దుస్థితి హృదయ విదారకంగా ఉందని టిడిపి పోలింగ్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ముఖ్యమంత్రి జగన్ కి రాసిన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు.
వైసీపీ ప్రభుత్వం బాకా ఊదుకుంటూ ప్రచారం చేసుకోవడం తప్ప చర్యలు శూన్యం. కర్నూలులో ఏర్పాటు చేసిన రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (ఎస్‌హెచ్ఆర్‌సి) దుస్థితి ఇందుకు మంచి ఉదాహరణ.
రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ కు కనీసం ఒక స్టెనోగ్రాఫర్ ను గానీ, టైపిస్ట్ ను గానీ ఇవ్వలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండటం దౌర్భాగ్యం. కమీషన్ ఆదేశాలు జారీ చేసేందుకు టైపిస్టు లేకపోవడంతో చైర్‌పర్సనే స్వయంగా టైప్ చేసుకోవడం ప్రభుత్వ సంస్థల దయనీయ స్థితికి అద్దంపడుతోంది. ఇదే విషయాన్ని జతచేసిన ఉత్తర్వులలో గౌరవనీయ ఛైర్‌పర్సన్ సీతారామ మూర్తి పేర్కొన్నారు.
ముఖ్యమంత్రి మాత్రం ప్రజల సొమ్ముతో ఆడంబరంగా ప్రచారం చేసుకుంటున్నారు.
కనీసం ఇకనైనా రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ కు అవసరమైన సిబ్బందిని, మౌళిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.
మానవ హక్కుల కమీషన్ లక్ష్యాలను సాధించడానికి సక్రమంగా పనిచేయడానికి వీలు కల్పించాలని కోరారు.

---

# ఆదాయం వచ్చే మార్గాలు ఏవీ వదలని జగన్

**టిడిపి ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు**

" జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికి 6సార్లు భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచిందని, ఆదాయం వచ్చేమార్గాలు వేటినీ వదలకుండా ప్రజలపై భారం వేస్తోందని, మోటార్ వెహికల్స్ ట్యాక్స్, ఎక్సైజ్ సుంకం, మార్కెట్ వ్యాల్యూ ధరలు పెంచుకునే వెసులుబాటు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో ఉంటుందని, టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా, 2,500ప్రాంతాల్లో 15 నుంచి 30శాతం, కొన్నిచోట్ల 70శాతం మార్కెట్ వ్యాల్యూ పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. " నేటినుంచి (1-06-2023) రాష్ట్రంలో దాదాపుగా 2,500ప్రాంతాల్లో మార్కెట్ వ్యాల్యూ 15 నుంచి 30శాతం పెంచుతూ ప్రభుత్వం నిర్ణయంతీసుకుంది. కొన్నిప్రాంతాల్లో 70శాతం పెంచా రు. రియల్ ఎస్టేట్ రంగంలో అధికంగా నల్లడబ్బు నడుస్తూ ఉంటుంది. కానీ ప్రభుత్వం పెంచి న మార్కెట్ ధరలుచూస్తే,ఆ రంగంపై ప్రభావం అధికంగా పడేపరిస్థితి కనిపిస్తోంది. వ్యవసా యభూములు కొనుగోళ్లు, అమ్మకాలు మందగించాయి. భూమికొన్నవెంటనే అక్కడ రియల్ ఎస్టేట్ వెంచర్ ఏర్పడటం, నిర్మాణాలుచేయడం సాధ్యంకాదు. అలాచేయాలంటే సవాలక్ష ని బంధనలు, వ్యవహారాలున్నాయి.అవన్నీ పూర్తై, భూమి సామాన్యుడికి అందుబాటు ధరలో లభించేపరిస్థితి రాష్ట్రంలో ఎక్కడా కనిపించడంలేదు. మార్కెట్ వ్యాల్యూ పెంపుతో ఆస్తిపన్ను పెరగదనే హామీ ప్రభుత్వం ప్రజలకు ఎందుకివ్వడం లేదు? ఈ ఆర్థికసంవత్సరం రూ.4వేలకోట్ల ఆదాయం లక్ష్యంగా ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ఛార్జీలు భారీగా పెంచింది. 2022-23లో ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ల రూపంలో దాదాపు రూ.8వేలకోట్ల ఆదాయం వచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరం (2023-24)లో రూ.12వేలకోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆ స్థాయిలో ఆదాయంరావాలంటే మార్కెట్ వ్యాల్యూ పెంచడం ఒక్కటే మార్గమని ప్రభుత్వం ఈనిర్ణయం తీసుకుంది. గతంలో ఆస్తిపన్నుని అద్దెఆధారిత పన్నులో చేర్చారు. కానీ ఇప్పు డు జగన్ ప్రభుత్వం మార్కెట్ వ్యాల్యూపెంచడం వల్ల వాణిజ్యపరమైన ఆస్తులన్నింటి విలువ భారీగాపెరగనుంది. మరీముఖ్యంగా రోడ్లపక్కన ఉండే భూములతోపాటు, భవనాలవిలువ కూడా పెరుగుతుంది. కొన్నధరకు అదనంగా 15 నుంచి 30శాతం వరకు ప్రాపర్టీ ట్యాక్స్ కట్టా ల్సిన పరిస్థితి ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ భారం ప్రజలపై పడుతుందని, ప్రభుత్వం ఈ నిర్ణ యం వెనక్కుతీసుకోవాలని గతంలోనే టీడీపీ శాసనమండలిలో ప్రశ్నించింది. కానీ ఆనాడు మున్సిపల్ శాఖామంత్రి ప్రాపర్టీ ట్యాక్స్ భారం ఉండదని చెప్పారు. కానీ నేడుప్రభుత్వం మా ర్కెట్ వ్యాల్యూ పెంచడంవల్ల ఆస్తిపన్ను పెరగదనేహామీ ప్రజలకు ఎందుకుఇవ్వడంలేదు? రియల్ ఎస్టేట్, నిర్మాణరంగాలు కుదేలైనా, ప్రజలు భూక్రయవిక్రయాలపై ఆసక్తిచూపకపో యినా, క్రెడాయ్ వంటిసంస్థలు మార్కెట్ వ్యాల్యూపెంచవద్దని మొత్తుకున్నా ప్రభుత్వం ఖాతరుచేయలేదు.
ఒకప్పుడు ఆంధ్రాలో ఎకరంభూమి అమ్మితే, తెలంగాణలో 5ఎకరాలు కొనేవారు. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక పరిస్థితి మొత్తం తలకిందులైంది. రాష్ట్రంలో నిర్మాణరంగం, రియల్ ఎస్టేట్ రంగాలు పూర్తిగా చతికిలబడ్డాయని, ప్రజలు భూక్రయవిక్రయాలపై ఆసక్తిచూపడంలేదని క్రెడాయ్ వంటిసంస్థలు మొత్తుకున్నా జగన్ ప్రభుత్వం ఖాతరుచేయకుండా భూములవిలువ పెంచేసింది.
ఆంధ్రప్రదేశ్ లో కేవలం విశాఖపట్నం, తిరుపతి, రాజమహేంద్రవరం ప్రాంతాల్లో మాత్రమే రియల్ ఎస్టేట్ రంగంలో కాస్త కదలిక కనిపిస్తోంది. రాజధాని అమరావతిప్రాంతంలో పూర్తిగా పడకేసింది. జగన్ ముఖ్యమంత్రి అయినప్పటినుంచీ ఆప్రాంతంలో నిర్మాణరంగం, భూముల క్రయవిక్రయాలు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. జగన్ నిర్వాకంతో అమరావతి పూర్తిగా నాశనమైంది. దానికితోడు ఈ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతనఇసుకపాలసీ నిర్మాణ రంగాన్ని పూర్తిగా దెబ్బతీసింది.
జూన్ 1 నుంచి మార్కెట్ వ్యాల్యూ పెంచాలనే ఆలోచనలో ఉన్నప్రభుత్వం, కొన్నిరోజుల ముందు సర్వర్ డౌన్ నెపంతో కావాలనే రిజిస్ట్రేషన్లు నిలిపివేసింది.
జూన్ 1 నుంచి మార్కెట్ వ్యాల్యూ పెరుగుతుందని తెలిసి, అంతకుముందే రిజిస్ట్రేషన్లకోసం జనం పరుగులుతీస్తే కార్యాలయాల్లో సాంకేతికసమస్యలపేరుతో వ్యవహారాలు పూర్తిగా నిలిపే శారు. ప్రభుత్వం కావాలనే సర్వర్ డౌన్ చేసి, ప్రజలను ఇబ్బందిపెట్టినట్టు అనిపిస్తోంది. అద నపు భారం ప్రజలపై వేయడానికే ప్రభుత్వం రిజిస్ట్రేషన్ల సేవలను నిలిపివేసిందని ప్రజలు బహిరంగంగానే చెప్పుకున్నారు. ఇప్పటికే జగన్ ప్రభుత్వనిర్ణయాలతో రాష్ట్రంలోని రియల్ ఎస్టేట్ వ్యాపారాలు హైదరాబాద్, బెంగుళూరుకు మకాంమార్చారు. ఈ పరిస్థితుల్లో అత్తెసరు గా ఉన్న రియల్ ఎస్టేట్ రంగం మరింత దిగజారిపోయేలా ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెం చింది. ఈ ఆర్థికసంవత్సరం రిజిస్ట్రేషన్లరూపంలో రూ.4వేలకోట్లు అదనంగా రావాలని పెట్టుకు న్న ప్రభుత్వలక్ష్యం నెరవేరేపరిస్థితి కనిపించడంలేదు. కేంద్రప్రభుత్వం నుంచి రావాల్సిన ఆదాయం వస్తున్నా, ప్రజలపై భారీగాపన్నులు వేస్తున్నా ప్రభుత్వానికి ఆదాయం సరిపోవడంలేదు. సామాన్య, మధ్యతరగతి వర్గాలను ఇబ్బందిపెట్టే లా ప్రభుత్వం తీసుకున్న మార్కెట్ వ్యాల్యూ పెంపునిర్ణయం ముమ్మాటికీ పాలకుల వైఫల్య మే. కేంద్రప్రభుత్వం నుంచి ఇటీవలే ప్రభుత్వానికి రూ.10వేలకోట్ల నిధులువచ్చాయి. వాటికితోడు రకరకాలపన్నులతో ప్రజల్ని పీక్కుతింటున్నారు.
మద్యం, ఇసుక, నిత్యావసరాలు, పెట్రోల్ డీజిల్ ధరలు దేశంలో ఎక్కడాలేనివిధంగా పెంచారు. వైసీపీప్రభుత్వం తాజాగా తీసుకున్న మార్కెట్ వ్యాల్యూపెంపు నిర్ణయాన్ని తెలుగుదేశంపార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. సామాన్యుల్ని ఇబ్బందిపెట్టేలా ప్రభుత్వం ఇలాంటినిర్ణయాలు తీసుకోవడం ముమ్మాటికీ పాలకుల చేతగాని తనమే. ప్రభుత్వం ఎక్కడ రిజిస్ట్రేషన్లుఎక్కువ జరిగితే అక్కడ మార్కెట్ వ్యాల్యూ పెంచుతూ నిర్ణయం తీసుకుంటోంది.



దానివల్ల కాస్తోకూస్తో జరిగే భూక్రయవిక్రయాలు కూడా స్తంభించి పోతున్నాయి. మార్కెట్ వ్యాల్యూ ఎలాపెంచాలి..ఎప్పుడుపెంచాలి.. ఎక్కడ పెంచాలనే ఆలో చనకూడా ప్రభుత్వానికి లేదు. గతంలోఉన్న ప్రభుత్వాలు మార్కెట్ వ్యాల్యూ పెంచాలంటే చాలా కసరత్తుచేసి, ఒకటికి పదిసార్లు ఆలోచించి నిర్ణయం తీసుకునేవి. వైసీపీప్రభుత్వ నిర్ణ యం అంతిమంగా చిన్నచిన్నఆస్తులుకొనే సామాన్య, మధ్యతరగతివర్గాల ప్రజలకే భారంగా మారనుంది. పెంచిన మార్కెట్ వ్యాల్యూని తక్షణమే నిలిపివేయాలని టీడీపీతరుపున ప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఇప్పటికే వేసిన వెంచర్స్ లో ప్లాట్లుకొనేవారిపై మరింత భారం పడుతుంది. అలానే ఇళ్లుకొనాలనుకునే వారికి కూడా భారం ఎక్కువైంది. మార్కె ట్ వ్యాల్యూ పెంపుదల నిర్ణయం ఎంత మాత్రం సరైందికాదు. చెత్తపన్ను వసూ లుపై ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ, మిగతా విషయాలపై లేకపోవడం నిజంగా ప్రజల దురదృష్టం." అని అశోక్ బాబు చెప్పారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజూ ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/

దేశంలోనే రిచెస్ట్ సీఎంగా ఉన్న వ్యక్తి, తనకు తాను ఓ పేదవాడిగా అభివర్ణించుకుంటూ ప్రజల్ని మాయ చేయడంలో జగన్ పీహెచ్‌డీ చేశారు.

- కోళ్ల లలిత కుమారి, మాజీ ఎమ్మెల్యే



# ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీలను భర్తీ చేయాలి

**- ఏపీపీఎస్సీ అధికారులకు ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు వినతి -**



గ్రూప్ 2 తో సహా రాష్ట్రంలో ఖాళీగా వున్న పోస్టులను త్వరితగతిన భర్తీ చేసి నిరుద్యోగులను ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ డా. వేపాడ చిరంజీవి రావు కోరారు. ఆయన ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (ఏపీపీఎస్సీ) చైర్మన్ గౌతమ్ సవాంగ్, కార్యదర్శి జే.ప్రదీప్ కుమార్ లను కలిసి నిరుద్యోగుల సమస్యలపై విన్నవించారు. తాను ఎమ్మెల్సీ ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మొదటి విన్నపంగా గ్రూపు 1 పోస్టుల భర్తీ కోసం అధికార్లకు లేఖ రాయడం జరిగిందన్నారు. రెండు నెలల తరువాత ఇపుడు ప్రత్యక్షంగా ఏపీపీఎస్సీ ఉన్నతాధికార్లను కలిసి నిరుద్యోగులకు సంభందించి, ప్రభుత్వ విధానాల గురించి వివిధ సమస్యలను విన్నవించడం జరిగిందని చెప్పారు. తన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఉత్తరాంధ్రలో నిరుద్యోగులు గ్రూపు 2తో సహా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఏళ్ల తరబడి ఖాళీగా వున్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరుద్యోగులు ఎండగట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ముందు గ్రూపు గ్రూపు 2తో సహా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపడుతున్నట్టు ప్రకటించి పట్టభద్రుల ఓటర్లను ఆకర్షించే ప్రయత్నిందారని. తీరా ఎన్నికలు ముగిసాక ఆ దిశగా చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపించడం లేదని విమర్శించారు. విద్యుత్ శాఖతో సహా మిగతా శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ల పోస్టులను ఏళ్ల తరబడి భర్తీ చేయకపోవడం మూలంగా నిరుద్యోగులు ఎంత గానో నష్టపోతున్నారని చెప్పారు. రాయలసీమ ప్రాంతం నుంచి పలువురు నిరుద్యోగులు ఆర్టీఐ ద్వారా సేకరించిన సమాచారంతో తనకు లేఖలు రాస్తున్నారని చెప్పారు. ఇంకా జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ కళాశాల లెక్చరర్ల పోస్టులను కూడా ఏళ్ల తరబడి భర్తీ చేయకపోవడం మూలంగా ప్రస్తుతం వున్న సిబ్బందిపై పని భారం అధికం కావడంతో పాటు నాణ్యమైన విద్య అందని పరిస్థితులు నెలకొన్నాయన్నారు.

**జి.ఓ. 275 ఎత్తివేయాలి**

ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో ఏపీపీఎస్సీకి ప్రతిభంధకంగా వున్న ఆర్థిక శాఖ జి.ఓ. 275 తక్షణం ఎత్తివేయాలని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు డిమాండ్ చేశారు. సాధారణంగా ప్రభుత్వ శాఖల్లో మంజూరైన పోస్టులు, ఖాళీల వివరాలను ప్రభుత్వ విభాగాలు ఏపీపీఎస్సీకి నివేదిస్తుంటాయి. సదరు ఖాళీలకు అనుగుణంగా స్వతంత్రంగా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చే స్వేచ్ఛ ఏపీపీఎస్సీకి వుంది. అయితే ప్రభుత్వ విభాగాల్లో మిగులు ఉద్యోగులను సర్దుబాటు చేయడంతో పాటు, ఆర్థిక భారాన్ని నియంత్రించే ఉద్దేశ్యంతో గతంలో ప్రభుత్వం జి.ఓ. 275 తీసుకొచ్చింది. ఈ జీ.ఓ. ప్రకారం ఒక్కసారి మంజూరు అయిన ప్రభుత్వ శాఖల ఉద్యోగాలను భర్తీ చేయాలంటే ఏపీపీఎస్సీ ఆర్థిక శాఖ అనుమతి తప్పకుండా తీసుకోవాలి. ఏళ్ల తరబడి నిరుద్యోగుల సమస్యలపై శ్రద్ధ లేని ప్రభుత్వం ఆర్థిక శాఖ అనుమతుల పేరుతొ దోబూచులాడుతున్నదని చిరంజీవిరావు విమర్శించారు. తాను ఈ సమస్యలను ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్, కార్యదర్శి జే.ప్రదీప్ కుమార్ లతో కూలంకషంగా చర్చించడం జరిగిందని చెప్పారు. ఈ మేరకు చైర్మన్ గౌతమ్ సవాంగ్ ప్రభుత్వ విభాగాల నుంచి వచ్చిన ఇండెంట్, ఖాళీలకు సంభందించి ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్టు చెప్పారని అన్నారు. దీన్ని బట్టి ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో ప్రభుత్వం తరుపున సరైన దిశా నిర్దేశం లేదని, నిరుద్యోగులను ఆదుకోవాలనే శ్రద్ధ కొరవడిందని విమర్శించారు. ఇకనైనా సిఎం జగన్, ఉన్నతాధికార్లు నిరుద్యోగుల సమస్యలపై దృష్టి సారించి, ప్రభుత్వ విభాగాల్లో ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ చిరంజీవిరావు డిమాండ్ చేశారు.

# ఎచ్చెర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి



ఎచ్చెర్ల నియోజకవర్గ ప్రజల పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా రెవిన్యూ అధికారికి కలిశెట్టి వినతిపత్రం అందజేశారు. ఎచెర్ల నియోజవర్గం పరిధిలోని లావేరు, రణస్థలం, జి సిగడం, ఎచెర్ల మండలాల్లో గల సన్న, చిన్న కారు రైతులకు ప్రస్తుత ఏడాది ఖరీఫ్ సీజన్లో సాగు చేసేందుకు అవసరమైన వరి, మొక్కజొన్న విత్తనాలను సబ్సిడీ ధరలపై సరఫరా చేయాలని జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు, పొందూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కలిశెట్టి అప్పలనాయుడు ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారికి వినపత్రాన్ని అందజేశారు. అలాగే ఎచెర్ల ప్రధాన గ్రామం జాతీయ రహదారి నుంచి వయు ఎస్ ఎస్ ఆర్ పురం, భగీరథపురం, ధర్మవరం, పొన్నాడ, కొంగరం, తోట పాలెం గ్రామం వరకు గల ఆర్ అండ్ బి సింగల్ రోడ్డును డబల్ రోడ్డుగా విస్తరించాలని కోరారు.




జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తయిందని. ఈ రాష్ట్రంలో, జిల్లాలో గాని సభలు ర్యాలీలు సమావేశాలు వైసీపీ ఎమ్మెల్యేలు స్పీకర్ రాష్ట్రానికి జిల్లాకి ఏమి సాధించారని పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు కూన రవికుమార్ ప్రశ్నించారు.



శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గ ఇన్చార్జి కలమట వెంకటరమణబాబు ఎన్నారై వింగ్ అధ్వర్యంలో అన్నా క్యాంటీన్ నిర్వహించారు.

## బొబ్బిలిలో చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం



బొబ్బలి నియోజకవర్గంలో మహానాడు వేదికగా గౌరవ జాతీయ పార్టీ అధ్యక్షులు చంద్రబాబు మహిళలకు "మహాశక్తి" లో భాగంగా మేనిఫెస్టోలో వరాల జల్లు కురిపించినందుకు బొబ్బలి హెడ్ క్వార్టర్‌లో గల కోటలో తెలుగు మహిళా మణుల అందరితో కలిసి మన ప్రియతమ నాయకులు చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలుపుతూ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, స్వీట్స్ పంచుకుంటూ ఆనందోత్సవ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ తమ్మినేనిపై 307 కేసు నమోదు చేయాలి: మన్నూర్ అక్బర్



స్పీకర్ తమ్మినేని సీతారామ్ రాజ్యాంగ పదవి లో ఉండి చంద్రబాబు నాయుడు ప్రణాలతో చలగాటం ఆడుతున్నారని చర్యలు తీసుకోవాలని చెన్నూర్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశామని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ తెలిపారు. ఈ సందర్భంగా మన్నూర్ అక్బర్ చెన్నూర్ విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తో కలుపుకుని 14 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా,14 సంవత్సరాలు ప్రతిపక్ష నేతగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులుగా 40 సంవత్సరాలు పైన అను భావం ఉన్న నాయకుని భద్రత తీసేస్తే ఫినిష్ అని మాట్లాడడంతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రణాలకు ఆపద చేసే విదంగా మాట్లాడుతున్నారని చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. స్పీకర్ తమ్మినేని సీతారామ్ దిగజారి మాట్లాడి తన స్థాయిని తనే దిగజార్చుకున్నారని ప్రజలు అసయించుకుంటున్నారని , ప్రజా క్షేత్రం లో నూకలు చెల్లాయని, ఇలాంటి మాటలు ఒకటో తరగతి పిల్లవాడు కూడా మాట్లాడని స్పష్టం చేస్తూ, చట్ట పరమైన చర్యలు తీసుకొని 307 సెక్షన్ కేసు నమోదు చేయలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జాకీరుద్దీన్, మైనారిటీ నాయకులు మంజూరు అహమ్మద్, సుభాన్, చంద్ర పాల్గొన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

చైతన్యరథం

https://www.telugudesam.org/



"బుటకపు మాటలు మాట్లాడుతున్న జగన్ స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్‌లు తగ్గించి 16800 బీసీలకు రాజకీయ అవకాశలని లేకుండా చేశారు

– నిమ్మకాయల చిన్నరాజప్ప, మాజీ మంత్రి

## ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌కు కుప్పం నియోజకర్గంలో అధికారిక హెూదా





తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డా.కంచర్ల శ్రీకాంత్, తన లోకల్ ప్రొటోకాల్ కోసం కుప్పం నియోజకవర్గాన్ని ఎంచుకున్నారు. ఈ మేరకు మే 19వ తేది రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరి రేవు ముత్యాల రాజు ఆదేశాలు వెలువరించారు. దీనికి సంబంధించిన లెటర్ డా.కంచర్ల శ్రీకాంత్‌కి అందిందించారు. గత ఏప్రిల్ నెలలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డా.కంచర్ల శ్రీకాంత్ కు తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. ఇప్పుడు డా.కంచర్ల శ్రీకాంత్‌కు లోకల్ ప్రొటోకాల్ రావడం వల్ల, నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యక్రమాలు అన్నిటిలో పాల్గొనే అవకాశం పెరగడంతో పాటు, కుప్పం మున్సిపాలిటీ ఎక్స్ అఫీషియో మెంబర్ గా మున్సిపల్ సమావేశాల్లో కూడా పాల్గొనే అవకాశం దక్కింది. కుప్పం నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు తనకి దక్కిన గొప్ప అవకాశం అని, ఈ అధికారిక హెూదా ను ఉపయోగించి, కుప్పం ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని డా.కంచర్ల శ్రీకాంత్ తెలిపారు.

## చంద్రబాబు పాలన కోసం రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారు: గొల్లపల్లి



రాజోలులో చంద్రబాబు పరిపాలన కోసం రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని మాజీమంత్రి గొల్లపల్లి అన్నారు. తాటిపాక గ్రామంలో శెట్టిబలిజ రామాలయం వద్ద వందమంది పేద మహిళలకు వంద చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలు అంతా చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ మహానాడు లో చంద్రబాబు మొదటి విడతగా మహిళలకు, యువతకు, రైతులకు ఒక అద్భుతమైన ప్రజా రంజక మేనిఫెస్టోను విడుదల చేశారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమ్మకు వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది చదువుకుంటే అంతమంది పిల్లలకు సంవత్సరానికి పదిహేను వేల రూపాయల చొప్పున తల్లులు ఖాతాలో జమ చేస్తారని, మహిళలకు జిల్లా వ్యాప్తంగా ఆర్ టి సి బస్సులో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తారని, రైతులకు సంవత్సరానికి అన్నదాత పథకం ద్వారా ఇరవై వేలరూపాయలు రైతుల ఖాతాల్లో వేస్తారని, పలు అంశాలపై సమావేశాలు ఏర్పాటు చేసి మేనిఫెస్టో పై అవగాహన కల్పిస్తామని మాజీమంత్రి గొల్లపల్లి అన్నారు.

## లోకేష్ సహకారంతో నూర్ మస్జిద్ నిర్మాణానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం



నూర్ కమిటీ అధ్యక్షులు షేక్ మొహమ్మద్ అలీ, షేక్ చిన నాగుల్,షేక్ ఖాసిం, షేక్ వలి, షేక్ హజరత్ అలీ, షేక్ మొహమ్మద్ జానీ, షేక్ గౌస్ బాషా, షేక్ ఖాదరీ, షేక్ అజీమ్, షేక్ నజీర్ బాషా లకు టీడీపీ మైనారిటీ నాయకులు టిడిపి జాతీయ ప్రధాన కర్యాదర్శి నారా లోకేష పంపిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మసీదు నిర్మాణానికి సాయం అందించాలని మసీదు కమిటీ సభ్యులు నారా లోకేష్‌ను కోరడంతో స్పందించిన ఆయన నగదు ను స్థానిక నాయకుల ద్వారా మసీదుకు అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసినందుకు నూర్ మసీదు కమిటీ సభ్యులు, ముస్లీం పెద్దలు, మసీదు ముతవల్లి లు నారా లోకేష్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. అర్జీ ఇచ్చిన వెంటనే నారా లోకేష్ స్పందించి, నేడు స్లాబు నిర్మాణం జరుగుతున్న వేళ ఆర్థిక సహాయం అందజేయడం సంతోషకర విషయమన్నారు.

## మహాశక్తి పథకంతో మహిళల అందరూ స్వర్ణయుగం చూడబోతున్నారు



ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా మహానాడులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు తొలి మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా ధర్మవరం తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ సంక్షేమానికి పేటెంట్ తెలుగుదేశంపార్టీ అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సంక్షేమ పథకాల సృష్టికర్త ఎన్టీఆరేనని టిడిపి నాయకులు అన్నారు. ఆ వారసత్వాన్ని పునికిపుచ్చుకొని రాష్ట్రంలో మరొకసారి సంక్షేమ పథకాల స్వర్ణ యుగం తేబోతున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మహానాడులో భవిష్యత్తుకు గ్యారెంటీ అనే ఒక నినాదంతో మహాశక్తి, అమ్మకువందనం, దీపం పథకాలన్నింటినీ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో ద్వారా అమలు చేస్తామని చంద్రబాబు నాయుడు ప్రకటించడం సంతోషదాయకమని అన్నారు.

చంద్రబాబు మేనిఫెస్టోలోని పథకాలు మహిళలకు, యువతకు, రైతులకు, బిసిలకు భరోసా ఇచ్చేలా ఉన్నాయని హర్షం వ్యక్తం చేస్తూ పోలవరం మండలం, ఎల్ఎన్‌డి పెట గ్రామంలో మహిళలు చంద్రబాబు నాయుడు ఫోటోకు పాలాభిషేకం చేశారు.



## చేజర్ల హరినాథ్‌కు ఘన నివాళి: కన్నా



పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలోని నకిరేకల్ మండలంలోని కుంకలగుంట గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురై మరణించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు "చేజర్ల హరినాథ్ బాబు" చిత్రపటానికి మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కన్నా లక్ష్మీనారాయణ పూలమాల వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాగోతు శౌరయ్య, కనుమూరి బాజీ చౌదరి, రాజుపాలెం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పూజల వెంకట కోటయ్య, సత్తెనపల్లి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ముక్కుపాటి రామచంద్రయ్య, రాజుపాలెం మాజీ ఎంపీపీ నర్రా బాబురావు, రాజుపాలెం మండల అధ్యక్షులు పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

## మేనిఫెస్టోతో వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు



రాజమహేంద్రవరంలో జరిగిన మహానాడు బహిరంగ సభలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించిన మొదటి విడత మేనిఫెస్టో తో వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరు పవర్ పేటలోని టిడిపి కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. మహిళలు, యువత, రైతులకు పెద్దపీట వేసిన పథకాలు చూసి వణుకు ప్రారంభమైన వైసీపీ మంత్రులు పిచ్చెక్కినట్లు మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు.

## మేనిఫెస్టోలో అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా ఉందని హర్షం



ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు నియోజకవర్గం తిరువూరు పట్టణంలోని 13వ వార్డు నందు తెలుగుదేశం పార్టీ పేదల కోసం రాజమండ్రి మహానాడు మేనిఫెస్టోలో అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా ఉందని హర్షం వ్యక్తం చేస్తూ 13వ వార్డు తెలుగు మహిళా సంఘాల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు గౌరవ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తిరువూరు మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి నల్లగట్ల స్వామి దాసుగారు పాల్గొని తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో గురించి కులం కుశంగా అవగాహన చేశారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

"తెలుగుదేశం ఏదైనా మంచి కార్యక్రమం చేస్తే వైసీపీ నేతలు పిచ్చికుక్కల్లా బయటికివచ్చి మొరుగుతారు. తప్పుడు సర్టిఫికెట్లతో స్పీకర్ స్థానంలో కూర్చున్న తమ్మినేని రాజీనామా చేయకుండా పిచ్చి మాటలు మాట్లాడుతున్నాడు." - దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి



# వైసీపీ నేతలకు పిచ్చెక్కింది

ప్రజలందరికీ ఉపయోగపడేలా చేసిన తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో చూసిన తర్వాత వైసీపీ నాయకులకు పిచ్చెక్కిందని. అందుకే టిడిపి ఏదైనా మంచి కార్యక్రమం చేస్తే పిచ్చికుక్కల్లా బయటికివచ్చి మొరుగుతున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. టిడిపి మేనిఫెస్టోలో మహిళలకు అధిక ప్రాధాన్యం ఇచ్చినందుకు హర్షం వ్యక్తం చేస్తూ రెడ్డిగూడెం మండల కేంద్రంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మండల పార్టీ నేతలతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఉమా మాట్లాడుతూ గుడివాడ గుట్కా రెండుసార్లు మా పార్టీ తరపున బిఫామ్ తీసుకున్నాడని. ఇప్పుడు పిచ్చికుక్కలా బట్టలు చింపుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. వివేకానంద రెడ్డి హత్య జగన్మోహన్ రెడ్డికి ముందే తెలుసని సిబిఐ న్యాయస్థానానికి చెప్పిందని. తాడేపల్లి కొంప, తోడుదొంగలు ఇద్దరి పేర్లు సిబిఐలో పేర్లు వచ్చాయని. రంకులు బొంకులు దాగడం లేదని. జగన్ ఇక్కడ సిబిఐని తిడుతూ ఢిల్లీ వెళ్లి సాష్టాంగ నమస్కారాలు చేస్తున్నాడన్నారు. ప్రధానమంత్రి జగన్ మొహం చూడడని.



కలియుగ భస్మాసురుడు జగన్మోహన్ రెడ్డి తన చేయి తన నెత్తి మీద పెట్టుకుంటున్నాడన్నారు. ఎమ్మెల్యే సాగర్ నీళ్లు తెచ్చాడా? ఇంతవరకు సార్వా డబ్బులు రాలేదు.. దాళ్వాకు నీళ్ల ఇవ్వలేకపోయాడు అన్ని పులిహోర కబుర్లు చెబుతున్నాడు! అని అన్నారు.



## ఆలపాటి ఆర్థికసాయం

తూములూరుకి చెందిన ఆత్మకూరు వెంకటేశ్వర్లుకి కొన్నాళ్ళ క్రితం కాలికి గాయమైంది. షుగర్ వ్యాధి వలన గాయం మరింత తీవ్రమై కాలు తీసివేయటం జరిగింది. వికలాంగుల పింఛన్ కోసం ఎన్నిసార్లు అధికారుల చుట్టూ తిరిగిన ప్రయోజనం లేదు. దీంతో ఆలపాటి రాజేంద్రప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన ప్రతి నెల 1వ తారీకున రూ.1500 పింఛన్ ఇస్తానని హామీ ఇచ్చారు. అన్న మాట ప్రకారం నేడు వెంకటేశ్వర్లుకి పింఛన్‌ను అందజేశారు.



టిడిపి హయాంలో వృద్ధాప్య పింఛన్ తీసుకుంటున్న కొల్లిపర మండలం దావులూరు గ్రామానికి చెందిన కోట శివన్నారాయణకి వైసీపీ వచ్చాక అన్ని అర్హతలు కల్గి ఉన్నా పింఛన్. రేషన్‌కార్డు తీసేశారు. సమస్యను ఆలపాటి రాజా దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన ప్రతి నెల 1వ తారీకున రూ.2000 పింఛన్ ఇస్తానని హామీ ఇచ్చారు. అన్న మాట ప్రకారం నేడు వెంకటేశ్వర్లుకి పింఛన్‌ను స్థానిక నేతల ద్వారా అందజేశారు.

# హామీలను గాలికొదిలేసిన వైసిపి

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని మరిచిపోయి ప్రజా విధ్వంసకర విధానాలతో ముందుకెళ్తుడని. ప్రతి ఏడాది జనవరి మొదటి వారంలో నోటిఫికేషన్ విడుదల చేస్తామని అనేకసార్లు హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ఆ హామీలను గాలికొదిలేశారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ఎద్దేవా చేశారు. సెంట్రల్ నియోజకవర్గంలోని 59వ డివిజన్ సింగ్‌నగర్ లూనా సెంటర్ నుంచి ఇదేమి - ఖర్మ మన డివిజన్ కార్యక్రమం బుధవారం నిర్వహించగా ముఖ్య అతిథిగా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్రగా ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు అండగా ఉండేలా తెలుగుదేశం పార్టీ హయాంలో ఇచ్చిన రూ.3000 నిరుద్యోగ భృతిని కూడా రద్దు చేసినటువంటి ప్రభుత్వం ఈ వైసీపీ ప్రభుత్వం అని దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వ విధానాలతో ఆంధ్రప్రదేశ్ లో 4 రోజులకు ఒక నిరుద్యోగి ఆత్మహత్య చేసుకుంటున్నారని. ప్రతి ఎనిమిది గంటలకు ఒక మహిళ లైంగిక దాడికి గురవుతుందని. తిరిగి రామరాజ్యం వచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా వెలసిల్లాలంటే చంద్రన్న రాజ్యం రావాలని ప్రజలందరూ ఆకాంక్షిస్తున్నారని, మరలా



తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర సరుకుల ధరలు అదుపులోకి తెచ్చి ప్రజలపై భారాన్ని తగ్గిస్తామని తెలియజేశారు. టిడిపి నేత బాలసుబ్రహ్మణ్యం జన్మదినోత్సవం సందర్భంగా కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, డివిజన్ పార్టీ అధ్యక్షులు బంగారు నాయుడు, సెంట్రల్ నియోజకవర్గ మహిళా ఉపాధ్యక్షురాలు ఫర్విన్, చివి ఉమామహేశ్వరరావు, మరక శ్రీనివాసరావు, కార్యం శెట్టి లోర్ది రాజు, గౌసియ,మహేష్ ,డోల జనార్ధన్, కొడాలి వంశీ,బాలు,సాంబిరెడ్డి, తంగిరాల విజయ్, నిర్మల, విజయలక్ష్మి,దుర్గారావు, నిర్మల,మోషే, శ్రీహరి, ఉషాకుమార్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నవవధువుకు ఆలపాటి పెళ్లికానుక

పార్టీలకు అతీతంగా తెనాలి నియోజకవర్గంలోని నూతనంగా పెళ్లి చేసుకోబోతున్న వధువులకు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మంగళ సూత్రము లేదా ఉంగరాన్ని పెళ్లి కానుకగా అందజేస్తున్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఆడబిడ్డతన తోబుట్టువుగా, ఆడపడుచుగా, వారికి పెద్దన్నగా మరియు కుటుంబ పెద్దగా అండగా పెళ్లి కానుకలు బహూకరిస్తు ఆలపాటి రాజేంద్ర తన దాతృత్వాన్ని తెలియజేస్తున్నారు.



## తమ్మినేనిని బర్తరఫ్ చేయాలి : గోనుగుంట్ల

టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబుపై స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలు క్షమించరానివని, వెంటనే ఆయన్ని బర్తరఫ్ చేయాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. నరసరావుపేటలోని మల్లమ్మ సెంటర్ వద్ద స్పీకర్ తమ్మినేని సీతారాం దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు పూదోట సునీల్ తదితర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోనుగుంట్ల మాట్లాడుతూ ఈ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి అరాచకాలు, దౌర్జన్యాలు, కూల్చటాలు, ప్రజలు నడిచే రహదారులపై కూడా గోడలు కట్టి, నడవనీయకుండా చేసిన ఎన్నో సంఘటనలు ప్రజలు చూశారన్నారు.



సిరిపురం గ్రామ సీతారామస్వామి భక్త బృందం. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కొనసాగుతున్న అన్నా క్యాంటీన్

జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో జగ్గయ్యపేటలో 332 రోజులుగా అన్నా క్యాంటీన్ నడుస్తోంది. దానిలో భాగంగా గురువారం 711 మంది కడుపునిండా భోజనం చేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



> పేదల ద్రోహి జగన్, పేదల పెన్నిధి చంద్రన్న అనే విషయాన్ని ప్రజలు గమనించారని రాబోయే రోజుల్లో వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారు.
>
> – మన్నవమోహన కృష్ణ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి

## సత్తెనపల్లి నియోజకవర్గంలో పర్యటించిన కన్నా





పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం ముప్పాళ్ల మండలం దమ్మాలపాడు గ్రామంలోని "శ్రీ లలితాంబ పరమేశ్వరి" దేవాలయంలో "ధ్వజస్తభం", "శ్రీ విఘ్నేశ్వర స్వామి" "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి" వార్ల పున ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నా మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ నాయకులు కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అనంతరం రాజుపాలెం మండలం బలిజేపల్లి, ఉప్పలపాడు గ్రామాలలో ఇటీవల జరిగిన మహానాడులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు, మహిళలకు, యువకులకు మద్దతుగా మేనిఫెస్టోను విడుదల చేసిన సందర్భంగా వారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అలాగే కోట నెమలిపురి గ్రామంలో మాజీ మంత్రి కోడెల శివప్రసాద్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు, రాజుపాలెం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పూజల వెంకట కోటయ్య, సత్తెనపల్లి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ముక్కుపాటి రామచంద్రయ్య, రాజుపాలెం మాజీ ఎంపీపీ నర్రా బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## మిని మేనిఫెస్టోతో అధికార పార్టీకి చెమటలు పడుతున్నాయి: పాశీం



మహానాడు వేదికగా రాష్ట్ర ప్రజలకు వరాల రూపంలో జాతీయ అధ్యక్షులు విడుదల చేసిన మిని మేనిఫెస్టో పై, మాజీ శాసన సభ్యులు, పాశిం సునీల్ కుమార్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి మేనిఫెస్టో చూసి అధికార ప్రభుత్వ మంత్రులకు మత భ్రమించినట్టుంది అన్నారు. ఇది చూసి ఒక్కో మంత్రి ఏవేవో మాట్లాడుతున్నారని సునీల్ కుమార్ ఆరోపించారు. మా నాయకుడు విజన్ కలిగిన నాయకుడు అంతలా మ్యానిఫెస్టో తయారు చేసారంటే దానికి సరిపడా అవకాశాలను ఎతుకునే ఈ మ్యానిఫెస్టో రెడీ చేశారన్నారు. మీ లాగ మ్యానిఫెస్టో లో ఒకటి అమలుచేసేటపుడు మరొకటి చెప్పారన్నారు.

## బీసీలకు రాజ్యాధికారం కల్పించిన నాయకుడు చంద్రన్న: నసీర్

మహానాడు వేదికగా టీడీపీ విడుదల చేసిన మొదటి విడత మేనిఫెస్టోను చూసి వైసీపీ నేతలకు ఏం చేయాలో పాలుపోక మీడియా ముందుకు వచ్చి ఇష్టమొచ్చినట్లు అవాకులు చవాకులు పేలుతున్నారని, ఇది జస్ట్ టీజర్ మాత్రమేనని అసలు సినిమా ముందు ఉందని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మహ్మద్ నసీర్ అహ్మద్ వ్యాఖ్యానించారు. టీడీపీ విడుదల చేసిన మేనిఫేస్టోపై హర్షం వ్యక్తం చేస్తూ గుంటూరులో బీసీసెల్ అధ్యక్షుడు మారసు మురళి ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో నసీర్ అహ్మద్ పాల్గొన్నారు. అనంతరం ఎన్టీఆర్, జ్యోతిరావుపూలే విగ్రహాలకు



పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం నసీర్ మాట్లాడుతూ భవిష్యత్తులో బీసీలకు రక్షణ కల్పిస్తూ ప్రత్యేక చట్టం తీసుకొస్తామని హామీ ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు.

## ఇంకెతకాలం ఈ ఆవుకథలనే వల్లే వేస్తారు జగన్? : మన్నవ

తన దోపిడీ లక్షణాన్ని ఎదుటి వారికి అంటగట్టడం ముఖ్యమంత్రి జగన్‌కి వెన్నతో పెట్టిన విద్య అని, దేశంలోనే రిచెస్ట్ సీఎంగా ఉన్న వ్యక్తి... తనకు తాను ఓ పేదవాడిగా అభివర్ణించుకుంటూ ప్రజల్ని మాయ చేయడంలో పీహెచ్‌డీ చేశారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ మండిపడ్డారు. కన్ను అర్పకుండా అబద్ధాలు చెప్పడంలో జగన్‌రెడ్డిని మించిన వ్యక్తులు ఈ దేశంలోనే మరోకరు లేరని, చెప్పిన అబద్ధాలనే పదేపదే చెప్పడం, సంక్షేమం పేరుతో పది రూపాయాలు ఇచ్చి వంద రూపాయాలు దోచుకోవడం వంటి నక్కజిత్తుల తెలివితేటలు ఇంకెవరికి సాధ్యం కావన్నారు. తాజాగా రైతు భరోసా నిధుల విడుదల సందర్భంగా జరిగిన బహిరంగ సభలో మరోసారి తనదైన శైలిలో అబద్ధాలు వల్లే వేశారు." పేదలు, పెత్తందారుల మధ్య యుద్ధం జరుగుతోంది. ఎల్లో మీడియాకు ప్రభుత్వం చేస్తున్న మంచికనబడటం లేదు. ఇవాళ రాష్ట్రంలో పేదలపై యుద్ధం జరుగుతోందని, ప్రజల దీవెనలు, దేవుడి దయనే మీ బిడ్డ నమ్ముకున్నాడు." అంటూ తనకు



అలవాటైన ఆవుకథనే మరోసారి వినిపించారని ధ్వజమెత్తారు. పదే పదే జగన్‌రెడ్డి చెబుతున్న అబద్ధాలు, అసత్యాలను ఖండింస్తూ మన్నవ మోహనకృష్ణ పత్రికా ప్రకటన విడుదల చేశారు. పేదల ద్రోహి జగన్ అని, పేదల పెన్నిది చంద్రన్న అనే విషయాన్ని ప్రజలు గమనించారని రాబోయే రోజుల్లో వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని మన్నవమోహన కృష్ణ వ్యాఖ్యానించారు.



టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని డా॥ వి.ఎం. థామస్ ఉండవల్లిలో కలిశారు. తనను జిడి నెల్లూరు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జిగా నియమించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

### నారా లోకేష్ సహకారంతో త్రాగునీటి సరఫరా

తాడేపల్లి మండలం, వడ్డేశ్వరం గ్రామం లోని రాధారంగా నగర్ నివాసితులకు తాగునీటి



సరఫరాకు అంతరాయం ఏర్పడటంతో పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తేదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెంటనే స్పందించారు. జలధార పేరుతో మంచినీటి ట్యాంకర్‌ను పంపించి తాగునీటిని సరఫరా చేయించారు. వాటర్ ట్యాంకర్లను పంపి తాగునీటిని సరఫరా చేసిన నారా లోకేష్‌కు రాధారంగా నగర్ నివాసితులు ధన్యవాదములు తెలిపారు.

### టీడీపీ మేనిఫెస్టోతో.. వైసీపీలో ముసలం మొదలైంది: వర్ల కుమార్ రాజా

చంద్రబాబు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ మేనిఫెస్టో చూసి వైసీపీ నేతలకు వారి ఓటమి కళ్ల ముందు కనిపిస్తోంది. అందుకే రోజుకో కొత్త



బిచ్చగాడు రోడ్డుపైకి వచ్చి పిచ్చిపిచ్చి ప్రేలాపనలకు పోతున్నారని పామర్రులో విలేకరుల సమావేశంలో పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇందార్జ్ వర్ల కుమార్ రాజా అరోపించారు. బడుగు బలహీన వర్గాలంటే చంద్రబాబుకు ఉన్న ప్రేమ, వాత్సల్యం ఏపాటిదో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పండుగ అయినటువంటి మహానాడు వేదికగా భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో ప్రకటించిన మేనిఫెస్టో చూస్తేనే అర్థమవుతుంది. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబుకు క్షీరాభషేకాలు చేస్తూ తమ అభిమానాన్ని, కృతజ్ఞతను చాటుకుంటున్నారు అని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ప్రజాప్రతినిధి అని కూడా మరిచి నడి రోడ్డుపై వీధి రౌడీలా వ్యవహరిస్తున్నారని అన్నారు. చంద్రబాబు హయాంలో గ్రామాల్లో రెండు సెంట్లు, పట్టణాల్లో టిడ్కో ఇళ్లు నిర్మించి పేదలకు అండగా నిలిచాడు. జగన్ రెడ్డి సెంటు పట్టా పేరుతో ప్రజల్ని మోసం చేస్తున్నాడు. మోసాన్ని ప్రశ్నిస్తే.. పాతేస్తా అంటూ ఎమ్మెల్యే బెదిరించడం సిగ్గుచేటన్నారు. పేదల పక్షాన నిలిస్తే పాతేస్తారా? ఇదేనా ఎమ్మెల్యే సంస్కారం? ఇదేనా ప్రజాప్రతినిధిగా వ్యవహరించే తీరు? అని ప్రశ్నించారు. హత్యా రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ వైసిపి ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు.

## చంద్రబాబు మేనిఫెస్టోలో రైతులకు పెద్దపీఠం

పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశానుసారం గురజాల నియోజకవర్గం దాచేపల్లి మండలం తెలుగు రైతు ఆధ్వర్యంలో చంద్రబాబు మేనిఫెస్టోలో రైతులకు పెద్దపీఠం వేశారన్నారు. తెలుగుదేశం పార్టీ 2024 అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నదాత పథకం కింద ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి రైతుకు ఏడాదికి 20,000/-రూపాయలు ఆర్థిక సాయం అందించటం జరుగుతుంది. ఈ సందర్భంగా గురజాల నియోజకవర్గ దాచేపల్లి పట్టణం, నారాయణపురం, తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి, రైతులు సంబరాలు చేసుకుని స్వీట్లు పంచుకున్నారు.



రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/



నిరంకుశ పాలనలో ప్రశ్నించిన వారందరిని పొట్టన బెట్టుకొని వందల మంది కుటుంబాలు వీధిన పడడానికి కారకుడైన ఈ జగన్‌కి పరిపాలించే అర్హతలేదు

- గొల్ల నరసింహయాదవ్, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు

## చంద్రబాబును టచ్ చేయగలరా ? టీడీపీ శక్తి ఏమిటో తెలుసా..?



చిత్తూరు జిల్లా, చంద్రగిరి నియోజకవర్గంలో సెక్యూరిటీని తొలగిస్తే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఫినిష్ చేస్తానని స్పీకర్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి హేమంబరధర రావు అన్నారు. మహానాడు వేదికగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో ప్రకటించడంతో చంద్రగిరిలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హేమంబరధర్ రావు మాట్లాడుతూ సెక్యూరిటీని తొలగిస్తే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఫినిష్ చేస్తానని స్పీకర్ మాట్లాడడం శోచనీయమన్నారు. స్పీకర్ స్థానంలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన ఖండించారు. ఆయనను టచ్ చేయగలరా...? టీడీపీ శక్తి ఏమిటో తెలుసా..? అని ప్రశ్నించారు.



తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అభివృద్ధిలో భాగంగా నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో అప్పటి పంచాయతీరాజ్ శాఖ లోకేష్ బాబుతో స్థానిక శాసన సభ్యునిగా గొల్లపల్లి రిజర్వాయర్ నుండి పెనుకొండ పట్టణానికి తాగునీటి కోసం ఐదు కోట్ల నిధులను మంజూరు చేయించి పెనుకొండ పట్టణ ప్రజలకు నీరు అందించిన ఘనత మా తెలుగుదేశం పార్టీదే అంటూ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జి బి.కె పార్థసారథి సెల్ఫీ చాలెంజ్ విసిరారు.

## మీ భవిష్యత్తుకు నేను గ్యారెంటీ అని భరోసా కల్పించిన చంద్రబాబు



తెలుగుదేశం జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు 2024 ఎన్నికల మేనిఫెస్టో భాగంగా మహానాడు వేదికపై ప్రకటించిన మేనిఫెస్టోలో ఆంధ్రప్రదేశ్ లోని మహిళలకు ఆడబిడ్డ నిధి తల్లికి వందనం దీపం ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు, ప్రతి నిరుద్యోగికి యువగళం నిధి కింద నెలకు 3000 రూపాయలు ప్రకటించడం హర్షణీయమని తిరుపతి నియోజకవర్గం ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో తిరుపతి కపీలతీర్థం వద్ద ఉన్న పార్టీ ఆఫీసు నందు తెలుగుదేశం జాతీయ పార్టీ అధ్యక్షులు చంద్రబాబు చిత్రపటానికి పాలాభి షేకం చేశారు. ఈ కార్యక్రమం లో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్లనరసింహయాదవ్ పాల్గొని అనంతరం మీడియా పత్రికల సమావేశంలో మాట్లాడుతూ మీ భవిష్యత్తుకు నేనుగ్యారెంటీ అని రాష్ట్రప్రజలకు భరోసా కల్పించిన చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలియచేశారు. మహాశక్తి, పూర్ టు రిచ్, యువగళం, ఇంటింటికి నీరు, బిసిలకు రక్షణ ,అన్నదాతకు 20,000రూ! ఆర్థిక భరోసా,వంటి పథకాలను ప్రకటించడం ప్రజలకు మరింత చేరువగా సంక్షేమ పాలనకు నాంది పలకడం హర్షించ తగినదని కొనియాడారు ఈ నాలుగేళ్ళ నిరంకుశ పాలనలో ప్రశ్నించిన వారందరిని పొట్టన బెట్టుకొని వందల మంది కుటుంబాలు వీధిన పడడానికి కారకుడైన ఈ జగన్ రెడ్డికి పరిపాలించే అర్హతలేదని దుయ్యబడుతూ వెంటనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. ఒకవైపు మీడియా మీద కక్ష సాధింపులు, మరోవైపు సోషల్ మీడియాపై దాడిచేయిండం లాంటి విద్వేష పూరిత చర్యలకు ఉసిగొల్పి భావస్వేచ్ఛకు,అంతరాయం కలిగించే వైసిపి ప్రభుత్వ ధోరణి పరాకాష్టకు చేరిందని ఆవేదనవ్యక్తపరిచారు ఈకార్యక్రమంలో పార్టీనాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలో చంద్రబాబు మహానాడులో విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోపై అనందం వ్యక్తం చేస్తు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన తెలుగు మహిళలు



శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలో చంద్రబాబు మహానాడులో విడుదల చేసిన ఎన్నికల మ్యానుఫెస్టో పై అనందం వ్యక్తం చేస్తు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన తెలుగు మహిళలు



కర్నూలు జిల్లాలో ముఖ్యమంత్రి జగన్ పర్యటన ఉండటంతో హై కోర్టు బెంచ్ కొరకు డిమాండ్ చేస్తూ, కలెక్టరేట్ దగ్గర ఉన్న మహాత్మ గాంధీ విగ్రహం నందు గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ లీగల్ సెల్ నాయకులు, టీడీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



నియోజకవర్గం లోని పెండ్లి మర్రి మండల నాయకులతో త్వరలో నియోజకవర్గంలోకి ప్రవేశం కానున్న నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర చెన్నూరు మండలంలో నేషనల్ హైవే కడప - కర్నూల్ జాతీయ రహదారి పై చెన్నూరు వద్ద షుగర్ ఫ్యాక్టరీ క్రాస్ వద్ద మీదుగా ప్రవేశించనున్నరని టిడిపి నాయకులు పుత్తా నరసింహ రెడ్డి తెలిపారు.

## ధర్మవరంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



ఎన్టీఆర్ జయంతి సందర్భంగా తెలుగు ప్రజలకు అండగా ఉండేందుకు చంద్రబాబు మహానాడు మేనిఫెస్టో భవిష్యత్తుకు గ్యారెంటీ లాంటి పథకాలను విడుదల చేసిన సందర్భంగా ధర్మవరంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీకి అఖండమైన విజయాన్ని అందించే విధంగా మేనిఫెస్టో వుందని అన్నారు.

## వైసీపీలో ఆఖరికి దేవుడి మాన్య భూములకు కూడా రక్షణ లేకుండా పోయింది: సవితమ్మ



శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం బూదిలి గ్రామంలోని పొలంలో సర్వే నెంబర్ 531 లో కోటిలింగేశ్వర స్వామి ఆలయమాన్యం భూమి 4 ఎకరాల 9 సెంట్లు వైసిపి నాయకులు కబ్జాకు ప్రయత్నించారని. కబ్జాకు ప్రయత్నిస్తున్న భూములను పరిశీలించారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ నిమ్మల క్రిష్టప్ప తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ ఆరోపించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం యొక్క అభివృద్ధిని మరచి వైసీపీ నాయకులు భూ కబ్జాలకు పాల్పడుతున్నారని వైసిపి నాయకులకు ఇదే ఆఖరి చాన్స్ అని స్థానిక ఎమ్మెల్యే శంకర్ నారాయణ, అతని సోదరులు అండదండలతో వైసీపీ నాయకుల భూ కబ్జాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని గోరంట్ల మండలంలోని బూదిలి గ్రామంలో ధరణి నాగప్ప భార్య బసమ్మ 1943లో భూమిని కొనుగోలు చేశారు. ఆమెకు సంతానం లేకపోవడంతో ఆమెకు చెందిన 4 ఎకరాల 84 సెంట్లు భూములను కోటిలింగేశ్వర స్వామి దేవాలయం ధూప దీప నైవేద్యం కోసం 1950 సంవత్సరంలో వీలునామ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించింది. ఇందులో 75 సెంట్ల భూమి 2015 విద్యుత్ సబ్ స్టేషన్ కు ఇవ్వగా మిగిలిన భూమి విలువ సుమారు 5 కోట్ల పైనే విలువ ఉంది .ఈ భూమిపై కన్నేసిన శంకర నారాయణ బినామీలు స్థానిక వైసిపి నాయకులు ప్రభుత్వ పెద్దల అండ దండలతో కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని పొలంలో బండరాళ్లు పాతి ఆక్రమించేందుకు ప్రయత్నం చేయడం దుర్మార్గమని వెంటనే ఈ వైసీపీ నాయకులు ఆగడాలు రెవెన్యూ అధికారులు ఆపాలని లేని పక్షములో పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని హెచ్చరించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ నిమ్మల క్రిష్టప్ప, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ టీడీపీ నాయకులు కార్యకర్తలు, కోటి లింగేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

టీడీపీ ప్రభుత్వ హయాంలో చేనేత కార్మికులకు కొన్ని కోట్లు రుణమాఫీ చేశాం. సిల్క్ సబ్సిడీతో పాటు ముడి సరుకులను కూడా రాయితీగా అందించాం. రాబోయే చంద్రన్న ప్రభుత్వం చేనేత కార్మికులకు అండగా ఉంటుంది.
- నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి



# అన్ని వర్గాలకు న్యాయం చేసేదే టిడిపి మేనిఫెస్టో

మహానాడు ఊహించిన దానికంటే చాలా విజయవంతం అయిందని. దీనికి సహకరించిన వేపాడ మండలం టీడీపీ నాయకులు. కార్యకర్తలు అందరికీ కృతజ్ఞతలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ అన్నారు. గురువారం వేపాడ మండలం, నల్లబిల్లి గ్రామంలో వేపాడ మండలం టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, మండల టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోళ్ల రాంప్రసాద్ మాట్లాడుతూ.. మహానాడు వేదికగా మహిళలకు మహాశక్తి లో భాగంగా మినీ మేనిఫెస్టో ప్రజల్లో సంచలనం కలిగించిందని, వైసీపీ నాయకుల్లో గుబులు రేగుతోందని అన్నారు. రాష్ట్ర ప్రజలు ఏమి కోరుకుంటున్నారో. మేధోమథనం జరిగిన తరువాతే చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో ను విడుదల చేశారని తెలిపారు. గత నాలుగేళ్లలో రాష్ట్రంలో విధ్వంసపాలన జరుగుతోందన్నారు. అమ్మఒడి ఎంత మంది ఉన్న ఇస్తామని చెప్పి, ఇప్పుడు ఒక్కరికే



ఇస్తున్నారని విమర్శించారు. అదేవిధంగా గతంలో దీపము పథకం తెచ్చిన ఘనత చంద్రబాబుదే అని. ఇప్పుడు ప్రతి ఏటా మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తామని అన్నారని అన్నారు. 20 లక్షల ఉద్యోగాలు నిరుద్యోగులకు వరమన్నారు. బీసీలకు ఒక రక్షణ చట్టం. ఇంటింటికి మంచి నీరు కుళాయి చాలా మంచి పథకాలు అని ఆయన చెప్పుకొచ్చారు. నాలుగేళ్ల పాలనలో చేసింది అంతా అరాచకం తప్పా అభివృద్ధి లేదన్నారు. ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా తెలుగుదేశం పార్టీ అధికారం వస్తాదని ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేపాడ మండలం టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, మండల టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, కొత్తవలస మండలం టీడీపీ సీనియర్ నాయకులూ లాలం అర్జునరావు, టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షురాలు మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, కొత్తవలస మండలం టీడీపీ సీనియర్ నాయకులు లాలం అర్జునరావు, పొట్నూరు వెంకట రత్నాజీ, సోంపురం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్రుపోటు రాము, గొర్రుపోటు ప్రసాద్, వీలుపర్తి గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు గోకాడ అచ్చెన్నాయుడు (మద్దాలు), వీలుపర్తి మిల్క్ సొసైటీ ప్రెసిడెంట్ గోకాడ నాగభూషణం, వేపాడ మండలంలోని వివిధ హెూదాలలో ఉన్న అనుబంధ కమిటీ నాయకులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, టీడీపీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత మరియు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు ప్రయోజనం చేసేలా తెదేపా మేనిఫెస్టో: నెలవల



మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టోతో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం ప్రారంభమైంది అని సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. సూళ్లూరుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. టిడిపి మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా ఉందని తెలిపారు. ఎలాంటి నిబంధనలు లేకుండా ప్రజలకు మేలు చేసే విధంగా మేనిఫెస్టో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, చిట్టేటి పెరుమాళ్లు, మాధవనాయుడు, మునిరాజ, ఏజి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏం అభివృద్ధి చేశారని వైసీపీ విజయోత్సవ ర్యాలీ



అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలో నాలుగేళ్లుగా ఎటువంటి అభివృద్ధి చేయకుండా వైసీపీ నాలుగేళ్ల పాలనపై విజయోత్సవ ర్యాలీలు చేయడంపై అవనిగడ్డ తెలుగుదేశం పార్టీ నేతలు మండిపడ్డారు. గురువారం అవనిగడ్డ టీడీపీ కార్యాలయంలో నేతలు సమావేశం నిర్వహించారు. అధికారం చేపట్టిన నాటి నుండి నేటివరకు అవనిగడ్డ నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి చేశారో బహిరంగంగా తెలపాలని డిమాండ్ చేశారు. నాలుగేళ్లలో ఏదైనా అభివృద్ధి జరిగింది అంటే అది కేవలం వైసీపీ నాయకుల మట్టి, ఇసుక అక్రమ రవాణా మాత్రమేనని దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీ జరిగిన అభివృద్ధి తప్ప వైసీపీ హయాంలో జరిగిన అభివృద్ధి విషయంలో బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రూ. 35 కోట్ల రూపాయలతో అవనిగడ్డ కోడూరు రహదారి వేస్తున్నాం అంటూ ప్రచారం చేశారు తప్ప, నేటికీ ఆ రోడ్డును వేసింది లేదని, మరమ్మత్తులు పేరుతో మాత్రం కోట్ల రూపాయలు దుర్వినియోగం చేస్తూ వైసీపీ నాయకులు జేబులు నింపుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, బండే రాఘవ, ఘంటసాల రాజామోహనరావు, పులిగడ్డ నాంచారయ్య, యలవర్తి చిన్నా, లింగం బాబురావు, బర్మా శ్రీనివాసరావు, కొండవీటి పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలించే అర్హత కోల్పోయ్యారు: నిమ్మల రామానాయుడు



గతంలో బస్తా ధాన్యం అంటే 75 కేజీలని, జగన్ హయాంలో 10 కేజీల దోపిడీతో 85 కేజీలు అయిందని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు చెప్పారు. ఆయన మాజీ హెూం మంత్రి చినరాజప్పతో కలిసి గురువారం కాకినాడలో మీడియాతో మాట్లాడారు. రైతులను దోపిడీ చేస్తున్న జగన్ కు పాలించే అర్హత లేదని చెప్పారు. పత్రికల్లో ఇచ్చే ప్రకటనల ఖర్చు కన్నా రైతులకు తక్కువ ఖర్చు చేస్తున్నారని చెప్పారు. రైతులకు రూ 13, 500 ఇస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చి 6000 తక్కువ ఇస్తున్నారని చెప్పారు.

## సంక్షేమం, అభివృద్ధి టీడీపీకి రెండు కళ్ళు



సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం పార్టీకి రెండు కళ్ళు వంటివని ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి నందివాడ కృష్ణ బాబు అన్నారు. ఆయన జియ్యమ్మవలసలో మాట్లాడుతూ ఓట్లేసి గెలిపించిన వైసిపి ప్రభుత్వం ప్రజల పాలిట శాపంగా మారిందన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రజా సమస్యలు, ప్రజాభివృద్ధి ధ్యేయంగా పాటుపడుతుందన్నారు. ఇటీవల జరిగిన మహానాడులో చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో చూసి వైసిపి నాయకులు భయపడుతున్నారని అన్నారు.

## యువగళం పాదయాత్రను జయప్రదం చేయండి



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని తెలుగుదేశంపార్టీ బిసి సెల్ రాష్ట్రకార్యదర్శి సుంకర వేణుగోపాల్ కోరారు. గురువారం ప్రొద్దుటూరు నియోజకవర్గంలోకి ప్రవేశిస్తున్నందున ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ గాండ్ల సంక్షేమ సంఘం ప్రధానకార్యదర్శి పెనికెలపాటి రామకృష్ణ, పార్లమెంటరీ తెదేపా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, తెదేపా పార్లమెంటరీ ఎస్టీ సెల్ ప్రధానకార్యదర్శి నాసారి లక్ష్మీనరసింహా, తెదేపా పార్లమెంటరీ దేవాంగసాధికారిక సమితి కన్వీనర్ అంపావతిన నాగసుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం



## సంక్షేమం, అభివృద్ధి పేరిట జగన్ మోసాలు

మహానాడు వేదికగా తెలుగుదేశం భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ప్రకటించిన మినీ మేనిఫెస్టో జగన్ దుష్టపాలనకు ముగింపు పలకబోతోందనడంలో ఎ టువంటి సందేహం లేదు. సంక్షేమం ప్రారంభమైందే ఎన్టీఆర్ పాలనతో. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక సంక్షేమాన్ని మరింత పెంచి అభివృద్ధిని జత చేశారు. సంక్షేమం అభివృద్ధి, సామాజిక న్యాయం తో తెలుగుదేశం తెలుగుదేశం ముందుకు వెళ్తుంటే స్వార్థ ప్రయోజనాలకు అప్పులు చేయడం, రాష్ట్రాన్ని దోచుకోవడమే అజెండాగా జగన్ నాలుగేళ్ల పాలన సాగింది. మహాశక్తి పథకంతో మహిళాశక్తి మహాశక్తిగా మారబోతోంది. గతంలో డ్వాక్రాను ప్రారంభించి మహిళాభివృద్ధి చేసి చూపింది చంద్రబాబు హయాంలోనే. స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికీ ఏటా రూ.15వేలు, నెలకు రూ.1500 ఆర్థిక ప్రోత్సాహం అందించి గౌరవిస్తామనడం ముదహం. గతంలో దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందించిన ఘనత చంద్రబాబుదే. ఇప్పుడు ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా ఇచ్చి పెరిగిన ధరల నుండి విముక్తి కలిగించేందుకు నిర్ణయించాడం హర్షదాయకం. యువగళంతో నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేల చొప్పున భృతి అందించి, 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం యువతకు ఎంతో భరోసా లభిస్తుంది. అన్నదాతలకు ఏటా రూ.20వేల చొప్పున అందించి రైతులకు అండగా నిలుస్తామన్న హామీ వ్యవసాయాన్ని పండుగ చేస్తుందనటంలో ఎటువంటి వివరాలకు తావులేదు. సంపద సృష్టించడం తెలిసిన వారికే సంక్షేమం విలువ తెలుస్తుంది. చంద్రబాబు విజన్ 2020తో నాడు సృష్టించిన సంపద.. నేడు హైదరాబాద్ నగరాన్ని, డ్వాక్రా వ్యవస్థతో మహిళల్ని ప్రపంచ పటంలో నిలిపింది చంద్రబాబు అన్నది సుస్పష్టం. అదే స్ఫూర్తితో నేడు విజన్ 2047 రూపొందించారు. సంపద సృష్టించి పేదల్ని ధనికులుగా చేయగల సత్తా కలిగిన నాయకుడు చంద్రబాబు మాత్రమే. జగన్ లాంటి ప్రజావ్యతిరేక, అరాచక, దోపిడీ పాలనలో పాలనలో అనునిత్యం దాడులు, దౌర్జన్యాలు, హత్యలకు గురవుతూ, సంక్షేమ పథకాల్లో కోతలతో అన్యాయానికి గురవుతున్న బీసీలను రక్షించుకోవడం లక్ష్యంగా బీసీలకు రక్షణ చట్టానికి రూపకల్పన చేశారు. బీసీలకు సంక్షేమ పథకాల్లో ఎలాంటి అన్యాయం జరగకుండా రక్షణ చట్టంతో కాపాడుతామని హామీ ఇవ్వడం ఎంతో సంతోషదాయకం. చట్టబద్ధంగా సబ్ ప్లాన్ నిధుల ఖర్చు చేయడం ద్వారా బీసీల అభ్యున్నతికి రక్షణ కల్పించడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో చూసి జగన్ ముఠాకు ముచ్చెమటలు పడుతున్నాయనడంలో అనుమానం లేదు. జగన్ దుష్టపాలనను భూస్థాపితం చేసేది కూడా ఈ మేనిఫెస్టోనే అన్నది నిజం. జగన్ మాయ మాటలతో నవమోసాలకు గురైన ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ కలుగుతుంది. అమ్మఒడికి రూ.13వేలు ఇచ్చి, నాన్నబుడ్డీలో రూ.70వేలు కొట్టేశారు. డ్రైవర్‌కు రూ.10వేలు ఇచ్చి డీజిల్, పెట్రోల్, పోలీస్, ఆర్టీఓ జరిమానాలు పెంచి, మద్యం రేట్లు, కరెంటు ఛార్జీలు పెంచి ఏడాదికి రూ.లక్ష కొట్టేస్తున్నారు.నవ మోసాలతో ప్రజల్ని దోచేస్తున్నాడు. అన్న క్యాంటీన్లు, పెళ్లి కానుకలు, పండుగ కానుకలు, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ లాంటి చంద్రబాబు పెట్టిన సంక్షేమ పథకాలు జగన్ రద్దు చేశారు. రూ.1.14 లక్షల కోట్ల బీసీ, ఎస్సీ ఎస్టీ, మైనార్టీల నిధులు దారి మళ్లించారు. సంక్షేమం గురించి పచ్చి అబద్ధాలు చెబుతూ మరోసారి వంచించడం సాధ్యం కాదని జగన్ గుర్తుపెట్టుకోవాలి.

# రాజ్యాంగ విలువలకు తిలోదకాలు

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు భద్రత గా వున్న బ్లాక్ క్యాట్ కమాండోలను తీసి వేస్తే ఆయన ఫినిష్ అయిపోతారని, వారు ఉన్నారన్న ధైర్యం తోనే ఆయన మాట్లాడుతున్నారని, ఎవరిని ఉద్ధరించడానికి ఆయనకు బ్లాక్ క్యాట్ కమాండోస్ భద్రత అని, రాష్ట్ర శాసన సభాపతిగా ఆ భద్రతను తొలగించాలని కేంద్రప్రభుత్వానికి లేఖ రాస్తానని.జెడ్ ప్లస్ క్యాటగిరి భద్రతకు ఆయన ఏ విధంగా అర్హులు అంటూ స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రశ్నిం చారు. రాజకీయాల కతీతంగా తన బాధ్యతలను నిర్వహించవలసిన స్పీకర్ తమ్మినేని తనకున్న హద్దులను, పరిధు లను అతిక్రమించి చంద్రబాబు పై ఇష్టాను సారం మాట్లాడటం బాధా కరం. శాసన సభ్యులను రక్షించాల్సిన స్పీకర్ స్థానంలో వుండి ప్రస్తుత శాసన సభ్యుడు ప్రతిపక్షనాయకుడు చంద్రబాబును ఫినిష్ చెయ్యాలని మాట్లాడం అంటే ఆ పదవిలో ఉండ టానికి తమ్మినేని అర్హుడేనా? దీనిని బట్టి భద్రత గా వున్న బ్లాక్ కమాండోస్ ను తప్పించి తమ అధికారానికి అడ్డులేకుండా చంద్రబాబును అడ్డు తొలగించుకోవడానికి ఫినిష్ చేయాలని చూస్తున్నట్లు అర్థం అవుతుంది. నాలుగే ళ్లగా ఆయన పై అనేక సార్లు అ ప్రయత్నం జరగడం, ఆ ప్రయత్నాలను బ్లాక్ క్యాట్ కమాండోస అడ్డుకోవడం జరిగింది. కావునా వైసిపి నాయకులకు ఏదైనా సాధ్యమే. సొంత బాబాయినే సొంత ఇంట్లో చంపేసిన వారికి నిత్యం ప్రజల్లో తిరుగుతున్న చంద్రబాబు పై దాడి చెయ్యడం ఎంతపని. దేశ మొదటి లోక్ సభ స్పీకర్ గా వ్యహరించిన జి.వి మౌలాంకర్, నీలం సంజీవరెడ్డి నుండి జి.ఎంసీ భాలయోగి వరకు, రాష్ట్రం లోనూ అనేక మంది స్పీకర్లుగా వ్యవహరించి ఆ స్థానానికీ వున్న ఔన్నత్యాన్ని, ప్రతిష్టను. గౌరవాన్ని కాపాడి ఇప్పటికీ ప్రశంసలు అందుకొంటున్న మహనీయులు వున్నారు.ప్రతిపక్షాల హక్కులు కాపాడే పరిరక్షకునిగా మౌలాంకర్ ని ప్రతి పక్షాలు అభివర్ణించాయి అంటే ఎంత సమన్వయం తో.భాధ్యతో సభను హుందాగా నడిపారో అర్థం అవుతుంది. ప్రభుత్వం అభివృద్ధికి దోహద పడేలా పార్లమెంటరీ విలువలు.సత్ సాంప్రదాయాలు వ్యవస్థీకృతం అయ్యేందుకు సభా పతులు భాధ్యతాగా వ్యవహరించాలి అని కేంద్ర చట్ట సభ అధ్యక్షుడుగా పని చేసిన సర్ అబ్దుల్ రహీమ్ కొన్నేళ్ళ క్రితమే ఉద్భోదించారు.కానీ సభాపతులు వున్నవారు ఎవ్వరూ ఇంత నేలబారుగా వ్యవహరించారా? స్పీకర్ గా తమ్మినేని వ్యక్తిగా ఏదైనా మాట్లాడవచ్చు.కానీ రాజ్యాంగ బద్ధ పదవిలో వుండి స్పీకర్ గా ఏది బడితే అది మాట్లాడటం దారుణం .కౌల్ అండ్ షగ్దర్ పార్లమెంటరీ వ్యవస్థలో నిష్ణాతులు.వారి ఆలోచన ప్రకారం స్పీకర్ స్థానానికి వుండే ఔన్నత్యాన్ని.గౌరవాన్ని కాపాడాలి.స్పీకర్ ఇండిపెండెంట్.ఇంపార్షియల్, పొలిటికల్లీ న్యూట్రల్.రాజకీయ వివాదాలకు దూరంగా వుండాలి. గతంలో స్పీకర్లు గా వ్యహరించిన వారు ఈ విధంగా మాట్లాడి ఎరుగరు ఎంతో హుందాగా వ్యవహరించారు. శాసన సభ స్పీకర్ గా వుండి చంద్రబాబు భద్రతను తొలగించి ఫినిష్ చెయ్యాలని తమ్మినేని మాట్లాడటం అనైతికం. అనాగరికం.రాజ్యాంగ బద్ధ పదవిలో వున్నవారు భాధ్యతగా వ్యవహరించాలి. బ్లాక్ క్యాట్ కమాం డోస ను తొలగిస్తే చంద్రబాబు ఫినిష్ అయిపోతాడు అని మతి భ్రమించి అన్నారో.లేక మైకంలో అన్నారో.లేక రానున్న రోజుల్లో తనకు రాజకీయ గాఢాంధకారం అలుముకోబోతుందని అన్నారో అర్థం కావడంలేదు. అధికారం వుందని.నోరు వుందని ఇష్టాను సారం మాట్లాడుతున్నారు. ఒక విష యం గుర్తు పెట్టుకోవాలి. తెలుగు దేశాన్ని, చంద్రబాబుని ఫినిష్ చేస్తామ ని సవాళ్ళు రువ్విన వారు ఏమయ్యా రో.ఎక్కడ వున్నారో ఒక సారి గుర్తుకు తెచ్చుకోవాలి. అధికార మథంతో కన్ను.మిన్ను కానకుండా తల్లి పాలు తాగి రొమ్ము గుద్దిన విధంగా మాట్లాడం చూసిన ప్రజలు ఛీ కొడుతున్నారు. రాజ్యాంగ పదవికి దహన సంస్కారం చేస్తున్నారు. రాజ్యాంగ బద్ధ పదవికి రాజీనామా చేసి రాజకీయాలు మాట్లా డాలి. జగన్ ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధపడుతున్నారు అన్న విషయం గ్రహించి చంద్రబాబు పై విషం విషం కక్కారు. రాష్ట్ర వ్యాప్తంగా తమనాయకుడి పరిపాలన పట్ల పెరు గుతున్న వ్యతిరేకత తో జగన్ శిబిరంలో కలవరం మొదలై మంత్రులు కూడా రాజమండ్రిలో జరిగిన మహానాడు పై, చంద్రబాబు ప్రకటించిన పథకాల పై పిచ్చి కూతలు కూస్తూ అక్కసు వెల్లగక్కుతున్నారు . ఆ పథకాలు చూసి వైసిపి నాయకుల కాళ్ళ కింద భూమి కదిలిపోతుంది. తమ్మినేని కానీ.వైసీపీ నాయకులు కానీ శవరాజకీయాలు తప్ప మరోమాట మాట్లాడరు. ఎందుకంటే వైఎస్ రాజశేఖర రెడ్డి శవం పై పుట్టుకొచ్చిన పార్టీ. గత ఎన్నికల్లో వివేకానంద రెడ్డి హత్యను రాజకీయం చేసి లబ్ధి పొందారు.ఇప్పుడు చంద్రబాబును అడ్డుతొలగించుకొని అధికారంలోకి రావాలని చూస్తున్నారు. చంద్రబాబు పై తమ్మినేని చేసిన విమర్శలు ఆయన యజమాని జగన్మోహన్ రెడ్డి ఆనందపడటానికి పనికి వస్తాయి తప్ప ప్రజలకు పనికి రావు. సీనియర్ నాయకుడిగా ఇటువంటి దిగజారుడు మాటలు మాట్లాడటం సిగ్గు చేటు.ఎవరు పినిష్ అవుతారో రానున్న ఎన్నికలు తెలుస్తాయి. 1995 లో ఎం జరిగిందో ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలి. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత తన పాలన గురించి ప్రజల అభిప్రాయం ఎలా ఉందో తెలుసుకోవటానికి ఒక వినూత్నమైన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రతిరోజు ఇద్దరు మంత్రులను బ్రేక్ ఫాస్ట్ కి పిలిచి ఆ మంత్రుల ద్వారా ప్రజాభి ప్రాయాన్ని తెలుసుకోవడం ఆ కార్యక్ర మం ఉద్దేశం. ఒకరోజు ఇద్దరు మంత్రులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి తో బ్రేక్ ఫాస్ట్ కి రావలసిందిగా ముందురోజే సమా చారం అందటం.మొదటి మంత్రి జేఆర్ పుష్పరాజ్ ముఖ్యమంత్రి నివాసానికి రాగా ముఖ్యమంత్రి సిబ్బంది రెండవ మంత్రి కోసం ఎదురుచూస్తున్న సమ యంలో ఒక మహిళ నడుచు కుంటూ ముఖ్యమంత్రి నివాసానికి వచ్చి, గేటు వద్ద ఉన్న భద్రతా సిబ్బందికి ఏదో చెప్పి లోపలికి వచ్చిన ఆమె హఠాత్తుగా ముఖ్యమంత్రి ఇంటి ఆవరణలో నేల మీద కూర్చున్నది .దీంతో కంగారు పడిన ముఖ్యమంత్రి సిబ్బంది ఆమెను ఇక్కడికి ఎందుకు వచ్చారు అని ప్రశ్నించారు.అప్పటికి ఆమె ఆగ్రహంతో రగిలిపోతుంది. నేనెవరో మరి కొద్ది నిమిషాలలో తెలుస్తుంది అన్నారు. కానీ ముఖ్యమంత్రి వ్యక్తిగత సిబ్బంది ఆమె ను బలవంతంగా అక్కడి నుండి తరలించబోయారు. అప్పుడు ఆమె నోరు విప్పి మొదలు పెట్టింది నేనేదో దారిని పోయే సాధారణ మహిళను కాదు చంద్రబాబు మంత్రి పదవి ఇచ్చి కనకపు సింహాసనం మీద కూర్చోబెట్టిన ఓ సునకంతో తాళి కట్టించు కొన్న భార్యనని.అ నా బట్ట ఇప్పుడు నన్నూ, నా పిల్లలని గాలి కొది లేసి మరొకరితో కులుకుతున్నాడని, వారం రోజుల నుంచి ఇంటికి కూడా రావడం లేదని. పిఏకి ఫోన్ చేస్తే ఇప్పుడు చంద్రబాబు ఇంటికి వస్తున్నాడని తెలిసి ఇక్కడే బాబు గారు ముందే తేల్చుకుందామని వచ్చాను అన్నది.



నీరుకొండ ప్రసాద్

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

వైసిపికి ఇంకో ఛాన్స్ ఇస్తే జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తారు. టిడిపి ప్రకటించిన మేనిఫెస్టో అన్ని వర్గాల వారికి న్యాయం చేసే విధంగా ఉంది. అభివృద్ధి, సంక్షేమం కోరుకునేవారు టిడిపికి తప్పకుండా వచ్చే ఎన్నికల్లో ఓటు వేయాలి. - బోండా ఉమామహేశ్వరరావు



# టిడిపి మేనిఫెస్టోతో రైతులకు భరోసా



మహానాడులో తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో రాష్ట్రంలో రైతులకు భరోసా కలిస్తుందని కొత్తపేట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట లో టిడిపి నేతలు తెలుగు రైతుల సమక్షంలో గురువారం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరానికి రైతులకు రూ. 20వేలు అందిస్తామని చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో ప్రకటించడం పట్ల టీడీపీ రైతు నేతలు హర్షం వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వ అస్తవ్యస్త విధానాల వల్ల రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ రైతుల ప్రయోజనాలను కాపాడుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మండల తెలుగు రైతు అధ్యక్షుడు చోడపనీడి భాస్కర్ రావు, ముత్యాల బాబ్జి, బూసి బయు లక్ష్మీ భాస్కర రావు, గుబ్బల మూర్తి, జీర ఇస్సక్, ముద్రగడ సుబ్బారావు, దేవఫాటీ వెంకటేశ్వర రావు, బూసి విష్ణు, వాసంశెట్టి సత్య నారాయణ, కాశీ ధన రాజా, బండి రాజు, బయ్యే రాంబాబు, శీలం సూరి చంద్రరావు, కముజు శీను, అన్యం మునిష్, ఫాలంగి ఆశీర్వాదం, కొంబత్తుల వేణుగోపాల్, పాలంగి శీను, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తుకు వెళ్ళినా గెలుపు టీడీపీదే: బుద్ధా వెంకన్న



ఏపీ సీఎం జగన్ అమరావతిలో పేద ప్రజలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న పేర్కొన్నారు. విశాఖలో దశపల్లా భూములు, వైసీపీ నేతలు దోచుకున్న భూముల్లో పేదలకు జగన్ ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. 600 ఎకరాల్లో గుడివాడ అమర్, విజయ సాయి రెడ్డి బినామీలతో వెంచర్ వేశారన్నారు. గుడివాడ అమర్, విజయ సాయి రెడ్డి రికార్డులు తారుమారు చేసి...కబ్జా చేశారని ఆరోపించారు. ఎవరూ కొని మోసం పోవద్దని.. 2024 ఎన్నికల్లో వచ్చేది టీడీపీ ప్రభుత్వమేనని బుద్ధా వెంకన్న అన్నారు.

"మా కృష్ణా జిల్లాలోనే కుక్కలు ఉన్నాయని అనుకున్నాను. అరిసే కుక్కలు కరవవు. అక్కడ ఊర కుక్కలకే సమాధానంచెప్పాను. బురద పందులకు సమాధానం చెప్పలేనా? సీతారాం... మా స్కూల్ నుంచి వచ్చిన వ్యక్తే.. ప్రజల సొమ్ము తిని పందిలా బలిశారు. చచ్చే వరకూ టీడీపీలో ఉంటానని సీతారాం అన్నారు. ఇప్పుడ బురద పందిలా చంద్రబాబుపై విమర్శలు చేస్తున్నారు. 2019 ఎన్నికలలో తమ్మినేని గెలిచారు. 2024 ఎన్నికలో ఓటమి ఖాయం. 2024 ఎన్నికల్లో ఆముదాలవలస రోడ్డుపై అంకుశం సినిమాలో రామిరెడ్డి లాగా తమ్మినేని రోడ్డు మీద ఉండాల్సి ఉంటుంది. వచ్చే ఎన్నికలలో తమ్మినేని పై కోన రవి కుమార్ పోటీ చేసి గెలుస్తారు. తమ్మినేని పందిలాగా బలిసి చంద్రబాబు ఫినిష్ చేస్తానని అంటావా? బుద్ధి ఉందా?

న్యాయ వ్యవస్థను ఎవరూ మేనేజ్ చేయలేరు. తల్లి వంకతో అవినాష్ బెయిల్ తెచ్చుకున్నారు. అవినాష్ బెయిల్ విషయంలో వ్యవస్థల్ని వైసీపీవారు మేనేజ్ చేశారా? అవినాష్ కంటే జగన్ చాలా భయపడుతున్నారు. ముందస్తుకు వెళ్ళినా... వెనకస్తుకి వెళ్లినా టీడీపీ గెలుస్తుంది. కేశినేని వ్యాఖ్యలపై నేను స్పందించను. 2 వేల రూపాయల నోట్ల కట్టలు ఇడుపాయలలో దాచారు. 2 వేల నోట్లు ఎలా మార్చాలనే పనిలో జగన్ ఉన్నారు. జగన్ ది క్రిమినల్ మైండ్.. ప్రస్తుతం ఆయన డిప్రెషన్‌లో ఉన్నారు. జనాల దగ్గరకు జగన్ డేరాలు కట్టుకొని వెళుతున్నారు. డేరా బాబు జగన్. విజయవాడ వెస్ట్ నుంచి నేను పోటీ చేస్తాను. కాని పక్షంలో ఎక్కడ నుంచి చంద్రబాబు పోటీ చేయమంటే అక్కడ నుంచే పోటీ చేస్తాను" అని బుద్ధా వెంకన్న తెలిపారు.

## ప్రాణం ఉన్నంతవరకు టిడిపితోనే నా ప్రయాణం



జీవితం ఉన్నంతవరకు నా ప్రయాణం తెలుగుదేశం పార్టీతోనేనని, నా బలం బలహీనత నా సహచర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. గంటా నూకరాజు 53వ జన్మదినోత్సవం సందర్భంగా భీమిలి జోన్ 3వ వార్డు ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గంటా నూకరాజుకి గజమాలలు, సాలువాలతో సత్కరించి కేక్ కట్ చేయించడమైనది. అనంతరం గంటా నూకరాజు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ నాకు రాజకీయంగా ఎంతో భవిష్యత్ ను ఇచ్చిందని అన్నారు. తెలుగుదేశం పార్టీలో ఉండే ప్రతీ నాయకుడు, కార్యకర్త కూడా నా సొంత కుటుంబ సభ్యులుగా నాతో కలసిపోయి ఉంటారని అన్నారు. నాకు ఇంతవరకు సహాయ సహకారాలు అందించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదములు అన్నా ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్ర కుమార్ మాట్లాడుతూ భీమిలిలో రాజకీయ శక్తి గంటా నూకరాజు అని అన్నారు. భీమిలిలో తెలుగుదేశం పార్టీ ఇంత పటిష్టంగా ఉందంటే గంటా యొక్క చరిష్మా అని చెప్పారు. ఉపాధ్యక్షులు మారోజు సంజీవకుమార్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరినీ ఆప్యాయతగా పలకరిస్తూ ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు గంటా నూకరాజు అని అన్నారు. చిరస్థాయిగా ప్రజలతో మమేకమై ఉంటారు కాబట్టి ప్రజల గుండెల్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ భీమిలి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి, నాయకులు పెంటపల్లి యోగీశ్వరరావు, కనకల అప్పలనాయుడు, కాలి అప్పారావు, కాసరపు ఎల్లాజీ, వాడమొదలు సత్యారావు, కొక్కిరి అప్పన్న, గండిబోయిన పోలిరాజు, తుపాకుల సంతోష్ రాజ్, కంచెర్ల కామేష్, అప్పికొండ నూకరాజు, పైడిపల్లి ఎల్లయ్యమ్మ, మట్టా దాసు, పిల్లా తాతారావు, వూళ్ల దుర్గారావు, వాడమొదలు రాంబాబు, తెడ్డు సింహాద్రి, తవుడయ్య, కందుల సుందర్ రావు మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## టీడీపీ మహానాడు విజయవంతం: గన్ని

రాజమండ్రిలో నిర్వహించిన తెలుగు దేశంపార్టీ మహానాడు కార్యక్రమం విజయవంతం అయ్యిందని, పార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించిన మిని మేనిఫెస్టోకు ప్రజాస్పందన లభిస్తుందని టీడీపీ ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు అన్నారు. గురువారం భీమడోలు టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో గన్ని మాట్లాడుతూ టీడీపీ మిని మేనిఫెస్టో విడుదల చేసిన నాటి నుండి వైసీపీ శ్రేణులకు నిద్ర కరువైందని, తమ పథకాలపై పబ్లిసిటీ ఇస్తున్నారని అందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. సీఎం జగన్ నేతృత్వంలో వైసీపీ ప్రభుత్వం అసమర్ధ విధానాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్రం మొత్తం చంద్రబాబును కోరుతుందని గన్ని తెలిపారు. టీడీపీ ప్రకటించిన మ్యానిఫెస్టో వివరాలను గన్ని వెల్లడించారు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



కౌతాళం గ్రామంలో మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జీ తిక్కారెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప సూచనల మేరకు చంద్రబాబు డ్వాక్రా సంఘం మహిళా లీడర్ చాకలి హుస్సేనమ్మ ఆధ్వర్యంలో గురువారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా హుస్సేనమ్మ మాట్లాడుతూ చంద్రబాబు మహానాడులో ప్రకటించిన పథకాలు మహిళల సంక్షేమానికి, మహిళా అభ్యుదయానికి తద్వారా రాష్ట్ర ప్రగతికి బాటలు వేసేలా మేనిపెస్టో రూపొందించి మహిళలను అత్యున్నత స్థానంతో గౌరవించారని "ఆడబిడ్డ నిధి", "తల్లికి వందనం", "దీపం" పథకాల ద్వారా మహిళలకు ఎంతో మేలు చేసే విధంగా రూపొందించారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో జిల్లా రైతు సంఘ కార్యదర్శి వెంకటపతి రాజు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి , జిల్లా కార్యదర్శి కొట్రేష్ గౌడ్ కురుగోడు, కాశీ విశ్వనాథ్ పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



100 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగానికి ఉచిత విద్యుత్. 200 యూనిట్ల విద్యుత్‌పై శాశ్వత చార్జీలు, ఇంధన సర్‌చార్జీలు మాఫీ చేస్తాం. రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇప్పటికే అమలు చేస్తున్నారు.
- అశోక్ గెహ్లాత్, రాజస్థాన్ ముఖ్యమంత్రి

# ఉమ్మడి వ్యూహంపై 12న ప్రాథమిక చర్చలు

**16 ప్రతిపక్షాల నిర్ణయం**

**ముందస్తు కార్యక్రమాలతో ఖర్గే, రాహుల్ రారు**

**కాంగ్రెస్ ప్రతినిధి హాజరవుతారు**

రాబోయే 2024 లోక్‌సభ ఎన్నికల కోసం భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి వ్యతిరేకంగా ఎన్నికల వ్యూహంపై చర్చించడానికి మొదటి ప్రతిపక్ష సమావేశం జూన్ 12న జరగనుంది. అయితే, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ హాజరుకాకపోవచ్చని సంకేతాలు ఉన్నాయి. షెడ్యూల్ వైరుధ్యాలు, కాంగ్రెస్‌లో కీలక నేతలు లేకపోయినా, పలు ప్రముఖ ప్రతిపక్షాలు తమ భాగస్వామ్యాన్ని ధ్రువీకరించాయి. ప్రతి లోక్‌సభ నియోజకవర్గంలో బీజేపీకి వ్యతిరేకంగా ఒక ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టే అవకాశాలను అన్వేషించడం ఈ సమావేశ లక్ష్యమని హిందూ పత్రిక పేర్కొంది. అందరి షెడ్యూల్‌లకు అనుగుణంగా సమావేశాన్ని జూన్ 23కి వాయిదా వేయాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థించింది. అయినప్పటికీ, పరస్పర అనుకూలమైన ప్రత్యామ్నాయాన్ని కనుగొనడంలో ఇబ్బంది కారణంగా అసలు తేదీతో కొనసాగాలని చివరికి నిర్ణయించారు.

ఒడిశా సీఎం ప్రధాని మోదీని కలిశారు, నితీష్ 'విపక్షాలను



ఏకంచేసే ప్రయత్నం'లో బిజెడి చేరదని చెప్పారు.యకాంగ్రెస్ అధిష్టానం హాజరు కానప్పటికీ, తమ నేతల్లో ఒకరిని ప్రతినిధిగా పంపుతామని పార్టీ విపక్షాలకు హామీ ఇచ్చింది. విపక్షాల ఐక్యత పట్ల కాంగ్రెస్ తన నిబద్ధతను ప్రదర్శించడానికి ఈ చర్య ఒక అవకాశంగా పరిగణిస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు గైర్హాజరైనప్పటికీ, పలువురు ప్రముఖ విపక్షాలు సమావేశానికి తమ ఉనికిని ధ్రువీకరించారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీ, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరే, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) పితామహుడు శరద్ పవార్ హాజరయ్యే వారిలో ఉన్నారు. ఈ ప్రాథమిక సమావేశం ప్రతిపక్ష నేతల మధ్య తదుపరి చర్చలు.

ప్రతిపక్షాల ఐక్యతను బలోపేతం చేసేందుకు అరవింద్ కేజ్రీవాల్ మే 23న కోల్‌కతాలో మమతా బెనర్జీని కలుసుకున్నారు. బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఆర్‌జేడీ నాయకుడు తేజస్వి యాదవ్‌తో గతంలో జరిగిన చర్చల సందర్భంగా, రాహుల్ గాంధీ 'చింతన్ శివిర్' లేదా మేధోమథన సమావేశాన్ని ప్రతిపాదించారు. సైద్ధాంతిక, రాజకీయ విభేదాలను పరిష్కరించడం, బీజేపీని ఎదుర్కోవడానికి ఉమ్మడి వైఖరికి చేరుకోవడం ఈ విస్తృత సమావేశం ఉద్దేశ్యం. ఏకాభిప్రాయానికి రావడానికి ఒకరితో ఒకరు, పెద్ద సమూహాలలో బహుళ రౌండ్ల సమావేశాలు అవసరమని కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నారు.

**కేజ్రీవాల్‌కు నిరాశ**

రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే గైర్హాజరీని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అవకాశంగా భావిస్తున్నారు. గత మూడు నెలలుగా తమను కలవాలని పదేపదే ప్రయత్నించినా వారి నుంచి స్పందన లేకపోవడం పట్ల ఆయన నిరాశ వ్యక్తం చేశారు. ఎన్నికైన ప్రభుత్వంపై లెఫ్టినెంట్ గవర్నర్‌కు విస్తృత అధికారాలను మంజూరు చేసే ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా ఆమ్ ఆద్మీ పార్టీ చేస్తున్న పోరాటానికి కేజ్రీవాల్ వివిధ ప్రతిపక్ష పార్టీల మద్దతును చురుకుగా కోరారు.

## చొరబాటుదారుని కాల్చివేత

జమ్మూ కశ్మీర్‌లోని సాంబాలో అంతర్జాతీయ సరిహద్దు (ఐబి) వెంబడి గురువారం పాకిస్తాన్ వైపు నుంచి చొరబాటుకు ప్రయత్నిస్తున్న ఒక వ్యక్తిని బిఎస్ఎఫ్ దళాలు కాల్చి చంపాయి. మంగు చక్ బోర్డర్ అవుట్ పోస్ట్ (బీఓపీ) సమీపంలో గురువారం తెల్లవారు జామున ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ ప్రాంతంలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా సంచరిస్తుండడం బిఎస్ఎఫ్ దళాలు గమనించాయి. అతని కదలికలు అనుమానాస్పదంగా కనిపించడంతో అప్రమత్తమైన బిఎస్ఎఫ్ కాల్పులు జరిపింది. కాల్పుల్లో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. సాంబా సెక్టార్‌లోని మంగు చక్ బోర్డర్ అవుట్ పోస్ట్ (బీఓపీ) సమీపంలో తెల్లవారుజామున 2.50 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది.

## సబ్ పోస్ట్‌మాస్టర్‌పై సీబీఐ కేసు

మహారాష్ట్రలోని రత్నగిరి పోస్టల్ విభాగంలో ఒక సబ్-పోస్ట్‌మాస్టర్‌ను, వివిధ పొదుపు ఖాతాల నుంచి నిధులను అక్రమంగా మళ్లించారని ఆరోపణలపై సీబీఐ అరెస్టు చేసింది. నకిలీ సంతకాల ద్వారా నిధులు దారి మళ్లించిన 260 ఖాతాల నుంచి మొత్తం రూ.63.04 లక్షలు దుర్వినియోగం అయినట్లు సమాచారం.

సీబీఐ ఎఫ్ఐఆర్ ప్రకారం, ఆరోపణలు ఎదుర్కొంటున్న పోస్టల్ శాఖ అధికారి దుర్వినియోగం చేసిన నిధులు ఎక్కువగా పౌరుల కోసం ఉద్దేశించిన అనేక కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి ఖాతాల్లో జమవుతుంటాయి. ఈ ఖాతాలు చాలా కాలంగా నిద్రాణంగా ఉన్నాయి. ఆ విధంగా, ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారి గజానన్ గుత్తే, ఫోర్జరీ సంతకాలు చేసి చెప్పిన మొత్తాన్ని వెనక్కి తీసుకున్నాడు. ఈ నేరం 2017 అక్టోబర్ 7, 2రి జూన్ 17, 2020 మధ్య కాలంలో జరిగినట్లు సిబిఐ తెలిపింది.

## కార్మికులను అవమానించిన కాంగ్రెస్

కొత్త పార్లమెంటు భవన ప్రారంభోత్సవాన్ని బహిష్కరించడం ద్వారా 60వేల మంది కార్మికుల శ్రమను, దేశ సెంటిమెంట్లు, ఆకాంక్షలను కాంగ్రెస్ అవమానించిందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. తన ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్లను పురస్కరించుకుని రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో జరిగిన ర్యాలీలో ఆయన కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆదివారం కొత్త పార్లమెంటు భవనాన్ని ప్రారంభించిన సందర్భంగా తన ప్రసంగంలో విపక్షాలను దూషించడం మానేసిన మోదీ తనను తాను బాధితుడిగా వర్ణించారు. భవనం ప్రారంభోత్సవం సందర్భంగా, దాని నిర్మాణం ద్వారా 60వేల మంది కార్మికులకు ఉద్యోగాలు లభించాయని, వారిలో కొందరికి తాను సత్కరించినట్లు మోదీ పేర్కొన్నారు.

# రెజ్లర్ల బరువెత్తుకుంటున్న రైతులు

**దేశవ్యాప్త నిరసనలకు నిర్ణయం**

గత 40 రోజులుగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళనలు చేస్తున్న రెజ్లర్లకు రైతు సంఘాలు మద్దతు ప్రకటించాయి. గురువారం నుంచి ఐదో తేదీవరకు దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలకు రైతు సంఘాలు నిర్ణయించాయి. మల్లయోధులకు మద్దతుగా మమతా బెనర్జీ బుధవారం కలకత్తాలో ర్యాలీకి నాయకత్వం వహించారు. బీజేపీ పార్లమెంటేరియన్, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ ఇండియా చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ తమను లైంగికంగా వేధించారనే ఆరోపణలపై అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్న రెజ్లర్లకు మద్దతుగా జూన్ 1, జూన్ 5 తేదీల్లో సంయుక్త కిసాన్ మోర్చా బుధవారం దేశవ్యాప్తంగా నిరసనలు



ప్రకటించింది. జంతర్ మంతర్ వద్ద రెజ్లర్లు తమ నిరసనను కొనసాగించేలా ఆదేశాలు జారీ చేయాలని, బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలని కోరుతూ రాష్ట్రపతికి మెమోరాండం సమర్పించనున్నట్టు తెలిపింది. కాగా, ఈ నిరసనలకు అంతర్జాతీయ క్రీడా సంఘాలు కూడా స్పందించాయి.

# ఉత్తరాఖండ్‌లో కొండచరియల బీభత్సం

ఉత్తరాఖండ్‌లో భారీ కొండచరియలు విరిగిపడటంతో 300 మంది చిక్కుకున్నారు. రాష్ట్రంలోని అల్మోరా, బాగేశ్వర్, చమోలి, చంపావత్, డెహ్రాడూన్, గర్వాల్, హరిద్వార్, నైనిటాల్, పితోర్‌గఢ్, రుద్రప్రయాగ్, తెహ్రీ గర్వాల్, ఉధమ్ సింగ్ నగర్, ఉత్తరకాశీ జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. పెద్ద రాయ పడిపోవడంతో లిపులేఖ్-తవాఘాట్ రహదారి 100 మీటర్ల మేర కొట్టుకుపోయింది. ఉత్తరాఖండ్‌లోని పితోర్‌ఘర్ జిల్లాలో కొండచరియలు విరిగిపడటంతో కీలకమైన రహదారి కొట్టుకుపోవడంతో కనీసం 300 మంది ప్రయాణికులు చిక్కుకుపోయారు.

లఖన్‌పూర్ సమీపంలోని ధార్చుల ఎగువన 45 కిలోమీటర్ల దూరంలో ఉన్న లిపులేఖ్-తవాఘాట్ రహదారి 100 మీటర్ల మేర కొట్టుకుపోవడంతో ప్రయాణికులు ధార్చుల, గుంజీల్లో చిక్కుకుపోయారు. రాష్ట్రంలోని



అల్మోరా, బాగేశ్వర్, చమోలి, చంపావత్, డెహ్రాడూన్, గర్వాల్, హర్ద్వార్, నైనిటాల్, పితోర్‌గఢ్, రుద్రప్రయాగ్, తెహ్రీ గర్వాల్, ఉధమ్ సింగ్ నగర్ మరియు ఉత్తరకాశీ జిల్లాల్లో దుమ్ము తుఫాను, ఉరుములతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. యాత్రికులందరూ సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని పోలీసులు కూడా హెచ్చరికలు జారీ చేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

'మనం అత్యంత దుర్భర, అంత్య పరిస్థితులకు సిద్ధంగా ఉండాలి. బలమైన గాలులు, ముంచెత్తే నీళ్లు, ప్రమాదకరమైన తుపానులకు ఎదురొడ్డాల్సి ఉంటుంది. అసలైన పోరాటానికి సిద్ధంగా ఉండాలి.

– షీ జిన్‌పింగ్



# రష్యా రక్షణ శాఖ ఏం చేస్తోంది?!

**మాస్కోపై డ్రోన్ల దాడిపై ఉపేక్ష ఎందుకు?**
**ఇంత తెగువకు ఉక్రెయిన్ ఎంత ధైర్యం?**
**డ్రోన్ల దాడి రష్యా చేతకానితనమే!**
**వాగ్నర్ బాస్ యెవ్జెనీ ప్రిజిజన్ ఘాటు వ్యాఖ్యలు**



రష్యా రక్షణ వ్యవస్థపై, రక్షణ మంత్రిపై మాస్కో కిరాయి సైన్యం అధినేత వాగ్నర్ బాస్ యెవ్జెనీ ప్రిఓజిన్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. తాము ప్రాణాలకు తెగించి బఖ్ముట్ కోసం పోరాడుతుంటే ఉక్రెయిన్ ఏకంగా మాస్కోపైనే డ్రోన్ దాడులకు దిగడం వెనక ఉన్న పరిస్థితులను ఆయన తప్పుపట్టారు. ఇందుకు రక్షణ మంత్రిత్వ శాఖ బలహీనమైన రక్షణే కారణమని ఆయన ధ్వజమెత్తారు. మాస్కోపై డ్రోన్ల దాడులను ఎదుర్కొనడానికి రక్షణ మంత్రిత్వశాఖ ఏమీ చేయలేదని ప్రిగోజిన్ అన్నారు. 'మాస్కోకు డ్రోన్లు చేరుకోవడానికి ఎంత ధైర్యం కావాలి? ఇదంతా రక్షణ శాఖ చేతకాని తనంగానే భావించాల్సి వస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, మాస్కోపై డ్రోన్ల దాడులతో తమకు ఎటువంటి సంబంధం లేదని ఉక్రెయిన్ ఖండించింది. మాస్కోపై దాడులను అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నిశితంగా పరిశీలిస్తున్నారు. ఈ దాడులక వాషింగ్టన్‌లోని రష్యా రాయబారే కారణమని ఉక్రెయిన్ అధ్యక్షుని సలహాదారుడు మైఖైలో పోడోల్యాక్ ఆరోపించారు. గత సోమవారం మరో దాడిలో బెలారస్‌కు సరిహద్దుకు సమీపంలో రష్యాలోని బ్రోస్క్ ప్రాంతంలో పేలుడు సంభవించి ఆయిల్ పైప్‌లైన్ పరిపాలనా భవనం దెబ్బతిన్నదని స్థానిక గవర్నర్ మిఖాయిల్ వెడెర్నికోవ్ తెలిపారు. ఈ దాడులకు బాధ్యత తీసుకునేందుకు మొదట్లో ఉక్రెయిన్ నిరాకరించింది. గత నెల మూడో తేదీన క్రెమ్లిన్‌పై డ్రోన్ దాడి వెనుక ఉక్రేనియన్ ప్రత్యేక దళాలు లేదా మిలిటరీ ఇంటెలిజెన్స్ హస్తముందని తెలుస్తోందని న్యూయార్క్ టైమ్స్ నివేదించింది. గతంలో కెర్చ్ వంతెనను తీవ్రంగా దెబ్బతీసిన పేలుడులో కైవ్ ప్రమేయాన్ని ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ సర్వీస్ నాయకుడు ధ్రువీకరించారు. ఇది జరిగిన ఏడు నెలల తర్వాత రష్యా ఆక్రమిత క్రిమియాతో కలుపుకుంది. రష్యా అధ్యక్షుడు పుతిన్ వ్యతిరేక రష్యన్ జాతీయవాదులు మే 22న రష్యా భూభాగంపైకి చొరబడ్డారని ఉక్రెయిన్ కూడా ఖండించింది. ఆ దాడి వెనుక రష్యన్ కమాండర్ బృందం ఉందని కైవ్ ఆరోపిస్తోంది. 'మా నుంచి మరిన్ని దాడులు జరగడం మీరు గమనిస్తా'రని రష్యన్ వాలంటీర్ కార్ప్స్ కమాండర్ చెప్పారు.

## తూర్పు లెబనాన్‌లో పేలుడు: ఐదుగురు మృతి

తూర్పు లెబనాన్‌పై బుధవారం ఇజ్రాయిల్ జరిపిన పేలుడు ఘటనలో ఐదుగురు పాలస్తీనియన్లు మరణించారు. మరో 10 మంది గాయపడ్డారు. ఇద్దరు పాలస్తీనా అధికారులు మాట్లాడుతూ, తూర్పు లెబనాన్‌లోని సైనిక స్థావరం వద్ద జరిగిన పేలుడులో సిరియా-మద్దతుగల పాలస్తీనా వర్గానికి చెందిన ఐదుగురు మిలిటెంట్లు మరణించారని, 10 మంది గాయపడ్డారని చెప్పారు.
పేలుడుకు ఇజ్రాయెల్ వైమానిక దాడి కారణమని పాలస్తీనా సైనికాధికారులు ఆరోపించారు. అయితే ఈ సంఘటనలో తమకు ఎలాంటి ప్రమేయం లేదని ఇజ్రాయెల్ సైనికాధికారి తెలిపారు.

## 4 రష్యన్ కాన్సులేట్ల మూసివేతకు జర్మనీ నిర్ణయం

రష్యాలో పనిచేసే జర్మన్ ఎంబసీ సిబ్బంది, సంబంధిత సంస్థల సంఖ్యకు మాస్కో పరిమితిని విధించిన తర్వాత జర్మనీలోని ఐదు కాన్సులేట్‌లలో నాలుగింటిని మూసివేయాలని రష్యాకు చెప్పినట్లు జర్మనీ తెలిపింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి క్రిస్టోఫర్ బర్గర్ బుధవారం బెర్లిన్‌లో విలేకరులతో మాట్లాడుతూ, రెండు దేశాల మధ్య సిబ్బంది, నిర్మాణాల సమానత్వం సృష్టించడానికి ఈ చర్య ఉద్దేశించబడింది. సాంస్కృతిక సంస్థలు, పాఠశాలల్లో పనిచేసే వారు సహా 350 మంది జర్మన్ ప్రభుత్వ అధికారుల గరిష్ట పరిమితి రష్యాలో ఉండవచ్చని రష్యా ప్రభుత్వం ఇటీవల తెలిపింది. నవంబర్ నాటికి రష్యాలోని మూడు కాన్సులేట్లను జర్మనీ మూసివేయాల్సి ఉంటుందని బర్గర్ చెప్పారు. బెర్లిన్‌లో రాయబార కార్యాలయాన్ని కొనసాగించడానికి రష్యా అనుమతిస్తుందని, సంవత్సరం చివరి తర్వాత మరో కాన్సులేట్‌ను కొనసాగించవచ్చని ఆయన అన్నారు.

## రుణసీలింగ్ ఒప్పందానికి రిప్రజెంటేటివ్స్ ఆమోదం



ఎట్టకేలకు డిఫాల్ట్ సమస్య నుంచి బయటపడి అమెరికా తాత్కాలికంగా ఊపిరి పీల్చుకుంది. డిఫాల్ట్‌ను నివారించడానికి వైట్‌హౌస్‌తో స్పీకర్ కెవిన్ మెక్‌కార్తీ కుదుర్చుకున్న ఒప్పందంపై తన సొంత పార్టీలో వ్యతిరేకతను ఎదుర్కొన్నాడు. యునైటెడ్ స్టేట్స్ హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ రుణ పరిమితిని పెంచడానికి ద్వైపాక్షిక బిల్లును ముందుకు తీసుకురావడానికి ఓటు వేసింది. ఇది ఫెడరల్ ప్రభుత్వం రుణం తీసుకునే డబ్బు మొత్తాన్ని పరిమితం చేస్తుంది. నమోదు చేయబడిన ఓటు కోసం పిలుపునిచ్చిన తరువాత బుధవారం అర్ధరాత్రి సమావేశంలో 314 - 117 బిల్లును సభ ఆమోదించింది. అధ్యక్షుడు జో బైడెన్, స్పీకర్ మెక్‌కార్తీ మధ్య అమెరికా రుణ పరిమితిని పెంచడానికి తాత్కాలిక ఒప్పందాన్ని చేరుకున్నారు.
రుణ పరిమితిని ఎత్తివేసేందుకు లేదా రుణాలపై డిఫాల్ట్‌ను ఎత్తివేయడానికి ప్రభుత్వం జూన్ 5 గడువును సమీపిస్తున్నందున, దేశ ఆర్థిక వ్యవస్థపై వినాశకరమైన ప్రభావాలను చూపవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కానీ రిపబ్లికన్ హౌస్ స్పీకర్ కెవిన్ మెక్‌కార్తీ 99 పేజీల ఒప్పందానికి ఓట్లను సమీకరించడంతో సొంత పార్టీలో వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. ఇది 2025 జనవరి 2025 వరకు 31.4 ట్రిలియన్ డాలర్ల రుణ పరిమితిని నిలిపివేస్తుంది. కాంగ్రెస్ ప్రతినిధులు, అధ్యక్షుడు జో బైడెన్ డెమొక్రాటిక్ వైట్ హౌస్ సభ్యుల మధ్య రోజుల చర్చల తర్వాత ఆదివారం ప్రకటించినప్పటి నుంచి రిపబ్లికన్ పార్టీ రైట్‌వింగ్ సభ్యులు ఈ ఒప్పందాన్ని వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిన వారిలో మూడింట రెండు వంతుల మంది రిపబ్లికన్లున్నారు

## కాల్పులతో దద్దరిల్లిన ఖార్టూమ్

**19 మంది మృతి, 106 మందికి గాయాలు**

సూడాన్ రాజధాని ఖార్టూమ్‌కు దక్షిణాన ఉన్న పేద ప్రాంతంలోని మార్కెట్‌పై బుధవారం జరిగిన కాల్పుల ఘటనల్లో 19 మంది మరణించారు. మరో 106 మంది గాయపడ్డారు. కేవలం నివాసితుల ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయి. ఖార్టూమ్‌లో సైన్యం నియంత్రించే కొన్ని ప్రాంతాల్లో ఒకటైన అల్-షజరా నుంచి ఆరు ట్యాంక్ షెల్స్ పేల్చారు. ఏ సైనిక లక్ష్యానికి సమీపంలో లేని మాయో పొరుగు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకున్నాయని నివాసితులు తెలిపారు. ఏప్రిల్ 15న సుడానీస్ సైన్యం, వారి పారామిలిటరీ ప్రత్యర్థి ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ (ఆర్ఎస్ఎఫ్) మధ్య యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి మాయో నుంచి ప్రజలు ఎక్కువగా బయటకు తరలివెళ్లలేదు. సూడాన్ ఘర్షణల మధ్య ఖార్టూమ్ అనాథాశ్రమంలో చిక్కుకుని కనీసం 60 మంది పిల్లలు చనిపోయారు.
వైద్యుల బృందం ఒక ప్రకటనలో కేసులు పెరుగుతున్నాయని, పరిమిత సిబ్బందితో వైద్య సిబ్బందిపై ఒత్తిడి పెరుగుతోందని, తాము ఆసుపత్రికి రావడానికి సమీపంలో ఉన్న వైద్యులను, మెడికల్ క్యాడర్లను పిలిచి సాయం పొందుతున్నామని సూడానీస్ డాక్టర్స్ ట్రేడ్ యూనియన్ తెలియజేసింది. దాదాపు 90 శాతం ప్రాంతం ఆర్ఎస్ఎఫ్ నియంత్రణలోనే ఉంటుంది.

## ఇమ్రాన్ నుంచి వేరుపడదాం

అడియాలా జైలులో పిటిఐ వైస్‌ఛైర్మెన్ షా మహమూద్ ఖురేషీని పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పిటిఐ) మాజీ నాయకులు బుధవారం కలుసుకున్నారు.
పదవీచ్యుతుడైన ప్రధాని, పార్టీ చీఫ్ ఇమ్రాన్ ఖాన్ నుంచి విడిపోయేలా ఒప్పించేందుకు ప్రయత్నించారు. ఖాన్ పార్టీ మాజీ నాయకులు ఫవాద్ చౌదరి, ఇమ్రాన్ ఇస్మాయిల్, మహమూద్ మౌల్వీ, అమీర్ కియానీలతో కూడిన ప్రతినిధి బృందం ఖురేషీని జైలులో కలుసుకుని, ఖాన్ చేతుల నుంచి పార్టీ నాయకత్వాన్ని తప్పించేందుకు ప్రయత్నించాలని బృందం కోరింది.

## నిద్రలేమి, ఆల్కహాల్ వ్యసనంతో బాధపడుతున్న కిమ్?

దక్షిణ కొరియా గూఢచారి సంస్థ ప్రకారం, ఉత్తర కొరియా నాయకుడు కిమ్ జోంగ్ ఉన్ మద్యం, నికోటిన్‌పై పెరుగుతున్న ఆధారపడటంతో పాటు నిద్ర రుగ్మతతో బాధపడుతున్నారు. ఉత్తర కొరియా అధికారులు నిద్రలేమికి సంబంధించిన విదేశీ చికిత్సలపై సమాచారాన్ని సేకరిస్తున్నారని ఏజెన్సీ నివేదించింది. అదనంగా, కిమ్ 140 కేజీల కంటే ఎక్కువ బరువున్నారని తెలుస్తోంది.